సాక్షి 24|7

విశాఖ సిటీ

ఆదివారం 20-8-2017



సురభి సెల్‌చల్..

వర్ధమాన సినీ నటి సురభి శనివారం నగరంలో సందడి చేశారు. సీతమ్మధారలో సెల్ షోరూమ్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆమె.. అనంతరం సెల్ ఫోన్లు పట్టుకొని ఫొటోలకు ఫోజులిచ్చారు. షాపులో కొనుగోలుదారులను పలకరించి.. అలరించారు.

20లో



- పెరుగుతున్న ప్రేమ మరణాలు
- ఆవేశంతో ప్రాణాలు బలితీసుకుంటున్న యువత
- తన ప్రేమను తిరస్కరించిందన్న ఉక్రోషం
- యువతిని మంటలకు బలి చేసిన యువకుడు
- కాపాడబోయి ఆహుతైన ఆమె సోదరుడు
- రైలు కింద పడి తన ప్రాణాలూ తీసుకున్న ఉన్మాద ప్రేమికుడు
- భీమిలి మండలం టి.నగరపాలెంలో దారుణం
- రెండు కుటుంబాల్లో విషాదం మిగిల్చిన వన్‌సైడ్ ప్రేమ

మృత ప్రేమ

ప్రేమంటే త్యాగం.. ప్రేమంటే అనురాగం.. ఆత్మీయత.. అంతకుమించి రెండు హృదయాల కలయిక.. ఒకరికోసం ఒకరు ఎంత త్యాగానికైనా వెనుదీయని బంధమే.. ప్రేమ

తనేమైపోయినా.. ప్రేమించిన వ్యక్తి సుఖసంతోషాలను కోరుకునేదే అసలైన ప్రేమ..

కానీ తరాలు మారుతున్న క్రమంలో ప్రేమ రూపం మారిపోతోంది. వికృత రూపం దాల్చుతోంది..

ఆకర్షణనే ప్రేమగా భ్రమిస్తోంది నేటి యువత.. ఎదుటివారి మనసును అర్థం చేసుకోకుండా వికర్షణకు లోనవుతోంది..

ఉన్మాదంతో ప్రేరేగిపోతోంది..

ఆత్మీయత పంచాల్సింది పోయి.. అంతం కోరుకుంటోంది..

హత్యలకు.. ఆత్మహత్యలకు ప్రేరేపిస్తోంది.

- గత నెలలోనే వన్‌టౌన్ పండా వీధిలో ప్రేమించిన యువతిని ఇంటికి పిలిచిమరీ హతమార్చాడో ప్రేమోన్మాది..
- తాజాగా భీమిలి మండలం టి.నగరపాలెంలో తన ప్రేమను అంగీకరించలేదన్న క్రోధంతో రూపను కిరోసిన్ మంటలపాల్జేశాడింకో రాక్షసుడు.. అక్కడితో ఆగకుండా తనూ రైలు కిందపడి ప్రాణాలు తీసుకున్నాడు.. మరోవైపు రూపను కాపాడబోయి తీవ్రంగా గాయపడిన ఆమె సోదరుడూ ఆస్పత్రిలో అసువులు బాశాడు. ఈ దుర్ఘటనతో రెండు కుటుంబాల్లో 'సంతోష్'ం చెదిరిపోయింది.

ఆవేశంలో తీసుకున్న నిర్ణయాలు.. పరిణతి చెందని ప్రేమలే.. ప్రేమ అంతం చూస్తున్నాయి.


5లో

ఆక్సిజన్ మంటలు

- ఈఎన్‌టీ ఆస్పత్రిలో సిలెండర్ లీక్
- భయంతో రోగుల పరుగులు
- అప్రమత్తం కావడంతో తప్పిన ప్రమాదం

2లో

విషాద కెరటం



- అలలకు కొట్టుకుపోయి బాలుడి గల్లంతు
- కాపాడబోయిన తండ్రిని బలితీసుకున్న బండరాళ్లు
- ఆస్పత్రికి తరలిస్తుండగానే మృతి
- యారాడ తీరంలో దుర్ఘటన

విహారానికి వెళ్లిన ఆ కుటుంబానికి విషాదం మిగిలింది. కాలక్షేపానికి యారాడ తీరానికి వెళ్లిన కూర్మన్నపాలేనికి చెందిన కుటుంబం ఇద్దరిని కోల్పోయింది. ప్రమాదవశాత్తు అలలకు చిక్కిన మూడేళ్ల చిన్నారిని కాపాడటానికి ప్రయత్నించిన తండ్రి బండరాళ్ల ధాటికి తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయాడు. ఇటు చిన్నారి ఆచూకీ కూడా లభించలేదు. ఇటు భర్త.. అటు కుమారుడిని కోల్పోయిన బాలింత.. మొత్తంగా ఆ కుటుంబంలో విషాదం నింపాయి.

2లో



రాజశేఖర్‌రెడ్డి (పాతచిత్రం)

విషాద సాగరం

- కెరటాల బారినపడ్డ బాలుడు
- రక్షించబోయి తండ్రి బలి
- చిన్నారి గల్లంతు
- యారాడ బీచ్‌లో దుర్ఘటన

గాజువాక : ఘనంగా నిర్వహించిన శుభకార్యం సందడి నుంచి తేరుకోకముందే ఆ కుటుంబంపై విధి కన్నెర్రజేసింది. రెండోసారి కుమారుడు పుట్టాడని సంబరపడ్డ ఆ తల్లికి తీరని వేదన మిగిల్చింది. జీవితాంతం తోడుండాల్సిన భర్తను, బుడిబుడి అడుగులతో సవ్వడి చేస్తున్న పెద్ద కుమారుడిని సముద్ర అల కబళించింది. ఇక్కడి పనులన్నీ పూర్తి కావడంతో తిరిగి వెళ్లిపోదామనుకున్న ఆమె భర్తను విధి తిరిగిరాని లోకాలకు పంపించింది. యారాడ తీరంలో శనివారం చోటు చేసుకున్న ఈ హృదయ విదారక సంఘటన కూర్మన్నపాలెంలో విషాదాన్ని నింపింది.

స్టీల్‌ప్లాంట్ ఉద్యోగి నాగేశ్వరరెడ్డి కుమార్తె ఝాన్సీ రెండో కాన్పు కోసం కూర్మన్నపాలెంలోని రాజేశ్వరి ఎన్‌క్లేవ్‌లో నివాసముంటున్న తన తండ్రి ఇంటికి వచ్చింది. మూడు వారాల క్రితం మగబిడ్డకు జన్మనిచ్చింది. ఆ చిన్నారికి శుక్రవారం బారసాల నిర్వహించి హర్ష అని నామకరణం చేశారు. డెన్మార్క్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తున్న ఎస్.రాజశేఖర్‌రెడ్డి (43) తన భార్య ప్రసవం, బారసాల కోసం సెలవు పెట్టి మూడు నెలల క్రితమే ఇండియాకు వచ్చాడు. విజయవాడ కృష్ణలంకలోని తన స్వస్థలంలో తల్లిదండ్రులవద్ద ఉంటున్నాడు. చిన్న కుమారుడి బారసాల కోసం తన తల్లిదండ్రులు, ఇతర సమీప కుటుంబ సభ్యులతో కలిసి కూర్మన్నపాలెంలోని అత్తవారి ఇంటికి వచ్చారు. శుభ కార్యం విజయవంతంగా పూర్తి కావడంతో ఇక్కడ్నుంచి విజయవాడ వెళ్లి అక్కడ్నుంచి తిరిగి డెన్మార్క్ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. దీంతో ఇక్కడున్న భార్య, బిడ్డలు, అత్త, మామలతోపాటు తన తల్లిదండ్రులు, సమీప కుటుంబ సభ్యులతో కలిసి యారాడ బీచ్‌కు వెళ్లారు. బీచ్ అంచున ఆడుకొంటున్న తన పెద్ద కుమారుడు శౌర్య (3)ను ఒక్కసారిగా వచ్చిన రాకాసి అల సముద్రంలోకి ఈడ్చుకెళ్లిపోవడాన్ని గమనించి అతడిని రక్షించడం కోసం రాజశేఖర్‌రెడ్డి లోపలకు పరుగున వెళ్లాడు. అతడిని కూడా సముద్రం అల ఈడ్చుకెళ్లిపోయింది. అక్కడున్న కొంత మంది సముద్రంలోకి తాడు విసరడంతో బయటకు రావడానికి ప్రయత్నించిన రాజశేఖరెడ్డి దాదాపు సముద్రపు అంచుకువచ్చి ఒక్కసారిగా కూలబడిపోయినట్టు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కుటుంబ సభ్యులు అతడిని చేరుకొనేలోపే అతడు మృతి చెందాడు. కుమారుడు శౌర్య మాత్రం గల్లంతయ్యాడు. తన కళ్లముందే భర్త మృత్యువాత పడటం, కుమారుడు గల్లంతు కావడంతో ఆమె దిగ్భ్రాంతికి గురైంది. ఊహించని ఈ పరిణామానికి ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

జల దోపిడీకి ముకుతాడు

- నీటిపై కోట్లు సంపాదించే కంపెనీలను నియంత్రించాలి
- కేంద్రం ఆదేశాలను పటిష్టంగా అమలుపరచాలి
- జలవనరుల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ హుకుం సింగ్

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): నీటితో వ్యాపారం చేస్తూ కోట్లాది రూపాయలు ఆర్జించే బహుళ జాతి కంపెనీలను నియంత్రించి, భూగర్భ జలాల దోపిడీని అరికట్టాలని జలవనరుల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ హుకుం సింగ్ ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం విశాఖ నగరానికి వచ్చిన జలవనరుల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు ఒక ప్రైవేటు హోటల్‌లో తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్ట్ పనుల ప్రగతి, భూగర్భ,ఉపరితల జల వనరుల నిర్వహణ తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుళ జాతి కంపెనీలకు కళ్లెం వేయడం, భూ గర్భ జలాల దోపిడీని అరికట్టడం ఎంతో ముఖ్యమన్నారు. భూగర్భ జలాల నిర్వహణపై రాష్ట్రంలో అమలు చేస్తున్న వాల్టా చట్టంతోపాటు కేంద్ర ప్రభుత్వం, కేంద్రభూగర్భ జలవనరుల బోర్డు జారీ చేసే ఆదేశాలను కఠినంగా అమలు చేయాలన్నారు. భూగర్భ జలాల వినియోగాన్ని మరింత నియంత్రించేందకు, విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చే విధానానికి స్వస్తి పలికేందుకు అవసరమైతే మరింత పటిష్టమైన పాలసీని రూపొందించాలని అధికారులకు సూచించారు. భూగర్భ జలమట్టాలను గుర్తిస్తూ అతి వినియోగం, సంక్లిష్ట ప్రాంతాల మ్యాప్‌లను రూపొందించాలన్నారు. మ్యాప్‌ల ఆధారంగా భూగర్భ జలాల వినియోగానికి అనుమతులు ఇస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. రాష్ట్ర జల వనరుల శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి శశిభూషణ్ కుమార్ జల వనరుల నిర్వహణకు అమలు చేస్తున్న విధానాలను కమిటీకి వివరించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు 30 మంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హుకుం సింగ్

నంబర్ 9999 @ రూ.3.54 లక్షలు

మర్రిపాలెం (విశాఖ ఉత్తరం) : ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో ఫ్యాన్సీ నంబర్ల ధరలు ఆశించిన స్థాయిలో పలికాయి. ప్రముఖ నంబర్ల కోసం వాహన యజమానులు శనివారం పోటీ పడగా బిడ్డింగ్ ద్వారా అప్పగించారు. ఏపీ 31 డీఎఫ్ సిరీస్‌లో నంబర్ 9999 రూ.3.54 లక్షలకు అత్యధికంగా అమ్ముడు కాగా నంబర్ 3456 రూ.2.35 లక్షలు పలికింది. అలాగే నంబర్ 4455 రూ.51 వేలు, నంబర్ 5678 రూ.42 వేలు, నంబర్ 7777 రూ.75 వేలు, నంబర్ 8118 రూ.30,600, నంబర్ 8888 రూ.76 వేలు పలికింది. శనివారం 18 నంబర్లు అందుబాటులో ఉంచగా ఏడు నంబర్లు దక్కించుకోవడానికి 17 మంది బిడ్డింగ్‌లో పాల్గొన్నారు. మిగతా 11 నంబర్లకు పోటీ లేకపోవడంతో కనీస ధరతో అప్పగించారు. గత నాలుగు రోజుల్లో ఫ్యాన్సీ నంబర్ల విక్రయం ద్వారా రూ.52.72 లక్షలు ఆదాయం లభించిందని ఉప రవాణా కమిషనర్ ఎస్.వెంకటేశ్వరరావు తెలియజేశారు.

ఈఎన్‌టీ ఆస్పత్రిలో ఆక్సిజన్ సిలిండర్ లీక్

- స్వల్పంగా మంటలు
- ఆపరేటర్ అప్రమత్తతతో తప్పిన ప్రమాదం

పెదవాల్తేరు (తూర్పు): ప్రభుత్వ ఈఎన్‌టీ ఆస్పత్రిలో ఆక్సిజన్ సిలిండర్ నుంచి గ్యాస్ లీక్ కావడంతో శనివారం స్వల్పంగా మంటలు ఏర్పడ్డాయి. అక్కడే ఉన్న ల్యాబ్ సహాయకుడు అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది. వివరాలు.. ఉదయం 9 గంటల సమయంలో సర్జరీలకు ఆపరేషన్ థియేటర్ సిబ్బంది సిద్ధం చేస్తుండగా సెంట్రల్ సిస్టమ్ వద్ద ఆక్సిజన్ కనెక్షన్ ఆన్ చేసిన వెంటనే స్పార్క్ (మంట) వచ్చింది. దీంతో థియేటర్ సహాయకుడు శివరామకృష్ణ ఆక్సిజన్ కనెక్షన్ ఆపుచేశారు. అప్పటికే సెంట్రల్ బోర్డులో మంటలు రావడంతో పొగ బయట వచ్చింది. దీనితో రోగులు ఆందోళన చెందారు. రామకృష్ణ ఈ విషయాన్ని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రమణ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన హుటాహుటిన ఆక్సిజన్ ల్యాబ్‌కు వెళ్లి ఎలా జరిగిందనే విషయం ఆరా తీశారు. ఉడతలు సెంట్రల్ ఆపరేటింగ్ సిస్టమ్ బాక్స్‌లో చెత్త చెదారం నింపడం ఈ ప్రమాదానికి దారి తీసిందని గమనించారు. దీనివల్లే సిలిండర్ లీకై స్పార్క్ వచ్చిందని ఆస్పత్రి సూపరింటెంటెంట్ డాక్టర్ రఘునాథ్‌బాబు చెప్పారు. ఆ సమయంలో క్రిటికల్ కేసులు ఏమీ ఆస్పత్రిలో లేవు. సీరియస్ కేసులు ఉండి, ఆక్సిజన్ పెట్టాల్సి వస్తే ఈ పరిణామం ప్రమాదానికి దారి తీసేది. అప్రమత్తంగా లేకుంటే రోగులకు ముప్పు వాటిల్లే ప్రమాదముంది.



టెక్నికల్ లోపాన్ని చూపిస్తున్న సూపరింటెండెంట్

బూత్ కమిటీలను బలోపేతం చేయండి

పెదవాల్తేరు (విశాఖ తూర్పు): జీవీఎంసీ ఎన్నికలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నందున బూత్ కమిటీలను బలోపేతం చేయాలని ఎంపీ హరిబాబు తమ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఎంవీపీ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలకు శనివారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ఈ నెల 28, 29, 30 తేదీల్లో విజయవాడలో ఉంటారన్నారు. ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు ఈ నెల 28వ తేదీన విశాఖ నుంచి పార్టీ కేడర్ పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని కోరారు. పార్టీ నాయకులు ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు పి.వి.చలపతిరావు, ఎమ్మెల్సీ మాధవ్, సుబ్బిరామిరెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, బుద్దా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



పార్టీ ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎంపీ

రెవెన్యూలో సిట్ ప్రకంపనలు

క్రిమినల్ కేసుల నమోదుపై అసోసియేషన్ల ఆగ్రహం


కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

బీచ్‌రోడ్డు(విశాఖ తూర్పు): రెవెన్యూ శాఖలో సిట్ ప్రకంపనలు మొదలయ్యాయి. ప్రత్యేక విచారణ బృందం(సిట్) ఇప్పటికే రెవెన్యూ శాఖలోని చాలామందిపై క్రిమినల్ కేసుల నమోదుకు పోలీస్ కమిషనర్‌కు సిఫార్సు చేసింది. దీంతో ఏ క్షణంలో ఎవరిపై కేసులు నమోదవుతాయో అని రెవెన్యూ ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. ఇలా చేయడం సరైన పద్ధతి కాదంటూ రెవెన్యూ సంఘాలు గళం విప్పాయి. విచారణ చేసి నివేదిక ఇవ్వడం వరకే సిట్ పరిమితం కావాలి తప్ప క్రిమినల్ కేసుల నమోదుకు సిఫార్సు చేసే అధికారం లేదంటూ వారు వాదిస్తున్నారు. సిట్ సభ్యురాలైన జేసీ సృజనను రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్, రిటైర్డ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్లు కలిసి కేసులు నమోదు చేయవద్దంటూ కోరారు. ఆమె సానుకూలంగా స్పందించినా సిట్ ఉన్నతాధికారులు మాత్రం రెవెన్యూ సిబ్బందిపై క్రిమినల్ చర్యలకు సిఫార్సు చేయాలనే పట్టు పడుతున్నారు. వారితో పాటు మరికొందరిపై కూడా క్రిమినల్ కేసుల నమోదుకు సిఫార్సు చేసే అవకాశాలు కనిపించడంతో రెవెన్యూ ఉద్యోగులు కలత చెందుతున్నారు.

కలెక్టర్‌కు వినతి

రెవెన్యూ శాఖ ఉద్యోగులపై క్రిమినల్ కేసుల నమోదుకు సిట్ సిఫార్సు చేయడం సరికాదంటూ రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు, జిల్లా ప్రతినిధులు కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌కు విన్నవించారు. ఆయనను శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. రెవెన్యూ అధికారులు జారీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకం, సెటిల్మెంట్ ఆర్డర్స్, ఇనాం ఆర్డర్స్ వంటి వాటిలో పొరపాట్లు ఉంటే శాఖాపరమైన చర్యలు చేపట్టాలే తప్ప క్రిమినల్ కేసులు పెట్టరాదని కలెక్టర్‌ను కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని ప్రతినిధులు తెలిపారు.

గణేష్ గళం విప్పితే..?

సర్వే శాఖ ఇన్‌స్పెక్టర్ గణేశ్వరరావు సిట్ కస్టడీలో ఏం చెబుతాడు? ఆరు రోజుల విచారణలో ఏం వెల్లడి కానున్నాయి? పాత్రధారులు ఇంకెంత మంది? సర్వత్రా ఇదే ఆసక్తి .. భూముల కుంభకోణంలో రికార్డులు తారుమారైనట్లు రూఢి కావడం.. తహసీల్దార్ల సంతకాల ఆల్బమ్, పాస్‌బుక్కులు, పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, పురాతన దస్తావేజులు అతని డ్రైవర్ ఇంట్లో పట్టుబడటంతో కేసుపై పట్టు బిగుస్తోంది. ఇక సంబంధాలున్న తహసీల్దార్ల గుండెల్లోనూ గుబులు మొదలైంది.



- నిజాలు కక్కుతాడా?
- ఎవరి గుట్టు బయటికి వచ్చేను?
- సర్వత్రా ఆసక్తి
- ఆరు రోజుల పాటు విచారించనున్న 'సిట్'
- లై డిటెక్టర్ పరీక్షకూ అవకాశం

సాక్షి, విశాఖపట్నం: ప్రభుత్వ భూముల ట్యాంపరింగ్‌కు పాల్పడ్డ సర్వే శాఖ ఇన్‌స్పెక్టర్ జీఎల్ గణేశ్వరరావు (గణేష్) సిట్ కస్టడీలో ఏం చెబుతాడో నని అంతటా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే భూముల కుంభకోణంలో రికార్డులు తారుమారు చేసినట్టు రూఢి కావడంతో ఆయనను ఈ నెల 14న ఆరిలోవ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం రిమాండ్‌కు తరలించడంతో ప్రస్తుతం ఆయన కేంద్ర కారాగారంలో ఉన్నారు. ఈ నేపథ్యంలో గణేష్‌ను కస్టడీకి ఇవ్వాలని ఆరిలోవ పోలీసులు అభ్యర్థించడంతో కోర్టు అందుకు అనుమతించింది. దీంతో శనివారం గణేష్‌ను పోలీసులు కస్టడీకి తీసుకుని సిట్ అధికారులకు అప్పగించారు. ఆయనను ఆరు రోజుల పాటు విచారించనున్నారు. గణేష్‌ను విచారించడానికి అవసరమైన ప్రశ్నావళిని వీరు ఇప్పటికే సిద్ధం చేసుకున్నారు. సుమారు 396 ఎకరాల ప్రభుత్వ భూముల రికార్డులను ట్యాంపరింగ్ చేసినట్టు గుర్తించారు. వీటితో పాటు 50 మందికి పైగా తహసీల్దార్ల సంతకాల ఆల్బమ్, 250కి పైగా పాస్‌బుక్కులు, 200 మంది పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, దశాబ్దాల నాటి పురాతన దస్తావేజులు వంటివి అతని డ్రైవర్ చంద్రశేఖర్ ఇంట్లో పట్టుబడ్డాయి. అంతేకాదు.. గణేష్ అక్రమాలతో సంబంధాలున్న విజయనగరం జిల్లాకు చెందిన టీడీపీ నాయకులను కూడా ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారు. గణేష్ ప్రస్తుతం విజయనగరం జిల్లా పార్వతీపురం డివిజన్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఇన్‌స్పెక్టరుగా విధులు నిర్వహిస్తున్నారు. అక్కడ నుంచి విశాఖకు దాదాపు 140 కిలోమీటర్ల దూరం ఉంటుంది. కానీ తన అక్రమ వ్యవహారాలన్నీ విశాఖ కేంద్రంగానే సాగిస్తూ వచ్చాడు. నాలుగేళ్ల క్రితం వరకూ విశాఖలోనే వివిధ హోదాల్లో విధులు నిర్వహించిన గణేష్ తన తెలివితేటలను అక్రమమార్గానికి వినియోగించుకున్నాడు. అందుబాటులో ఉన్న అన్ని అడ్డదారుల్లో ఆక్టోపస్‌లా అల్లుకుపోయాడు. పేరుకు పార్వతీపురం కేంద్రంగా పనిచేస్తున్నా విశాఖలో చక్రం తిప్పినట్టు సిట్ అధికారులు ఇప్పటికే గుర్తించారు. వీరి వెనక ఎవరెవరు ఉన్నారన్నది బయటకు లాగడానికి వీరు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు గణేష్ భూ రికార్డుల ట్యాంపరింగ్ వ్యవహారంలో విశాఖ జిల్లాకు చెందిన టీడీపీ నేతలు కూడా ఉన్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విచారణలో గణేష్ గళం నుంచి ఎవరిపేర్లు బయటకొస్తాయో, ఇందులో ఇంకెందరు పాత్రధారులున్నారో బయట పడనుంది.

ఆ తహసీల్దార్లలో వణుకు

తాజాగా గణేష్‌ను సిట్ అధికారులు కస్టడీకి తీసుకున్న నేపథ్యంలో ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న తహసీల్దార్లలో వణుకు పుడుతోంది. సుమారు 50 మంది తహసీల్దార్ల సంతకాల ఆల్బమ్‌ను కలిగి ఉండడంతో వారిలో కొంతమందితోనైనా గణేష్‌కు సంబంధాలు ఉండవచ్చని సిట్ అధికారులు అనుమానిస్తున్నారు. వీరిలో కొంతమంది తహసీల్దార్లు ఇప్పటికే పదవీ విరమణ చేశారు. మరికొందరు తహసీల్దార్లుగా ఉన్నారు. సిట్ విచారణలో గాని, లై డిటెక్టర్ పరీక్షలో గాని తమ పేర్లను ఎక్కడ వెల్లడిస్తాడోనన్న భయం వీరిని వెంటాడుతోంది.

ఆరు రోజుల పాటు కస్టడీ

గణేష్‌ను సిట్ అధికారులు ఆరు రోజుల పాటు విచారించనున్నారు. ఇప్పటికే తమ వద్ద ఉన్న సమాచారం ఆధారంగా ఆయనను అన్ని కోణాల్లోనూ ప్రశ్నించనున్నారు. ఆయన నుంచి వచ్చిన సమాచారం, సమాధానాలకు సంతృప్తి చెందని పక్షంలో లైడిటెక్టర్ పరీక్ష నిర్వహించాలని యోచిస్తున్నారు. తద్వారా నిజాలను కక్కించవచ్చని భావిస్తున్నారు. ఇప్పటికే సిట్ అధికారులు ఇందుకు కోర్టుకు దరఖాస్తు చేసినట్టు సమాచారం.

హౌరా నుంచి ప్రత్యేక రైళ్లు

తాటిచెట్లపాలెం(విశాఖ ఉత్తర): భారీ వర్షాలకు నార్త్- ఈస్ట్ ఫ్రంటియర్ రైల్వే పరిధిలో రైల్వే ట్రాక్ దెబ్బతిన్న కారణంగా నెలకొన్న రద్దీని తగ్గించేందుకు ఈస్ట్‌కోస్ట్ రైల్వే వాల్తేర్ డివిజన్ మీదుగా ప్రత్యేక రైళ్లు నడుపుతోందని డివిజనల్ కమర్షియల్ మేనేజర్ జి.సునిల్‌కుమార్ తెలిపారు.

ప్రత్యేక రైళ్లు ఇవే

రైలు నం.02510 హౌరా–బెంగళూరు కంటోన్మెంట్ రైలు

- హౌరాలో ఈ నెల 22న 1:05గంటలకు బయల్దేరిన ఈ రైలు మధ్యాహ్నం 3 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మళ్లీ మధ్యాహ్నం 3.50 గంటలకు బయల్దేరి మరుసటి రోజు(23న) ఉదయం 11.40 గంటలకు బెంగళూరు వెళ్తుంది. ఈ రైలు 12510 గౌహతి–బెంగళూరు కంటోన్మెంట్ రైలు ప్రయాణించే సమయంలో, మార్గంలో, స్టేషన్ల గుండా ప్రయాణిస్తుంది.
- తిరుగు ప్రయాణంలో 02509 నంబరుతో బెంగళూరు కంటోన్మెంట్‌లో ఆగస్టు 24వ తేదీ రాత్రి 23.40 గంటలకు బయల్దేరి ఆగస్టు 25వ తేదీ రాత్రి 19.15గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఇక్కడి నుంచి మళ్లీ 19.35గంటలకు బయల్దేరి ఆగస్టు 26వ తేదీ ఉదయం 10.55గంటలకు హౌరా చేరుకుంటుంది. ఈ రైలు 12509 – బెంగళూరు – గౌహతి మార్గంలో, స్టేషన్లలో, సమయాల్లో ప్రయాణిస్తుంది.
- ఈ రైలుకు ఏసీ కాంపోజిట్ కోచ్ – 1, ఏసీ 3టైర్ కోచ్–1, స్లీపర్ క్లాస్ కోచ్‌లు–12, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు–3 ఉంటాయి.
- ఖరగ్‌పూర్, బాలాసోర్, జాజ్‌పూర్–కియోంఝర్ రోడ్, కటక్, భువనేశ్వర్, ఖుర్దారోడ్, బాలుగాం, బ్రహ్మపూర్, పలాస, శ్రీకాకుళం రోడ్, విజయనగరం, విశాఖపట్నం, విజయవాడ, చెన్నై సెంట్రల్, అరక్కోణం, కాట్పడి, జాలర్‌పేట, బంగార్‌పేట, కృష్ణరాజపురం, బెంగళూరు ఈస్ట్ స్టేషన్‌ల మీదుగా రాకపోకలు సాగిస్తుంది.

తిరువనంతపురం– హౌరా మధ్య ప్రత్యేక రైలు

- రైలు నం.06515 తిరువనంతపురం–హౌరా సూపర్‌ఫాస్ట్ స్పెషల్ ఫేర్ ప్రత్యేక రైలు తిరువనంతపురంలో ఆగస్టు 20న 12.40గంటలకు బయల్దేరి ఆగస్టు 21వ తేదీ రాత్రి 19.15గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఇక్కడి నుంచి రాత్రి 19.35గంటలకు బయల్దేరి ఆగస్టు 22న ఉదయం 10.55గంటలకు హౌరా చేరుకుంటుంది.
- ఈ రైలుకు 2 ఏసీ టూ టైర్ కోచ్‌లు, 4 ఏసీ త్రీ టైర్ కోచ్‌లు, 13 స్లీపర్‌క్లాస్ కోచ్‌లు, 1 చైర్‌కార్, 2 జనరల్ సెకండ్ క్లాస్, 2 లగేజి కం బ్రేక్‌వేన్ కోచ్‌లు ఉంటాయి.
- ఈ రైలు కొల్లాం, కాయంకులం, చెంగన్నూర్, తిరువల్ల, కొట్టాయం, ఎర్నాకుళం టౌన్, అలువా, త్రిసూర్, పాలక్కడ్, కోయంబత్తూర్, తిరుప్పూర్, ఈ–రోడ్, సాలేం, జాలర్‌పేట, కాట్పడి, అరక్కోణం, చెన్నై సెంట్రల్, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం రోడ్, పలాస, బ్రహ్మపూర్, బాలుగం, ఖుర్దా రోడ్, భువనేశ్వర్, జాజ్‌పూర్–కియోంఝర్ రోడ్, భద్రక్, బాలాసోర్, ఖరగ్‌పూర్, సాంత్రగచ్చి స్టేషన్‌ల మీదుగా ప్రయాణిస్తుంది.

క్షేత్రస్థాయి సర్వే తర్వాతే ధర నిర్ణయం

- భూ సమీకరణ డిప్యూటీ కలెక్టర్ సుబ్బరాజు
- హైవే విస్తరణ భూసేకరణపై రైతులతో సమావేశం
- డిమాండ్లకు సానుకూల స్పందన


రైతులతో మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ సుబ్బరాజు

సబ్బవరం(పెందుర్తి): అనకాపల్లి–ఆనందపురం జాతీయ రహదారి విస్తరణకు సేకరించే భూములకు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించిన అనంతరం రైతులతో సమావేశమయ్యాకే ధర నిర్ణయిస్తామని భూ సమీకరణ డిప్యూటీ కలెక్టర్ ఎ.సుబ్బరాజు తెలిపారు. మండల పరిధి ఇరువాడలో సర్వే నిర్వహిస్తున్న అధికారులను రైతులు శుక్రవారం అడ్డుకోవడంతో ఆయన శనివారం గ్రామానికి వచ్చి వారితో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం సబ్బవరం రేటును రైతులకు పరిహారంగా ఇచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చెట్లకు కూడా పరిహారం నిర్ణయిస్తామన్నారు. ఉద్యానశాఖలో సరుగుడు, బొప్పాయి, మునగకు పరిహారం చెల్లించే విధానం లేనప్పటికీ రైతులు అధికంగా నష్టపోతున్నందున వారి తరపున కలెక్టర్‌కు లేఖ రాస్తామన్నారు. గ్రామానికి, రైతుల భూములకు మధ్య నుంచి జాతీయ రహదారి పోతున్నందున రైతుల డిమాండ్ మేరకు సర్వీస్ రోడ్డు లేదా అండర్‌పాత్ వేస్తామన్నారు. చెరువుల వద్ద ఆయకట్టు రైతులకు నష్టం కలగకుండా బ్రిడ్జి ఏర్పాటు చేస్తామని చెప్పారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ హైవే విస్తరణలో పూర్తిగా భూములను కోల్పోతున్న రైతుల జాబితాను సిద్ధం చేయమని ఆదేశించారు. సమావేశంలో సబ్బవరం తహసీల్దార్ పి.రామారావు, ఇరువాడ సర్పంచ్ బలిరెడ్డి ఎర్రినాయుడు, రైతులు గొర్లి సన్నిబాబు, గొర్లి పైడింనాయుడు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: పరిస్థితులు అనుకూలించవు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొంత ఇబ్బందికరంగా ఉంటుంది. దూరప్రయాణాలు.

వృషభం: రాబడి ఆశాజనకమే. కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. మీ అంచనాలు నిజమవుతాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వ్యాపారాలు ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.



మిథునం: ఆకస్మిక ప్రయాణాలు. కొత్తగా అప్పులు చేస్తారు. కష్టపడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్య సూచనలు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం.

కర్కాటకం: ఉద్యోగాలు, వ్యాపారాలు లక్ష్యాలు సాధిస్తారు. గృహ, వాహనయోగాలు. కుటుంబంలో నూతనోత్సాహం. కళాకారులకు అనుకోని అవకాశాలు. దేవాలయాల సందర్శనం.

సింహం: ఆదాయం అంతగా కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. కుటుంబ సమస్యలు. వ్యాపార, ఉద్యోగాల్లో ఇబ్బందులెదురవుతాయి. అనుకోని ప్రయాణాలు.

కన్య: అందరిలోనూ గౌరవం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులతో విభేదాలు తొలగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరం.

తుల: చిన్ననాటి స్నేహితులను కలుసుంటారు. భూములు, వాహనాలు కొంటారు. ఆశయాలు నెరవేరతాయి. వ్యాపార, ఉద్యోగులకు అనుకూల సమయం. విందు వినోదాలు.

వృశ్చికం: కుటుంబబాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి. ఆస్తి వివాదాలు. సోదరులు, సోదరీలతో కలహాలు. అప్పులు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకం.

ధనుస్సు: కుటుంబసమస్యలు వేధిస్తాయి. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వ్యవహారాలలో చికాకులు. మానసిక ఆందోళన. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి. దేవాలయ దర్శనాలు.

మకరం: రావలసిన సొమ్ము అందుతుంది. వివాదాల నుంచి బయటపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. భవిష్యత్‌పై కొత్త ఆశలు. వ్యాపార, ఉద్యోగాల్లో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవర్తమానాలు. అదనపు రాబడి. కాంట్రాక్టులు పొందుతారు. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం. వ్యాపార, ఉద్యోగాల్లో నూతనోత్సాహం.

మీనం: దూరప్రయాణాలు. రాబడి కంటే ఖర్చులు అధికం. కార్యక్రమాలు నత్తనడకన సాగుతాయి. కృషి ఫలించదు. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

బాదంగీర్ సాయికి టంగుటూరి పురస్కారం



విశాఖ కల్చరల్: రంగస్థల పోషకుడు, రంగసాయి నాటక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బాదంగీర్‌సాయికి టంగుటూరి ప్రకాశం పంతులు పురస్కారం లభించింది. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకొని ఈ నెల 23న సాయంత్రం రసాంజలి సాంస్కృతిక సంస్థ హైదరాబాద్ త్యాగరాయగానసభలో ఈ పురస్కారం ప్రదానం చేయనుంది. నాటక రంగానికి విశేష సేవలందిస్తున్నందున సాయికి ఈ పురస్కారం ప్రదానం చేస్తున్నామని నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథి, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు, సాంస్కృతిక బంధు సారిపల్లి కొండలరావు, ప్రఖ్యాత రచయిత్రి కె.వి.కృష్ణకుమారి తదితరుల చేతుల మీదుగా బాదంగీర్ సాయి ఈ పురస్కారం స్వీకరిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువకళావాణి 'శ్రమణకం'నాటకం 25వ ప్రదర్శన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

జ్యోతీబా పూలే సంక్షేమ పాఠశాలకు 13 పోస్టుల మంజూరు

విశాఖ సిటీ: రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మత్స్యకారుల కోసం కొత్తగా ఏర్పాటు చేస్తున్న మహాత్మా జ్యోతీబా పూలే సంక్షేమ పాఠశాలల్లో పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా విశాఖలో బీసీ సంక్షేమ శాఖ మహాత్మాజోతీ బా పూలే బాలికల సంక్షేమ పాఠశాల ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం 13 పోస్టులు కేటాయించింది.

ఒక ప్రిన్సిపాల్ పోస్టుతోపాటు, 7 పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లు, 4 ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు, ఒక పీఈటీ పోస్టు భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నాన్‌టీచింగ్ పోస్టుల్ని కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి హేమ మునివెంకటప్ప జీవోలో పేర్కొన్నారు.

నగరంలో నేడు

- ఉదయం 8 గంటల నుంచి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్‌బ్యాంక్‌లో విశాఖ అర్బన్ చిరంజీవి యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం
- 9 గంటలకు యల్లమ్మతోట కృష్ణ టవర్స్ వద్ద పార్థు ఫౌండేషన్ సొసైటీచే వినాయక మట్టిప్రతిమల పంపిణీ
- 9 గంటల నుంచి ఎంవీపీ కాలనీ తిరుమల తిరుపతి దేవస్థాన కల్యాణమండపంలో వినికిడి లోపంపై మూడేళ్లలోపు చిన్నారులకు ఉచిత నిర్ధారణ శిబిరం
- 9 గంటలకు సీతమ్మధార కృష్ణ మందిర్‌లో జిల్లా స్థాయి యోగా పోటీలు
- 9.30 గంటలకు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద హేతువాది డాక్టర్ నరేంద్ర దభోల్కర్ వర్ధంతి కార్యక్రమం
- 9.30 గంటలకు దిగువ రెల్లివీధిలో అంబేడ్కర్ యువసేన ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి కార్యక్రమం
- 10 గంటలకు సిరిపురం బిల్డర్స్ అసోసియేషన్ హాల్లో వాకపల్లి అత్యాచారంపై సదస్సు
- 11.30 గంటలకు హోటల్ దసపల్లాలో న్యూరోవిజన్–2017
- మధ్యాహ్నం 3 గంటలకు ఏపీఎస్‌ఆర్టీసీ ప్రాంతీయ కార్యాలయ ఆవరణలో ఏపీఎస్‌ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం
- సాయంత్రం 5 గంటలకు జ్ఞానాపురం లారీ స్టాండ్ వద్ద ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ పి.ఎం.భార్గవ సంస్మరణసభ
- 6 గంటలకు సాగర్‌నగర్ ఇస్కాన్ మందిర్‌లో సాంబదాస్ ప్రభూజీచే 'కృష్ణలీలలు'
- 6 గంటలకు బీచ్‌రోడ్డు రాజీవ్‌స్మృతి భవన్‌లో ఆలిండియా రేడియో ఆర్టిస్ట్ మహాయనందిచే హిందుస్థానీ సంగీత కచేరి
- 6 గంటలకు బీచ్‌రోడ్డు అన్నమయ్య మండపం వద్ద హరేకృష్ణ మూవ్‌మెంట్‌చే వ్యాసపూజ, సంకీర్తన
- 6 గంటల నుంచి చిత్రాలయ మాల్లో రేడియోసిటీ సూపర్ సింగర్ సీజన్–09 గ్రాండ్ ఫైనల్స్
- 6.15 గంటలకు ప్రేమసమాజం ఆడిటోరియంలో నిలువవే వాలుకనుల దానా..ఈ మధుమాసంలో..తెలుగు–హిందీ సంగీత విభావరి.

విశాఖ బులియన్

గోల్డ్ 24 క్యారట్స్ 10గ్రా.	29,990
గోల్డ్ 22 క్యారట్స్ 10గ్రా.	27,590
వెండి కిలో ధర	40,500

కోడిగుడ్ల ధరలు

రూ.లలో (వందకు)

విశాఖ	362.00
విజయనగరం	366.00
శ్రీకాకుళం	366.00

వెండితెర తెలుగు / హిందీ / ఇంగ్లీష్





ఆనందో బ్రహ్మ : శారద : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15 10.00, వీమ్యాక్స్ స్క్రీన్–2, 11.15, 2.30, 6.15, 10.00, శ్రీకన్య విశాఖపట్నం : 11.00, 2.30, 6.30, 9.30,సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్,

నేనేరాజు నేనే మంత్రి : జ్యోతి : విశాఖపట్నం. ఫోన్: 2788788, 11.00,2.30, 6.15,9.30, శ్రీరామా : విశాఖపట్నం ఫోన్: 2552445, 11.00, 2.45, 6.15, 9.45, ఊర్వశి : కంచరపాలెం, 10.45, 2.00, 5.35, 9.00 సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్,

జయ జానకి నాయక : వీ మ్యాక్స్ స్క్రీన్–3, 11.30, 2.30, 6.30,10.00, శరత్ విశాఖపట్నం: ఫోన్: 2747151,11.00, 2.30, 6.15, 9.45, శ్రీవెంకటేశ్వర : విశాఖ పట్నం, ఫోన్: 2565566, 11.00, 2.30, 6.30, 9.30, రమాదేవి : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.30,2.30, 6.30, 10.00, కామేశ్వరి : మద్దిలపాలెం : ఫోన్: 6525600, 11.00, 2.30, 6.15, 9.45, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–1(104 ఏరియా) ఫోన్: 2558658, 10.45 2.00, 5.35, 8.40. సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్,

లై : లీలామహల్, విశాఖపట్నం, ఫోన్: 2562480, 11.00, 2.30, 6.30, 9.15, వెంకటేశ్వర : ఫోన్: 2565 566, 11.00, 2.30, 6.15, 9.30, మెలోడి: ఫోన్: 10.45, 2.30, 6.15, 10.00,కిన్నెర : మద్దిలపాలెం: 6525600, 11.00, 2.30,6.15, 9.45, గోకుల్, విశాఖపట్నం: 11.00, 2.30, 6.15, 9.30,శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–2 : (104 ఏరియా) ఫోన్: 2558658, 11.00, 2.15, 6.00, 9.00,సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ

నక్షత్రం : వీ మ్యాక్స్ స్క్రీన్–1 ఫోన్: 6060999, 10.30, 1.45, 5.40, 8.45, సంగం : విశాఖపట్నం: ఫోన్: 2747150, 11.00, 2.30, 6.15, 9.15,

ఫిదా : జగదాంబ : ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15, 10.00,సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్,

గౌతమ్‌నంద : పరమేశ్వరి : కంచర పాలెం 10.30, 1.45, 5.40, 8.45,

తిరుమల సమాచారం



- తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కు వగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:

- ఉచిత గదులు – ఖాళీ లేవు
- రూ.50 గదులు – ఖాళీ లేవు
- రూ.100 గదులు– ఖాళీ లేవు
- రూ.500 గదులు– ఖాళీ లేవు

సేవలు

- సహస్రదీపాలంకరణ సేవ– ఖాళీ లేవు
- వసంతోత్సవం– ఖాళీ లేవు
- ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవులు, పశ్చిమ తీరప్రాంతాలు, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్థాన్, మధ్య, తూర్పు భారతదేశంలోని ఇతరప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

విశాఖపట్నం వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

[illegible]

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	సత్యవాక్యం
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	జ్యాక్ బాక్స్
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	భవిత
ఉ.11.30	సదరన్ స్పైస్
మ.02.30	కెరీర్ ప్లస్
సా.04.30	కొత్త ప్రపంచం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	జనపథం
రా.07.30	స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00	మనసులో మాట
రా.09.00	న్యూస్ 360
రా.10.30	సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 మాధవయ్యగారి మనవడు
ఉ.09.30 సరోజ
మ.12.00 మేడమ్
సా.06.00 విజయేంద్ర వర్మ
రా.09.00 లంకేశ్వరి



మూవీస్ నౌ
ఉ.08.30 సిండ్రెల్లా
ఉ.10.35 టాయ్ స్టోరీ
మ.03.05 బిగ్ హీరో 6
సా.07.15 మోడరన్ టైమ్స్
రా.09.00 యాంట్-మ్యాన్




హెచ్‌బీవో
ఉ.06.00 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.09.49 కుంగ్‌ఫు పాండా
మ.01.21 13 అవర్స్
సా.06.17 ద డార్క్ నైట్
రా.09.00 పాన్



స్టార్ మూవీస్
ఉ.06.15 బ్యాటిల్ ఎర్త్
ఉ.09.45 ద ఇంక్రెడిబుల్స్
మ.01.57 మేజ్ రన్నర్
సా.04.36 హోమ్ అలోన్ 3
సా.06.51 కుంగ్‌ఫు హ్యోసిల్



మా మూవీస్
ఉ.07.00 బిగ్‌బాస్ మారథాన్
మ.12.00 రాజుగారి గది
మ.03.00 ప్రేమిస్తే
సా.05.00 యమదొంగ
రా.10.30 తీన్‌మార్



జీ సినిమా
ఉ.07.59 ఫైటర్ నం.1
ఉ.10.21 ఏ ఫ్లయింగ్ జాట్
మ.01.37 హమ్ ఆప్‌కే హై కౌన్
సా.06.05 ఎంటర్‌టైన్‌మెంట్
రా.09.00 సింగ్ ఈజ్ బ్లింగ్

పడగ విప్పిన ప్రేమోన్మాదం

ముగ్గురు బలి

- పెట్రోలు పోసి నిప్పు అంటించిన ఉన్మాది
- అక్కడికక్కడే మృతి చెందిన యువతి
- రక్షించేందుకు యత్నించిన తమ్ముడు
- చికిత్స పొందుతూ కేజీహెచ్‌లో మృతి
- విజయనగరంలో రైలుకింద పడి నిందితుడి ఆత్మహత్య
- భీమిలి మండలం టి.నగరపాలెంలో సంచలనం రేపిన ఘటన

మధురవాడ / భీమునిపట్నం : ప్రేమోన్మాదం రెండు కుటుంబాల్లో చిచ్చు రేపింది. మూడు నిండు ప్రాణాలు బలయ్యాయి. ఇంటిలోకి వెళ్లి యువతిపై పెట్రోల్ పోసి నిప్పు అంటించి గడియ పెట్టేయడంతో ఆమె అక్కడికక్కడే అగ్నికి ఆహుతయింది. రక్షించేందుకు యత్నించిన యువతి సోదరుడు తీవ్ర గాయాలపాలై కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఇంతటి దారుణానికి ఒడిగట్టిన ప్రేమోన్మాది కూడా రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం సంచలనం రేపిన


సంఘటన స్థలిలో గుమిగూడిన జనం

ఈ సంఘటన భీమిలి రూరల్ మండలం టి.నగరపాలెంలో చోటు చేసుకుంది. స్థానికులు, భీమిలి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... భీమిలి రూరల్ మండలం టి.నగరపాలెంకు చెందిన పొట్నూరి రూప(19) తగరపువలసలోని ఓ ప్రైవేటు కళాశాలలో బీఎస్సీ మొదటి సంవత్సరం పూర్తి చేసి రెండో సంవత్సరంలోకి ప్రవేశించింది. బతుకు తెరువు కోసం తండ్రి రమణతో విజయనగరం నుంచి తగరపువలస వచ్చిన పతివాడ హరిసంతోష్ ఆరు నెలలుగా రూప వెంటపడుతున్నాడు. ప్రేమించమని వేధిస్తుండడంతో బాధితురాలు కుటుంబ సభ్యులకు విషయం చెప్పింది. దీంతో ఆ గ్రామ పెద్దలు తగరపువలస వచ్చి స్థానిక పెద్దల సమక్షంలో హరిసంతోష్‌ను హెచ్చరించి ఓ లెటర్ కూడా రాయించుకున్నారు. అయినప్పటికీ పరిస్థితిలో మార్పు రాలేదు. వేధింపులు ఆగకపోవడంతో మూడు నెలల నుంచి రూప కళాశాలకు వెళ్లడం మానేసింది. ఈ నేపథ్యంలో నేరుగా రూప ఉంటున్న టి.నగరపాలెం కొత్తూరులోని ఇంటికి శనివారం మధ్యాహ్నం 12 గంట ల సమయంలో హరిసంతోష్ చేరుకున్నాడు. తనను ప్రేమించమని వాదనకు దిగాడు. రూప నిరాకరించడంతో ఒక్కసారిగా ఉన్మాదిలా మారిన సంతోష్ అప్పటికే తనవెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను యువతిపై పోసి నిప్పు అంటించాడు. అనంతరం తలుపు గడియ పెట్టి పరారయ్యాడు. పరిస్థితి గమనించి రక్షించేందుకు యత్నించిన రూప సోదరుడు ఉపేంద్రకు తీవ్ర గాయాలయ్యాయి. ఇంటిలో నుంచి దట్టమైన పొగ రావడంతో గమనించిన స్థానికులు అక్కడకు చేరుకున్నారు. అయితే మంట లు పూర్తిగా వ్యాపించడంతో రూప అగ్నికి ఆహుతైపోయింది. ఉపేంద్రను రక్షించి చికిత్స కోసం కేజీహెచ్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న భీమిలి సీఐ బాల సూర్యారావు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

రైలు కిందపడి నిందితుడి ఆత్మహత్య

విజయనగరం టౌన్ : ప్రేమించలేదనే అక్కసుతో యువతిపై పెట్రోల్ పోసి చంపేసిన నిందితుడు హరిసంతోష్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విజయనగరం రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బతుకుదెరువు కోసం విజయనగరం నుంచి తగరపువలస వెళ్లి అక్కడ బొంతలు కుట్టే పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వెంకటరమణ, గోపమ్మలకు ఇద్దరు ఆడపిల్లల తర్వాత హరి సంతోష్ (22) పుట్టాడు. డిగ్రీ ఫస్ట్ ఇయర్ వరకూ చదువుకున్న సంతోష్ తర్వాత చదువు ఆపేసి, తండ్రికి సహాయంగా పని చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో భీమిలి మండలం టి.నగరపాలెంలో రూప అనే విద్యార్థినిని ప్రేమ పేరుతో వేధిస్తూ శనివారం నిప్పు అంటించి హత్య చేశాడు. అనంతరం అక్కడి నుంచి భయంతో బైక్ తీసుకుని పారిపోయాడు. విజయనగరం బీసీ కాలనీ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే జీఆర్‌పీ ఎస్‌ఐ చెల్లూరు శ్రీనివాస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

శోకసంద్రంలో కుటుంబ సభ్యులు

అనుకోని దుర్ఘటన జరగడంతో టి.నగరపాలెంలో విషాదం నెలకొంది. రూపకు ఐదేళ్ల వయసప్పుడు తల్లి వదిలేసి వెళ్లిపోవడంతో ఆమె తండ్రి పొట్నూరు సూరిబాబు రెండో వివాహం చేసుకున్నాడు. రూప, ఉపేం ద్ర మొదటి భార్యకు కలిగిన సంతానం. తండ్రి రెండో వివాహం చేసుకుని పాతూరులో ఉండడంతో రూప, ఉపేంద్ర నాన్నమ్మ అప్పచ్చమ్మ, తాత ఎల్లయ్య, చిన్నాన్న రవి, పిన్ని నీరజ సంరక్షణలో ఉంటున్నారు. తల్లిదండ్రుల ప్రేమకు దూరమైనప్పటికీ నానమ్మ తాతయ్యలు రూప, ఉపేంద్రలను అపురూపంగా చూసుకుంటున్నారు. ఈ క్రమంలో ఇద్దరూ ఒకేసారి తమకు దూరం కావడంతో వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. పొగ చూసి వచ్చేలోపే ఘోరం జరిగిపోయిందని, అంత వరకు చుట్టుపక్కల వారితో మాట్లాడి వెళ్లిన రూప పది నిమిషాల్లోనే అనంత లోకాలకు వెళ్లిపోయిందని స్థానికులు కన్నీటి పర్యంతమయ్యారు. ఉపేంద్ర కూడా మృతిచెండంతో వారు జీవచ్ఛవాలుగా మారిపోయారు.

చికిత్సపొందుతూ తమ్ముడి మృతి


కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ఉపేంద్ర (ఇన్‌సెట్) ఉపేంద్ర (ఫైల్ ఫొటో)

పాతపోస్టాఫీసు (విశాఖ దక్షిణం) : అక్క మంటల్లో చిక్కుకోవడంతో ప్రాణాలకు తెగించి రూపను కాపాడే క్రమంలో తీవ్ర గాయాలపాలైన ఉపేంద్ర (14) కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతిచెందాడు. శరీరం సుమారు 80 శాతం కాలిపోయిందని, కాళ్లు చేతులు తీవ్రంగా కాలిపోవడంతో పరిస్థితి విషమంగా మారడంతో రాత్రి 9 గంటల సమయంలో మృతి చెందాడని కేజీహెచ్ క్యాజువాల్టీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ భానుప్రకాష్ తెలిపారు. ఆస్పత్రికి వచ్చిన న్యాయమూర్తి హరినారాయణ ఉపేంద్ర నుంచి వాంగ్మూలం తీసుకున్నారు.

అల్లారుముద్దుగా పెంచాం



రూపకు ఐదేళ్ల వయసప్పుడే తల్లి వదిలేసి వెళ్లిపోయింది. తర్వాత మా అన్న వేరే పెళ్లి చేసుకున్నాడు. అప్పటి నుంచీ మా అమ్మ నాన్నలతోపాటు ఇద్దరు పిల్లలు మా దగ్గరే ఉంటున్నారు. తల్లిదండ్రులు లేని లోటు తెలీకుండా అల్లారుముద్దుగా పెంచాం. బాగా చదివించి పెద్దవాళ్లను చేయాలనుకున్నాం. తగరపువలసలో కాలేజికి వెళ్లే తోవలో ఒక ఆకతాయి కుర్రాడు అల్లరి పెడుతున్నాడని రూప నాలుగు నెలల క్రితమే మాకు చెప్పింది. పెద్దలకు ఈ విషయం చెప్పి అబ్బాయి అమ్మ, నాన్నలను పిలిపించి హెచ్చరించాం. ఏ ఇబ్బందీ రాకుండా చూసుకుంటామని, ఇంకెప్పుడూ మా పాప జోలికి రానివ్వమని వాళ్లు రాతపూర్వకంగా హామీ ఇచ్చారు. అయినా భయపడి మా పాప మూడు నెలల నుంచి కాలేజీకి వెళ్లడం మానేసింది. అయినా ఆ రాక్షసుడు కసి పెంచుకుని ఇంత అఘాయిత్యానికి ఒడి గడతాడని అనుకోలేదు.

–పొట్నూరి రాము, మృతులు రూప, ఉపేంద్రల చిన్నాన్న

ప్రేమృగాలు

- కోరలు చాస్తున్న ప్రేమోన్మాదం
- నగరంలో వరుస ఘటనలు

ప్రేమంటే అమ్మ పాలంత స్వచ్ఛత.. నాన్న మమకారమంత బాధ్యతని చెబుతారు. ప్రేమ కోపాన్ని చంపుతుందనీ.. చిరునవ్వు పుట్టిస్తుందనీ చెబుతుంటారు. కానీ.. ఈ రెండక్షరాల ప్రేమ.. మరో రెండక్షరాల చావుని పరిచయం చేస్తోంది. ప్రేమించిన మనసు ప్రాణం తీస్తోంది. రెండు మనసులు కలిసిన తనువులకు కొత్త ఊపిరి పోయాల్సిన ప్రేమ.. ఊపిరాగిపోయేలా ప్రేరేపిస్తోంది. కారణాలేవైనా.. కాలకూట విషాన్ని చిమ్ముతున్న ప్రేమోన్మాదం.. యువతులను విగతజీవులుగా మార్చేస్తున్న ఘటనలు ఇటీవల నగరంలో చోటు చేసుకుంటున్నాయి.

విశాఖ సిటీ : ఆరాధన భావమో.. ఆకర్షణ స్వభావమో.. ఇతర ప్రేరణలో.. కారణం ఏమైతేనేం.. నేటి యువకులు చాలామంది ప్రేమనే వ్యామోహంలో కొట్టుమిట్టాడుతున్నారు. వేధించడం, వెంటాడడమే ప్రేమనుకుంటున్నారు. ప్రేమ పేరుతో ఇలా తప్పటడుగులు వేసి చివరికి క్షణికావేశంలో భయానక నిర్ణయాలు తీసుకుంటున్నారు. మానవతను మరిచిపోతున్న కిరాతక స్వభావులు ఘోరాలకు తెగబడుతున్నారు. అనుమానంతో ప్రియురాలిని ఇంటికి పిలిపించి మరీ హత్య చేశాడో ఉన్మాది. తాజాగా ప్రేమించలేదని యువతిని కిరోసిన్ పోసి నిప్పటించి, తానూ ఆత్మహత్య చేసుకున్నాడో కిరాతకుడు. ఇలా ప్రేమ పేరుతో జరుగుతున్న దారుణాలకు ఒకే ఒక్క కారణం. అదే.. ప్రేమనుకుంటున్న వ్యామోహం.

వరుస సంఘటనలతో భయాందోళన

అందాల నగరిగా ప్రశాంతతకు మారు పేరుగా ఉన్న విశాఖపట్నంలో ఇటీవల జరుగుతున్న ఘటనలు భయాందోళనలకు గురిచేస్తున్నాయి. ఏదో ఒక మూలన ప్రేమ పేరుతో జరుగుతున్న


ప్రియుడి చేతిలో హత్యకు గురైన భవానీ (ఫైల్)

అమానవీయ ఘటనలు ఆడపిల్లల తల్లిదండ్రులను ఆందోళనలోకి నెట్టేస్తున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి సురక్షితంగా ఇంటికి చేరుకునే వరకూ అమ్మా నాన్నలు గుండెలు పట్టుకొని ఎదురు చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పరిణితి లేని ప్రేమలు ప్రాణాలు తీస్తుంటే ఏ మూల ఏ సంఘటన జరుగుతుందో తెలియడం లేదు.

పరిణతి చెందని ప్రేమలు

ఆకర్షణ ముసుగులో ప్రారంభమవుతున్న ప్రేమలు అనర్థాలకు దారి తీస్తున్నాయి. పరిణితి చెందని ప్రేమలతో.. తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపంతో.. చెడు సావాసాల బారిన పడుతూ దారుణాలకు పాల్పడుతున్నారు. తెలిసీతెలీని వయసులో ప్రేమ పేరుతో రంగుల ప్రపంచంలో విహరిస్తూ పెడదారి పడుతున్నారు. ఇలాంటి ప్రేమల్లో 90 శాతం పెళ్లిళ్లవరకూ వెళ్లడం లేదు. పెళ్లి ప్రస్తావన సమయంలో ఏ ఒక్కరి నుంచి వ్యతిరేకత వచ్చినా.. రెండో మనసు చివుక్కుమంటోంది. నిరాశ, నిస్పృహలకు లోనవుతూ వ్యసనాల బారిన పడి ఆపై ఉద్రేకానికి లోనయ్యే స్థితికి చేరుకుంటున్నారు. ఇలాంటి వారే ఆత్మహత్యకు పాల్పడటం.. లేకపోతే తిరస్కరించిన వారి ప్రాణాలను బలితీసుకోవడం చేస్తున్నారు.

ఇవీ దారుణాలు

- ఆనందపురం మండలం వేములవలసకు చెందిన కళాశాల విద్యార్థినిని ప్రేమించానంటూ మోసం చేసిన కొయ్య సూరిబాబును జూలై 6న పోలీసులు అరెస్టు చేశారు.
- ఫేస్‌బుక్‌లో పరిచయమైన యువతిని ప్రేమించాలంటూ అసభ్యకరంగా వేధింపులకు గురిచేస్తున్న దున్న అక్షయ్‌కుమార్‌ను జూలై 4న పోలీసులు అరెస్ట్ చేశారు.
- పండావీధిలో బురళి భవానీ అనే యువతిని ప్రేమించిన బొందలపూడి సతీష్ అనుమానంతో జూలై 8న ఇంటికి పిలిపించి దారుణంగా హత్య చేశాడు.
- భీమిలి మండలం టి.నగరపాలెంలో ప్రేమించడం లేదని రూప అనే యువతిపై కిరోసిన్ పోసి నిప్పంటించి తనూ ఆత్మహత్య చేసుకున్నాడు ఉన్మాద ప్రేమికుడు సంతోష్. అడ్డుకోబోయిన రూప తమ్ముడు కాలిన గాయాలతో చికిత్స పొందుతూ మృతిచెందాడు.

విచక్షణ కోల్పోతున్నారు



మనుషులు జంతువుల నుంచి వచ్చిన వారే. అయితే నాగరిక ప్రపంచంలో జీవిస్తున్నందున కొంత వాస్తవికత, కొంత నైతికత ప్రాతిపదికన జీవితాలు మలచుకుంటారు. కొందరిలో ఈ విధమైన ప్రవర్తన వివిధ కారణాల వల్ల సక్రమంగా రూపుదిద్దుకోదు. ఈ కారణంగానే ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నారు. కోరిక అనేది వాస్తవికత, నైతికతలపై ఆధారపడి ఉంటుంది. ఈ రెండింటినీ సమన్వయం చేసుకుంటున్నప్పుడే మనసు అదుపులో ఉంటుంది. ఇలా ఆలోచించని సమయంలో వ్యామోహం మరింత ఎక్కువై విచక్షణ కోల్పోయి ఏం చేస్తున్నామో తెలీని స్థితికి చేరుకుంటారు. గతంలో ఇళ్లల్లో పెద్దవారు ఉండటం వల్ల సుద్దులు చెప్పేవారు. అప్పట్లో విద్యా బోధన నైతిక విలువలతో కూడి ఉండేది. ఇప్పుడు సైన్స్, టెక్నాలజీ తప్ప విలువలకు చోటు లేదు.

– డా.ఎస్.ఎస్.రాజు,
మానసిక వైద్య నిపుణుడు

ఐఎన్ఎస్ కల్యాణిలో ఉచిత వైద్య శిబిరం



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న బిమలా బిస్త్

విశాఖ సిటీ: స్వర్ణ వర్ష ఉత్సవాల్లో భాగంగా తూర్పు నౌకా దళం ఆధ్వర్యంలో ఇండియన్ నేవల్ హాస్పిటల్ కల్యాణిలో మహిళలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నేవీ, డిఫెన్స్ రంగంలో పని చేస్తున్న ఉద్యోగుల కుటుంబాల్లో ఉన్న మహిళల కోసం ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ఈఎన్సీ చీఫ్ సతీమణి, నేవల్ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు బిమలా బిస్త్ శనివారం ప్రారంభించారు. ఈ నెల 26వ తేదీ వరకూ ఈ శిబిరం కొనసాగుతుందని ఆమె తెలిపారు. 40 ఏళ్ల పైబడిన మహిళలకు థైరాయిడ్, డయాబెటిస్, బీపీ తదితర వ్యాధులపై వైద్యులు పరీక్షలు చేస్తారన్నారు. బ్రెస్ట్, సర్వికల్ క్యాన్సర్ పరీక్షలు కూడా నిర్వహిస్తామని తెలిపారు. తొలి రోజున 600 మంది మహిళలకు పరీక్షలు చేసినట్టు కల్యాణి ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి.



వైద్య పరీక్షల కోసం వేచి ఉన్న మహిళలు

రోడ్డు ప్రమాదరహిత జిల్లాగా మారుద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, చిత్రంలో సీపీ యోగానంద్, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, వుడా వీసీ బసంత్‌కుమార్, డీటీసీ వెంకటేశ్వర్లు



సమావేశానికి హాజరైన పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సంఘాల నాయకులు

- రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత
- కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పిలుపు
- ట్రాఫిక్ అడ్వైజరీ కమిటీ సమావేశం

అల్లిపురం(విశాఖ దక్షిణ): విశాఖను రోడ్డు ప్రమాదరహిత జిల్లాగా మార్చుదామని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. నగర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ట్రాఫిక్ అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రత ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రజల భాగస్వామ్యం, సహకారం ఉన్నప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి నెలా మూడో వారంలో రహదారి భద్రత కమిటీ సమావేశం నిర్వహించి, జిల్లాలో జరుగుతున్న ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అమలు చేయాల్సిన పనులపై సమీక్షిస్తున్నామన్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది రోడ్డు ప్రమాదాలు చాలా వరకు తగ్గాయన్నారు. భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాల స్థాయి తగ్గి జీరో స్థానానికి చేరుకొనే విధంగా కృషి చేస్తామని చెప్పారు. రోడ్ల వెడల్పు, స్పీడ్ బ్రేకర్లు, సైన్‌బోర్డుల ఏర్పాటు చురుగ్గా చేపడుతున్నామన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ఎన్ఏడీ, హనుమంతవాక, తదితర పెద్ద కూడళ్ల వద్ద చేపట్టాల్సిన చర్యలపై చర్చిస్తామన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో రహదారి భద్రతపై రోజూ కొంత సమయాన్ని కేటాయించి విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.

వుడా వీసీ బసంత్‌కుమార్ మాట్లాడుతూ రహదారి భద్రతపై అవగాహనతో పాటు వాహనచోదకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నగరంలో మల్టీ లెవెల్ కారు పార్కింగ్‌తో పాటు రోడ్ల విస్తరణ చేపట్టాల్సి ఉందని చెప్పారు. ఎన్ఏడీ ఫ్లైఓవర్, మల్టీ లెవెల్ కారు పార్కింగ్, రోడ్ల వెడల్పు తదితర పనులు 18 నెలల్లో పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ మాట్లాడుతూ పోలీసులు, ఇతర అధికారుల సమన్వయంతో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తామన్నారు. డీటీసీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రహదారి భద్రతపై ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. హెల్మెట్ ధరించకుండా, లైసెన్స్ లేకుండా, మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నామని చెప్పారు. నగర సీపీ టి.యోగానంద్ మాట్లాడుతూ నగరంలో సంవత్సరానికి 90వేలకు పైబడి వాహనాల వినియోగం పెరుగుతుందన్నారు. ఫుట్‌పాత్‌లు, షెల్టర్ల ఆక్రమణ, రోడ్లపై వాహనాల పార్కింగ్ కారణంగా నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందన్నారు. ఈ సమావేశంలో నగర జాయింట్ పోలీస్ కమిషనర్ దాడి నాగేంద్రకుమార్, డీసీపీలు ఫకీ రప్ప, షెమోషి బాజ్‌పాయ్, ట్రాఫిక్ ఏడీసీపీ కె.మహేంద్రపాత్రుడు, ఏసీపీ కింజరాపు ప్రభాకర్, ఆర్టీసీ ఆర్ఎం సుధేష్‌కుమార్, పలు సంఘాలు, సంస్థల ప్రతినిధులు పాల్గొని సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సలహాలను సంబంధిత శాఖల అధికారులతో చర్చించి అమలు చేయడానికి కృషి చేస్తామని కలెక్టర్ చెప్పారు.

‘నవరత్నాల’ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు అమర్‌నాథ్ పిలుపు



జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభిస్తున్న అమర్‌నాథ్, నాగిరెడ్డి

కూర్మన్నపాలెం(గాజువాక): వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాల పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్ పిలుపునిచ్చారు. వడ్లపూడి నిర్వాసిత కాలనీ కణితి ఈ–సేవ గ్రౌండ్‌లో శనివారం పార్టీ గాజువాక సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ నవరత్నాల సభను అమర్‌నాథ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బూత్ కమిటీ సభ్యులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా గుంటూరులో జరిగిన పార్టీ ప్లీనరీలో తొమ్మిది పథకాలను ప్రవేశపెట్టారని, వాటికి రాష్ట్ర ప్రజానీకం, పార్టీ నాయకులు, కార్యకర్తలు నవరత్నాలుగా నామకరణం చేశారన్నారు. రాష్ట్ర ప్రజలు పడుతున్న బాధలు తెలుసుకోవడానికే వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అక్టోబర్ 29 నుంచి ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు 3 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేయనున్నారని తెలిపారు. బూటకపు హామీలతో రాష్ట్ర ప్రజలను నమ్మించి వంచించిన చంద్రబాబుకు పాలన చేసే హక్కు లేదని ధ్వజమెత్తారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులకు అండగా ఉండేందుకే నవరత్న పథకాలను ప్రవేశపెట్టారని, వీటిపై అవగాహన కలిగేలా ప్రతి బూత్ కమిటీ సభ్యుడు పాటుపడాలని ఆయన కోరారు. మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి తిప్పల గురుమూర్తిరెడ్డి మాట్లాడుతూ సీఎం హోదాలో ఉన్న చంద్రబాబు కన్నా.. ప్రతిపక్ష నాయకుడిగా వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డే రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారడానికి నవరత్నాల పథకాలే ఉదాహరణ అన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సీఈసీ సభ్యుడు గుడివాడ అప్పలరామ్మూర్తి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు తిప్పల వంశీరెడ్డి, వైఎస్సార్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి మస్తానప్ప, మాజీ కార్పొరేటర్ ఉరుకూటి అప్పారావు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయండి

- కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా జిల్లాకు కేటాయించిన గృహ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం వివిధ పథకాలపై ఆయన సమీక్షించారు. ప్రతి మండల స్థాయి గృహనిర్మాణ శాఖాధికారికి లక్ష్యాలను నిర్దేశించామని, వాటిని పూర్తి చేయని వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల పక్షపాతి వైఎస్సార్

వైఎస్సార్ సీపీ ప్రచార కమిటీ రాష్ట్ర కార్యదర్శి అజీమ్‌అలీ



మాట్లాడుతున్న అజీమ్‌అలీ

దాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ముస్లిం మైనార్టీల పక్షపాతిగా నిలిచేవారని, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం వారికి వ్యతిరేకిగా ఉన్నారని వైఎస్సార్ సీపీ ప్రచార కమిటీ రాష్ట్ర కార్యదర్శి షేక్ అజీమ్ అలీ అన్నారు. జగదాంబ జంక్షన్ సమీపంలోని పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పేద, బడుగు, బలహీన, మైనార్టీలకు వైఎస్సార్ పాలన స్వర్ణయుగమని, 4 శాతం రిజర్వేషన్లు ఇచ్చి ముస్లిం మైనార్టీల పట్ల వైఎస్సార్ దేవుడయ్యారని కొనియాడారు. మూడేళ్ల పాలనలో గుర్తుకు రాని ముస్లిం మైనార్టీలు నంద్యాల ఉపఎన్నికలు వచ్చేసరికి చంద్రబాబుకు ఎనలేని కపట ప్రేమ వచ్చేసిందని ఎద్దేవా చేశారు. నంద్యాల ఉప ఎన్నిక, కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో ముస్లింలు చంద్రబాబు గారడీ మాటలకు పడిపోకుండా ముస్లింలపై చిత్తశుద్ధి ఉన్న నాయకులనే ఎన్నుకోవాలని కోరారు. వైఎస్సార్ ఆశయ సాధనకు పనిచేస్తున్న వైఎస్సార్ సీపీ అధినేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి వెన్నుదన్నుగా నిలబడాలన్నారు. పార్టీ నాయకులు వైదా నారాయణరావు, శిరీష, మహ్మద్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యల అధ్యయనానికి ప్రత్యేక కమిషన్

వ్యవసాయ అభివృద్ధి కమిషన్ చైర్మన్ రాధాకృష్ణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వ్యవసాయ అభివృద్ధి కమిషన్ చైర్మన్ రాధాకృష్ణ, వీసీ నాగేశ్వరరావు, తదితరులు

ఏయూ క్యాంపస్ (విశాఖ తూర్పు): రాష్ట్రంలో రైతుల సమస్యలను అధ్యయనం చేయడానికి ప్రత్యేకంగా ఏపీ ఫార్మర్స్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర సమ్మిళిత, సుస్థిర వ్యవసాయ అభివృద్ధి కమిషన్ చైర్మన్ ఆచార్య ఆర్.రాధాకృష్ణ కోరారు. ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులు సుస్థిర సాధికారత సాధించడం కోసం జాతీయ, అంతర్జాతీయ మార్పులు, సాంకేతికతపై అధ్యయనం చేస్తూ నిరంతరం ప్రభుత్వానికి ఈ కమిషన్ తగిన సూచనలు అందించాలన్నారు. రైతులతో స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేసి, రుణాలు, సాంకేతికత, మార్కెట్‌కు సంబంధించిన సమాచారాన్ని అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. మార్కెట్ కమిటీల్లో రాజకీయ ప్రాబల్యం ఉన్న వ్యక్తుల ప్రమేయాన్ని తగ్గించి, రైతులే సభ్యులుగా నిర్వహణ సాగించాలని సూచించారు. రైతులే ఉత్పత్తిదారులుగా తమ ఉత్పత్తులను విక్రయించే వ్యవస్థగా ఏర్పాటు కావాలన్నారు. ఉత్పత్తి, ప్రాసెసింగ్ చేసి విక్రయించే విధంగా ఇవి ఏర్పాటు కావాలని సూచించారు. కౌలు రైతుల సమస్యలపై ప్రత్యేక చట్టాలు చేయాలన్నారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య ఎ.పద్మరాజు మాట్లాడుతూ వర్షం కురిసే రోజులు తగ్గిపోతున్నాయన్నారు. అధికంగా వర్షం కురిసే రోజు నీటిని ఒడిసిపట్టే విధానాలు లేకపోవడం అవరోధంగా నిలుస్తోందన్నారు. పర్యావరణ మార్పులకు అనుగుణంగా రైతులను అప్రమత్తం చేస్తూ ఇటువంటి పరిస్థితులను తట్టుకునే విధంగా వ్యవసాయ విధానాలను రూపకల్పన చేయాలని సూచించారు. ఏయూ వీసీ జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ రాధాకృష్ణ కమిషన్ నివేదిక ఆధారంగా రైతులకు వ్యవసాయం లాభదాయకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కమిషన్ రూపొందించిన ‘ఆంధ్రప్రదేశ్ సమ్మిళిత, సుస్థిర వ్యవసాయాభివృద్ధి కమిషన్‌తో రైతులు ఏమన్నారు’అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు ఎస్.గాలబ్, పి.పురుషోత్తం, కె.హనుమంతరావు, పృథ్వీకర్‌రెడ్డి, ఏయూ ఆచార్యులు ఆర్.సుదర్శనరావు, ఎం.ప్రసాదరావు, టి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మానసిక రోగి అదృశ్యం



అచ్యుం నాయుడు (ఫైల్)

పెదవాల్తేరు(విశాఖ తూర్పు): చినవాల్తేరు మానసిక చికిత్సాలయం నుంచి ఓ రోగి అదృశ్యం కావడంపై మూడో పట్టణ పోలీసులకు ఫిర్యాదు అందింది. వివరాలిలా ఉన్నాయి. విజయనగరం జిల్లా డెంకాడ మండలం చందకపేట గ్రామానికి చెందిన పతివాడ అచ్యుంనాయుడు (58)ను ఈ నెల 19న మానసిక చికిత్సాలయానికి ఆయన కుటుంబ సభ్యులు తీసుకువచ్చారు. ఫ్యామిలీ వార్డులో ఆయనను ఉంచి కుటుంబ సభ్యులు బయటకు వెళ్లారు. తిరిగి వచ్చేసరికి ఆయన జాడలేదు. దీంతో నగరంలోని పలు ప్రాంతాల్లో అచ్యుంనాయుడు కోసం వెతికినా ఫలితం లేకుండా పోయింది. అతని బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రణాళికం లోపం.. ప్రజలకు శాపం

ఎన్నో దఫాలు గ్రీవెన్స్‌సెల్ చుట్టూ ప్రదక్షిణలు చేసినా వారి ఆవేదన అరణ్య రోధన గానే మారంది. రోడ్లు, కాలవలు కూడా లేక పోవడంతో నరకం చూస్తున్నామని అధికారులకు గోడు వెల్ల బోసుకున్నా వారి చెవికి ఎక్కలేదు. ఫలితంగా సుబ్బరాజు లేఅవుట్‌లో నివసిస్తున్న ప్రజలు నరకం చూస్తున్నారు.

సమస్యల లే అవుట్

- కనీసం రోడ్లు, కాల్వలు కూడా లేని వైనం
- రోడ్డు మీదనే మురుగు నీరు
- అవస్థల్లో సుబ్బరాజు లే అవుట్ వాసులు
- మౌలిక వసతులు కరువు



దారిలేక రోడ్డుపై వేసిన నిర్మాణ సామగ్రి



రోడ్డుపై వేసిన భవన నిర్మాణ వృథా సామగ్రి

మధురవాడ:

ఇటు జాతీయ రహదారి, జోనల్ కార్యాలయానికి అత్యంత చేరువలో ఉన్న మధురవాడ ఎం.సుబ్బరాజు లే అవుట్‌లోని ప్రజలు కనీసవసతులు లేక అవస్థలు పడుతున్నారు. సుమారు 30 ఏళ్ల కిందట ఏర్పడిన ఈ లే అవుట్‌లో పలు అపార్టుమెంట్‌లు, ఇతర నివాసాలు ఉన్నాయి. ఇక్కడ రోడ్లు, కాల్వలు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీటికోసం గ్రీవెన్స్‌సెల్‌లో అధికారులకు ఫిర్యాదులు ఇచ్చినా ఏ ఒక్కరూ పట్టించుకోలేదు. మరో విషయమేమిటంటే అపార్ట్‌మెంట్ నిర్మాణ సమయంలోనే అనేక రకాలు ఫీజులు కట్టించుకుం టున్న అధికారలు కనీసం మౌలిక వసతులు కల్పించలేదని వాపోతున్నారు. దీంతో రోడ్లు ఆక్రమణకు గురవ్వడం వంటివి కూడా జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. కాల్వలు లేక వా డుక నీరు, వర్షం నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. దోమలు వ్యాపించడంతో అనారోగ్యం బారిన పడుతున్నారు. గుంతల్లో నీరు నిలి చిపోవడంతో వృద్ధులు, పిల్లలు పడి గాయాలపాలవుతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు నీరు నిలిచిపోవడంతో దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు.



మురుగునీరు బయటకు తరలించే ప్రయత్నంలో మహిళ

పరిస్థితి దయనీయం



మా కాలనీలో పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. రోడ్డు మీద నిలిచిపోయిన మురుగు, వర్షం నీరు మేమే తొలగించు కోవాలి. స్మార్టు సిటీ అంటే ఇలాగే ఉంటుందేమో అధికారులు చెప్పాలి. పాలకులు స్పందించాలి.

–పిళ్లా. చిన్నారావు,
ఎంఎస్ఆర్ లే అవుట్

నిర్లక్ష్యం తగదు



నాలుగో వార్డులో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. హైవేని అనుకుని ఉన్న కాలనీ పరిస్థితి ఇలా ఉంటే. లోపలి కాలనీలు, గ్రామాలు పరిస్థితి ఎంత అధ్వానంగా ఉంటుందో చెప్పనక్కర్లేదు.

–గుమ్మడి మధు,
4వ వార్డు వైఎస్సార్ సీపీ కార్యదర్శి

నిర్మాణానికి ప్రతిపాదనలు



కొద్ది రోజుల కిందట ఈ కాలనీలో పర్యటించి మాదృష్టికి వచ్చిన సమస్యలతో పాటు ఇతర సమస్యలు కూడా తెలుసుకున్నాం. కాల్వలు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. దశల వారీగా అన్ని సమస్యలు పరిష్కారం చేస్తాం.

–పీఎం సత్యవేణి,
జెడ్సీ, జోన్–1

ఆక్రమణల తొలగింపు



పాకలను తొలగిస్తున్న సిబ్బంది

భీమునిపట్నం: లంగరుఖానా సత్రానికి చెందిన భూముల్లో ఉన్న ఆక్రమణలను శనివారం తొలగించారు. లంగ్‌ఖానా సత్రం ఈవో పైల శేఖర్‌బాబు పర్యవేక్షణలో రెల్లివీధి ఎదురుగా, కుమ్మరిపాలెం ప్రాంతాల్లోని అయిదు పాకలను, ఫెన్సింగ్‌లను పొక్లెయినర్ ద్వారా తొలగించారు. ఈ సందర్భంగా శేఖర్‌బాబు మాట్లాడుతూ ఈ స్థలాల్లో ఎవరు ఆక్రమణలకు పాల్పడ్డా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందులో సిబ్బంది రాంబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పంచముఖ ఆంజనేయుని విగ్రహం ప్రతిష్ఠ

తగరపువలస : చిట్టివలస జూట్‌మిల్లు రామాలయం ముందు శనివారం 24 అడుగుల పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవం ఘనంగా జరిగింది. ఆలయ అర్చకుడు ఆకెళ్ల నరసింహశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించి 5 వేల మందికి అన్నదానం చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పలువురు భక్తులు స్వామికి తమలపాకులు, గారెల దండలతో పాటు గంధ, సింధూరాలు సమర్పించారు.



చిట్టివలసలో ప్రతిష్ఠించిన పంచముఖ ఆంజనేయుని విగ్రహం

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

తగరపువలస(తాటితూరు): భీమిలి మండలం తాటితూ రు జెడ్పీహైస్కూల్ నుంచి ఇటీవల బది లీపై వివిధ పాఠశాలలకు వెళ్లిపోయిన ఎనిమిది మంది ఉపాధ్యాయులను శనివారం ఘనంగా సన్మానించారు. సర్పంచ్ పల్లంటి రాజేశ్వరి మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉత్తమసేవలు అందించిన ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎన్.మెహ్రా, స్కూల్ కమిటీ చైర్మన్ వి.కూర్మారావు, ఉపాధ్యాయులు టీవీఎస్ ప్రసాదరావు, సత్యనారాయణ, గ్రామపెద్దలు గోపాలరావు, శ్యామ్,రాము తదితరులు పాల్గొన్నారు.

పొదుపుతోనే ఆర్థిక ప్రగతి

డ్వాక్రా మహిళలకు ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల సూచన



డ్వాక్రా మహిళలతో సమావేశమైన ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు

ఆనందపురం : మండలంలోని పాలవలసలో శనివారం స్థానిక డ్వాక్రా మహిళలతో పంచాయతీ కార్యాలయం వద్ద ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు భేటీ అయ్యారు. ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు సర్మితాభేగ్, గోపాలకృష్ణలు మాట్లాడుతూ గ్రామాల్లో డ్వాక్రా మహిళలు ఎలాం టి జీవన విధానాలను అవలంబిస్తున్నా రు. వాటి వల్ల వారికి ఎంత మేర లబ్ధి చేకురుతోంది అన్న విషయంపై పూర్తి స్థాయి పరిశీలన చేస్తున్నామన్నారు. ఈ ప్రాంత మహిళలకు స్వయం ఉపాధి కల్పించడానికి భవిష్యత్తులో ఎలాంటి శిక్షణలు అందించాలి, మార్కెంటింగ్ సౌకర్యాలు ఎలా మెరుగు పర్చాలి అన్న విషయమై కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఉపయోగపడే కార్యక్రమాలను రూపొందిస్తామని వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ ఏపీడీ రామ్మోహనరావు, డీపీఎం వెంకట రమణి, సర్పంచ్ పాలవలస అప్పలకొండ, ఏరియా కో–ఆర్డినేటర్ వైదేహి, ఏపీఎం వి.ప్రభాకరరావు పాల్గొన్నారు.

స్పందనకు వందనం

- సెంట్రల్ లైటింగ్‌కు మరమ్మతులు
- మారికవలస- బోయిపాలెం మధ్య 60 లైట్ల ఏర్పాటు

సాక్షి ఎఫెక్ట్..



కొత్త లైట్లు వేస్తున్న సిబ్బంది



అరకొరగా వెలుగుతున్న లైటింగ్

మధురవాడ: జీవీఎంసీ 4,5 వార్డుల్లోని సెంట్రల్ లైటింగ్‌ను పూర్తి స్థాయిలో వెలిగించేందుకు అధికారుల ఎట్టకేలకు చర్యలు చేపట్టారు. సాక్షి దిన పత్రికలో ఈ నెల 14న 'అసంపూర్తి వెలు గు' అనే వార్త ప్రచురితమైంది. స్పందిం చిన అధికారులు మరమ్మతులు చేయించారు. జీవీఎంసీ విద్యుత్ విభాగం సిబ్బంది లైట్లు వెలగని స్తంభాలకు లైట్లకు మరమ్మతులు చేపట్టారు. మారికవలస– బోయి పాలెం మధ్యనే పోయిన వాటిన స్థానంలో 60 కొత్త లైట్లు ఏర్పాటు చేశారు.

జీఎస్టీ ప్రభావంపై విద్యార్థులకు అవగాహన

పీఎంపాలెం: భారత ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి నూతనంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జీఎస్టీ విధానం దోహద పడుతుందని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా(హైదరాబాద్)ప్రొఫెసర్ డాక్టర్ వైవీఆర్ మూర్తి అన్నారు. శని వారం శ్రీనివాసా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ స్టడీస్ కళాశాలలో నిర్వహించిన కాంపిటేషన్ పోటీలకు ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరయ్యారు.ఎంబీఏ విద్యార్థులకు ఆర్థిక ,సామాజిక వ్యవస్థపై జీఎస్‌టీ ప్రభావం ఇండియన్ మార్కెటింగ్‌లో చైనా గూడ్స్,బ్యాంకింగ్ సెక్టార్‌ల పై ఏ మేరకు చూపుతుందన్న అంశాల ప్రాతిపదికగా విద్యార్థులకు కళాశాల ప్రాంగణంలో పోటీలు నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన 56 విద్యార్థి బృందాలు పాల్గొన్నాయి. విజేతలకు మొదటి బహుమతిగా రూ. 5 వేలు, ద్వితీయ బహుమతిగా 2 వేలు అందజేస్తామని పోటీల నిర్వాహకులు తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ ఎస్పీ రవీంద్ర, డైరెక్టర్ ప్రొఫెసర్ మాధవీలత, సిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సూర్యతేజ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

నరక ప్రాయం



గోతులు మయంగా ఉన్న రోడ్డు

ఆనందపురం : మండలంలోని గిడిజాల పంచాయతీ వేమగొట్టిపాలెం రోడ్డు పూర్తిగా అధ్వాన్న స్థితికి చేరుకుంది. రోడ్డు పై పెద్ద పెద్ద గోతులు ఏర్పడి వర్షం పడితే చాలు నీరు చేరి బురదమయమవుతోంది. దీంతో ఈ రూట్లో ప్రయాణం నరక ప్రాయంగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భీమిలి–నర్సీపట్నం రోడ్డు నుంచి వేమగొట్టిపాలెం వరకూ ఉన్న కేవలం కిలోమీటరు రోడ్డు పరిస్థితి దారుణంగా మారింది. గ్రామం నుంచి ప్రతిరోజు వందలాది మంది ఉపాధి తదితర పనులు మీద బయటకు వెళ్తుంటారు. దీంతో ప్రతి రోజు వారు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఏటా వర్షాకాలంలో తిప్పలు తప్పడం లేదని అయినా పంచాయతీ పాలక వర్గం గానీ, అధికారలు గానీ పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

సాక్షి COLOURS

BUSINESS OFFER

■లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 75055 56666 [V- 1457]

■Learn & Earn in Commodity, Stocks, Forex Trading with low brokerage charges. Free Online technical analysis training. Ph: 97038 88872. www.mydemat.com [V- 360]

■బంగారం బ్యాంకులో, ప్రైవేట్ సంస్థలో తాకట్టులో ఉన్నటువంటి బంగారాన్ని విడిపించి అధిక రేటుకు కొనబడును. స్పాట్ క్యాష్, నో చార్జిస్ సంప్రదించండి : 87906 24566. [P-856312]

LAND FOR SALE

■కర్నూలు జిల్లా, ఓర్వకల్లు (మం.) శకునాల గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్‌కు ఆనుకుని వున్న 7 ఎకరాల 4 సెంట్ల అగ్రికల్చర్ ల్యాండ్ (నల్లరేగడి), సోలార్‌పవర్ ప్లాంట్‌కు, ఎయిర్‌పోర్ట్‌కు మధ్యలో 7 ఎకరాల అగ్రికల్చర్ ల్యాండ్ (నల్లరేగడి) అమ్మబడును. 77991 70419. [L-598116]

PLOT FOR SALE

■VUDA PLOTS సిటీకి చేరువలో పక్కటి డెవలప్‌మెంట్స్‌తో LP నెం. మరియు స్పాట్ రిజిస్ట్రేషన్‌తో అమ్మకం. బ్యాంక్‌లోన్ సదుపాయం కలదు. ఫోన్ : 83414 12727, 77939 98333 [V- 8333]



DRIVING SCHOOL



■Ladies Two wheeler Driving School, 100% Guarantee Learning Experience Trainee Ph : 98661 44799, 89785 22289. [V-596763]

VEHICLES FOR SALE

■2011 Model Tata 407 SFC closed body 2014 Model Bolero A/C closed body. Cash transport vehicles for sale. Cont: 99080 04455, 98851 24582 [V- 596963]

■శ్రీకాకుళం టౌన్‌లో 2009, 2011 మోడల్ ఇన్నోవాలు G4, 7 Seater అమ్మకానకు కలదు. 9.25, 7 లక్షలువారు మాత్రమే సంప్రదించగలరు. సెల్: 9848277707, 9505504782 [S-615827]



HOTEL MANAGEMENT COURSE

■మీరు 10th/ఇంటర్ పాస్ అయ్యారా! 100% జాబ్ గ్యారంటీ Diploma 6 Month's, PG Diploma 1 Year, BHM 3 Year's Batch ప్రారంభం. అతి తక్కువ ఫీజుతో MJS, NAD, VSP. Ph : 96761 00089, 96762 00089 [V- 596961]

DANCE CLASSES



■Western Kuchipudi 5-50 yrs. Male & Female. Joining by MIRACLE DANCE ACADEMY, Lawsonsbay Colony, Home coaching also. PH: 99664 85335. [V- 11821]

పారా మెడికల్ డైరెక్ట్ అడ్మిషన్లు
3Yrs.B.Sc(MLT) GNM &
2 Yrs MLT, MPHW, Othalmictech
అర్హత : 10th, ఇంటర్ KGHలో ప్రాక్టికల్ ట్రైనింగ్
Scholorship for SC/ST/BC
A.P.Govt. నర్సింగ్ కౌన్సిల్, ఇంటర్ బోర్డులతో ఆమోదించబడినది. DDR కాలేజ్
✆91001 33993/ 90594 18627 / 94410 58000

ENGINEERING TUITIONS
(BE, B.Tech, Polytechnic, B.Sc, B.Com, MBA, AMIE)
SPOKEN ENGLISH / HINDI
Computers: C,C++, Java, AutoCad
OmegA
Dwarakanagar, VSP-16.
Ph: 9347046459

ITI ADMISSIONS
శ్రీ మురళీకృష్ణ I.T.I. నందు అడ్మిషన్లు జరుగుచున్నవి. (సీట్లు పరిమితము) గోపాలపట్నం.
ట్రేడ్స్: ఎలక్ట్రీషియన్, ఫిట్టర్
9985162159
9703074272

HOME TUITIONS



■FRANCIS HOME TUITIONS & Academy LKG - 12th (ICSE / CBSE/ SSC) Inter (MPC/ BiPC/ MEC), Neet / IIT / Eamcet,B.Tech, Spoken English / French.@ Asilmetta. ✆ 96423 88556. [V- 5912]

TUTIONS

■Gupta Tution Center, NAD Jn, 6th - 10th CBSE/ ICSE/ SSC, Inter (IIT Maths). Home Tutions also available. ✆ 92915 11065 [V- 5751]



AGRI BUSINESS

■నాణ్యమైన పుట్టగొడుగు విత్తనం కిలో 100/-లకే లభించును. వివరములకు సంప్రదించండి: 99083 92965 [V- 596767]

Get ready for GST
with latest version in
Tally ERP-9's Release -6.0.3
New Batches Start
(100% job oriented course)
New Medical Representive Course Just Start
Tally ACADEMY
Gurudwara Jn., Visakhapatnam
86884 54546, 0891-2528119

సక్సెస్ కౌన్సిలింగ్
మీ వ్యక్తిగత సమస్యలకు మీరు ఎవరైనా (విద్యార్థి/ఉద్యోగి/గృహిణులు) మీకు చక్కని కౌన్సిలింగ్ ఇవ్వబడును
96667 22233

BUSINESS OFFER



■కరెంటు బిల్లులు, ట్రైన్, బస్సు, ఫ్లైట్ రిజర్వేషన్స్, ఆల్ మొబైల్ రీఛార్జిలు, బ్యాంకింగ్ సర్వీసులు ఏరియావైజ్‌గా పాయింట్స్ ఇవ్వబడును. Ph: 73961 72222 [V- 603692]

BUSINESS UNLIMITED
Broadway
Home Theater Makeovers
We build the Cinema Express @ your home
INTERIORS | Home Theatres
YOGA MATS AVAILABLE
Gurudwara Jn., Vizag.
Cell: 98481 84903, 94414 66377

■https://www.sundaykart.com/Franchise start Franchisee in your area with zero fee & minimum investment. Ph: 8885690333, 8885769333 [G-609583]

■కార్తికేయ ఏజెన్సీస్ ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం. తయారైనవి మేమే కొంటాం. రాజమహేంద్రవరం. Cell: 93942 36236. [R-721]

■Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మిాపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

■నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి - 91339 44326 & 91339 39826. [R-167]

■శ్రీ సాయిరామ్ పేపర్‌ప్లేట్ మిషన్స్ తక్కువ పెట్టుబడి, మంచి ఆదాయం, మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఉచితం. మిషన్‌కు 5 సం॥ల వారంటీ కలదు. Ph: 81068 82011 [G-597397]

యాత్రలు



■2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంఢర్పూర్ కలు, 5/9 & 22/9 వారణం, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ కావేరీ పుష్కర యాత్ర, 22/9 శ్రీలంక, నేపాల్, కేరళ ట్రిప్స్.. సాయిచరణ్ : 93983 36779 [P-872906]

WEBSITE

■Website @ 999/- only. Real Estate, E-commerce, Digital Marketing, SEO, Online promotions Etc. Contact: 91543 66677 [V- 596904]

HOME LOANS
ఆదాయంతో సంబంధం లేకుండా
HOME/MORTGAGE/BUSINESS/PL LOANS
(మీ ఆస్తిపై) అతి తక్కువ వడ్డీకి
5 రోజులలో లోను ఇవ్వబడును
IBL HOME LOANS
✆ 9966622394

NSSA BANK LOANS
7842889687
8186864014
*Industries
Development Loans
*Home Loans,
*Mortgage Loans
*Business Loans
*Site Purchase & Mortgage
1st Floor, Nr.Ramalayam,
Dondaparthi Bazar Road, Vizag
LOWEST INTEREST RATES

CATERING SERVICES



■దేవా ఈవెంట్స్ మీ వివాహాది శుభకార్యములకు ఇందుపల్లి వారిచే రుచికరంగా వంట/కేటరింగ్ చేయబడును. M.V.P. కాలనీ. ఫోన్ : 94411 64422 [V-2132]

ASTROLOGY



■శ్రీ గురుదేవ వేదిక్ ఆస్ట్రాలజీ & వాస్తు: పిల్లల చదువులో సమస్యలు, విద్య, ఉద్యోగ/ వ్యాపారాభివృద్ధి/ ఆలస్య వివాహం, జ్యోతిష్యపరమైన/ పరిష్కార మార్గములకై సంప్ర: 72870 66419 [V- 596813]

OLDAGE HOME



■Seniors Citizen Home: వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరపీ మరియు మీ ఇంటివద్దకే సేవలు. వైజాగ్. 96404 28395, 97047 13010. [V- 596760]

BEAUTY CARE



■మీ ఇంటి వద్దనే ఉంటూ నెలకు 15వేలకుపైగా సంపాదించుకొనుటకు టైలరింగ్/ బ్యూటీషియన్ కోర్సులు నేర్చుకోండి. (లేడీస్) NADలోగల మా A/C ఇనిస్టిట్యూట్. ✆ 90328 85801 [V- 5746]

PACKERS & MOVERS



■Sri Siri Packers & Movers house hold all over India & local. H.O.: VSP 94901 31251, 98662 78567, B.O.: HYD 96664 81748, RJY 94937 11865. [V- 1064]

INVERTORS/ UPS

■We deal with all types of Solar & Normal Inverters sales & Service. Sales price start from 9,000 to 50,000/- ✆ 99485 58663, 91828 40916 [V- 603677]

స్త్రీలకు ఉచిత బ్యూటీషియన్ శిక్షణ
వైజాగ్, గాజువాకలలో మా బ్రాంచీలు కలవు.
థెరిస్సా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఉమెన్
87907 11966
99890 12083

SF SONIC & LUMINOUS BATTERY & INVERTERS
30% Exchange Offer
0% Down payment
on Bajaj Card
TIRUMALA ENTERPRISES
Rly. New Colony, VSP. Ph: 0891-2523383

T.V. REPAIR



■80085 66874, VS ఎలక్ట్రానిక్స్: మీ TV రిపేరా? అదే రోజు మీ ఇంటి వద్దనే Ex.Engg చే అన్ని కంపెనీల TV, LCD, LED, వాషింగ్ మిషన్స్, A/c గం॥లో స్పాట్ రిపేరు. (25సం॥ల సంప్ర) ఛార్జి 40/- 6సం॥లు వారంటీ. [V- 596929]

TV,LCD,LED స్పాట్ రిపేరు
ఒక్క ఫోన్ కాల్‌తో మీ ఇంటి వద్దనే Ex-Engr.చే All TV's, LCD, LED, Computers, AC, Fridge, వాషింగ్ మిషన్ గ్యారంటీగా రిపేరు చేయబడును
25 సం॥ అనుభవం గల సంప్ర.3 yrs Warranty
* మీ పాత TVలు, LCD, LEDలు కొనబడును.
S.S.V.TV SERVICE CENTRE
92914 88856

COMPUTER SERVICES



■ROYAL TECHNOLOGIES Desktop's, Laptop's and printer's service at your door step's and AMC's also. minimum charge 150. ✆ 85007 90409, 94918 88151 [V- 596959]

NPAV
PC, Laptop
Tablet, Mobile
सुरक्षा
Ransomware Protection
www.npav.net
92.72.70.70.50
98.22.88.25.66

PEST CONTROL



■Hari Pest Control చెదలు, బొద్దింకలు, చీమలు, ఎలుకలు, బల్లులు, కందిరీగలు, అపార్ట్‌మెంట్స్, హోటల్స్, రెస్టారెంట్స్‌కి సర్వీసు ఇవ్వబడును. PH: 90100 01239, 90002 53982. [V- 3506]

VUDA PLOTS FOR SALE
Bank Loan
15 Years Instalments
Near SIMHACHALAM
and Main Road
ATCHUTAPURAM
79958 81655

VUDA PLOTS FOR SALE
Near PENDURTHI Jn.,
& Gated community
Near EDUCATIONAL UNIVERSITIES
Bank Loan, 15 Years Installments
VENUGOPAL, Director
TERRACON PROJECTS
79951 06813

HOUSE/ PLOT FOR SALE
*3B/R డూప్లెక్స్ ఇల్లు కార్ పార్కింగ్‌తో అమ్మకం.
*250 గజాలు North - West Corner Plot ధరణి లేఅవుట్ (ఉడా)లో అమ్మకంనకు కలదు. (Plot No:91) మరియు 154, 172, 115 చ॥గజాలలో ఇల్లు కట్టించి ఇవ్వబడును. పెందుర్తి నుంచి 4K.M. దూరంలో దేశపాత్రునిపాలెం, కొత్తవలస మండలం.
98661 77526, 91543 43543



PLOT FOR SALE



■శ్రీ శాంతి లేఅవుట్ సవరవల్లిలో వెంకటేశ్వర స్వామి గుడి, ఫంక్షన్ హాల్, స్విమ్మింగ్‌పూల్‌తో ఉడా మరియు డిటిసిపి ప్లాటు కొరకు సంప్రదించండి ✆ 89850 60309, 94400 37589 [V- 596762]

■భీమిలి, గొల్లలపాలెంలో ఇళ్ళ మధ్య 12 అడుగుల రోడ్డులో 217 గ॥ స్థలం అమ్మబడును. భీమిలి పరిసర ప్రాంతంలో స్థలాలు, ప్లాట్లు అమ్మాలన్నా/ కొనాలన్నా ✆ 92915 44754, 90599 34540 [V- 611680]

■1 రూపాయితో సొంత ఇంటి కల సాకారం హైవేకి సమీపంలో తగరపువలస, రఘు కాలేజి ఎదురుగా, ఉడా LP ప్లాట్స్ కలవు. Req : AGMs, GMs ✆ 89191 67577 [V-596917]

■పెందుర్తి దగ్గరలో గండిగుండం దగ్గర 6 Lines రోడ్డుకి 2KM దూరంలో గల రామవరంలో VUDA L.P.No: 146/2016 Plots బ్యాంక్ లోన్‌తో కలవు. ✆ 95731 67219, 96421 94369 [V- 611641]

■138 sq yds S/F 31'x40' very Nr. to BRTS Road, Pendurthi & Kothavalasa Nr.Rly Station. vasanthavihar 2 BHK 2 Flats side by side 740 sft S/F for sale. Phone: 94251 32665, 87909 65157 [V- 596807]

■మదుపరులకు శుభవార్త! వైజాగ్‌లో గేటెడ్ కమ్యూనిటీ LPతో భోగాపురం హైవే, తగరపువలస హైవే, ఆనందపురం-శొంఠ్యాం హైవే, సబ్బవరం హైవే, కొత్తవలస హైవే, అచ్యుతాపురం హైవే. ఫ్రీ రిజిస్ట్రేషన్. ఫోన్ : 89784 445498 [V- 596931]

■156, 267 squre yards sites for sale near main road sujathanagar Con : 92476 28518, 93944 04776. [V-48]

■ స్మార్ట్‌సిటీ విశాఖలో బొద్దాం నందు టేకు మొక్కలతో కూడిన స్థలాలు అమ్మబడును. ఫ్రీ మెంటెనెన్స్, స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 90639 41668 [V- 3875]

■ విశాఖలో ఉడా ప్లాట్లు హైవేని ఆనుకొని పెందుర్తి, ఆనందపురం, భోగాపురం, పైడిభీమవరం, శ్రీకాకుళం & లంకెలపాలెం దగ్గర స్పాట్ రిజిస్ట్రేషన్/వాయిదాలలో & బ్యాంక్ లోన్‌తో అమ్మకం. శ్రీదివ్య : 99491 29054 [V-29054]

■ ఫ్లాష్... ఫ్లాష్... 2 లక్షలకే 100 గ॥లు. అనకాపల్లికి 7 K.M. గంధవరం వద్ద 33', 25' రోడ్స్‌తో ల్యాండ్ కన్వర్షన్ ప్లాట్స్. * 6 లేన్స్ హైవేకి 3 K.M. కోడూరులో @ 2500 నో బార్గెన్. ✆ 70132 67963 [V- 1035]

■ **Vadlapudi : 267 sq.yds W/F Tirumalanagar** Lay-out (Road Soola) Lowest Price & R.Tallavalasa 1 KM Highway 200 s.y. for sale (Direct Parties Only). ✆ 95429 23234 [V-1005]

■ అమరావతి రాజధానికి 5 కి.మీ. దగ్గరలో 500 గజాలు అమ్మబడును. అమరావతి టు గుంటూరు హైవే ప్రక్కన తుళ్ళూరు, తాటికొండ దగ్గర గృహ నిర్మాణానికి అనువైన ప్లాటు. ✆ 94915 86009 [B-599164]

■ బృందావన్ వ్యాలి **PHASE-1,** L.P. No:73/2015 విజయనగరం మెడికల్ కాలేజ్ దగ్గర 36 ఎకరాలలో ఆధునిక వసతులతో అతి తక్కువ ధరలలో ప్లాట్స్ కలవు. C:9985656368, 8500120861, 7285910047 [S- 615880]

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/–, 8200/– మీ సొంతం. ✆ 95051 83218 [B-358]

■ **350 sq yds north facing plot in** VUDA layout Sontyam on Anandapuram- Anakapalle 6 lane highway near VITAM Engg. college for sale. 9849127975. [WB-20729]

FLAT FOR SALE



■ **3Bed Rooms Flat for sale.** Very less price, fully furniture, Car Parking, East facing, 100% Vastu. ✆ 83095 29410, 94947 31094 [V- 611681]

■ **3BHK 1650 Sft, IInd Floor,** spacious Car Parking available at Tagarapuvalasa. Contact: 72071 02929 [V- 603672]

■ **1055 sft 2 BHK 5th Floor E/F 100%** Vastu, Granaid Flooring, car parking, next to cmr function hall, Venkojipalem highway. No brokers. Ph : 99499 63177 [V-603742]

■ **Ready to Occupy 950 sft. New Delux** 2 B/R FLAT (E/F) Lakshmi Narasimha Theatre back side Bapujinagar, 104 area. 2 wheeler parkg. Ph: 99482 42657, 79893 51031 [V-596927]

■ **750 sft 2 BHK N/F 100% Vasthu** very near to BRTS Road Baaji Junction. Phone : 98859 82935, 92466 66748 [V- 596806]

FLATS FOR SALE
17 LAKHS ONLY,
2 BHK Flats for sale
in Gated community
Near SHEELANAGAR.
Bank Loans Available
94941 66863, 98661 92956

Deluxe Flats for Sale
1850 sft 3 BHK Deluxe Flats
north & south facing at
Sirugudinagar, YENDADA
Petrol bunk. contact :
9848194252, 8309867183
9550255999

■ **2BR/ 3BR Flats Individual** House అమ్మకమునకు కలవు. 100% లోన్ సదుపాయం. Contact: 97036 06588 [V- 603682]

■ **2BHK Flats (1200 Sft each)** construction to start at Jaggu Jn., 100 feet road, Gajuwaka. ✆ 91215 37335 [V- 362]

■ **Ready to occupy 2BHK Deluxe** Flats 985 Sft W/F, 1015Sft N, W/F, 1045 Sft E/F. with intercom, CC Cams, Sh uittle court, OTIS lifts for sale. Nr. : NH-5, Chandrmpalem, Madhurawada. ph : 99590 21055, 99590 21056 [V-341]

■ **1375 sq.ft. 2 BHK, North East** Entrance, SF 2 i Flat for sale. at 'Anand Castle', Bakkannapalem, Madhurawada, cont : 98481 73075, 98665 22885 [V-687]

HOUSE FOR SALE



■ సింహాచలం,SR పురం, లక్ష్మీపురం, పెందుర్తి, కొత్తవలసలో ఇల్లు, ప్లాట్స్, 17 లక్షలు నుండి 1.5 కోట్లు. ఉడా, పంచాయితీ స్థలాలు 2,500/- నుండి 50 వేలు గజం. అమ్మా॥ కొనా॥ 89858 96889, 98852 11918 (లోన్స్ సదుపాయం) [V- 611679]

■ **3 BHK 2600 Sft. Deluxe Duplex** Houses for Sale with Car Parking (VUDA) at Chinamushidiwada, Cont : 98482 15235 / 0891-2558326 [V-596883]

■ పెందుర్తి **LIC** కాలనీలో **W/F** 166 చ॥గ॥లో 30Ft రోడ్‌తో 2B/R డీలక్స్ ఇల్లు అమ్మకంనకు కలదు. రెడీటు ఆక్యుపే. లోన్ సౌకర్యం కలదు. ✆ 99669 90080 [V- 013]

■ సింహాచలం, **SR** పురం, శ్రీ మిత్ర టౌన్‌షిప్‌లో 90 గజాల E/F ఇళ్ళు అమ్మకానికి కలదు. ఫోన్ : 97035 59964, 81213 49873 [V- 3505]

■ 126 గ॥జా॥ ఇండివిడ్యూవల్ **E/F (2B/R)** 2 ఫ్లోర్స్ బిల్డింగ్ పులగానిపాలెం రోడ్డు దుర్గానగర్ గుడి దగ్గర కలదు. పెందుర్తి సాధుమఠం వద్ద 676గ॥ కలదు.సంప్ర:8121562513, 9299998924 [C- 617216]

SITE FOR SALE
400 Sq.Yards
@ Madhurawada
Near Pepsi Company
Vuda Approved,
2nd Line to National Highway
08790644299

TO-LET
Commercial Space for
Office/ Bank/ Shop. Size:
(W) 25' x 70'(L) = 1750 Sft.
NAD Junction, Main Road,
Opp. Margadarsi Chits.
9396891600
7207528770

TO-LET COMMERCIAL
Brand New Building
3 Floors of 1300 Sft each.
Lift available. Suitable for
Office, Guest House or
Hostel. Prime Location
@ JAGADAMBA Jn.,
89787 82255

TO-LET

■ **3 BHK Flat, 2 Halls, 24hrs water,** car parking. D.No.6-127, రవీంద్రనగర్ లాస్ట్‌బస్‌స్టాప్, 5వ వీధి, విశాఖ–40, ✆ 94405 36695, 0891-2531982. [V- 611569]

■ **Commercial space Ground Floor** 4360 sft (2335+2025) for Banks/Offices/ Godown at Yandada. NH-5 Facing Nr. Petrol Bunk. Ph : 92909 51370 [V-596928]

■ **2 Bed Room with All amenities** @ Plot -88, Sec-12, MVP, Ushodaya Jn., for small Vegetation family Employe. ✆ 99492 44504 [V- 5603]

COMPLEX FOR SALE

■ **Commercial Complex for sale** at Kancharapalem Main Road. For details Contact: 98481 99386 [V- 603694]

COMMERCIAL BUILDING FOR SALE

■ **70 Sq.Yrds G+2 Floors** Commercial Complex at NAD Kotha Road Jn., Beside Sarvani Sweets. ✆ 87902 97608, 91601 24665 [V- 596766]

BUILDING FOR RENT/LEASE

■ శ్రీకాకుళం చిన్నబరాటం రోడ్డులో కళానికేతన్ ప్రక్కన G+1, 1000 Sft గల కమర్షియల్ బిల్డింగ్ ఆఫీస్/ షోరూం/షాపులకు అనువైనది. అద్దెకు/లీజుకు ఇవ్వబడును. సెల్: 9642518569, 8328088043 [S - 615825]

LEASE/RENT

■ **360 sq yds indp. Bungalow, 2 stored** building, 2 car parking, fully furnished as per vaastu. Nr. Subba Laxmi Kalyana Mandapam, Rly. New colony. Suitable office cum Residence. ✆ 98661 73879, 89853 67855 [V-3862]

■ స్టీల్‌ప్లాంట్ క్వార్టర్స్ ప్రక్కన దేశపాత్రునిపాలెంలో 6000 Sft N/F & 200 Sft ఖాళీ స్థలం స్కూల్స్/ కాలేజ్‌లు/ హాస్టల్స్/ హాస్పిటల్/ బ్యాంక్స్ కొరకు లీజుకు లేదా అమ్మబడును. ✆ 90326 44145, 77939 87165 [V- 596897]

■ **NAD** జంక్షన్ మెయిన్ రోడ్డు శ్రీ చైతన్య కాలేజీ రోడ్డు **1st** బిల్డింగ్ లో టైల్స్,సీలింగ్, తో షాపు అడ్వాన్స్ లక్ష. అద్దె 8 వేలు అద్దెకు లేదా డబ్బుపై ఇవ్వబడును. సంప్ర: 9866165381 [C-617236]



■ **Required Accountant (Female)** & Tele Marketing. Qlf: any Degree, MBA (Finance). Salary: Negotiable. Please Contact: 91333 08134 [V- 596938]

■ **Biology, Maths, Telugu, Social, Hindi,** English 1st to 10th Class (Female Staff only) Sree Ramlakshman High School, L.B.Colony. ✆ 88972 02494, 81060 87082 [V- 611570]

■ డ్రైవర్స్ కావలెను. బ్యాడ్జ్ కలిగి **OBER**లో పనిచేయటానికి కావలెను. ఆకర్షణీయమైన జీతం. ఫోన్ : 80747 05725/99513 07446 [V- 596808]

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, ఫీల్డ్ మార్కెటింగ్ ఆఫీసర్స్ కావలెను. ఫోన్ : 0891–2514758, 92481 11681, 92481 11689. [V- 603640]

■ కారు డ్రైవర్స్ కావలెను. **UBER, OLA**లలో పనిచేయుటకు అనుభవం కలిగిన, బ్యాడ్జి కలిగిన డ్రైవర్స్ కావలెను. జీతం+ వసతి. ✆ 80740 17511, 83280 03058 [V- 603696]

■ **SVL** బ్యాంక్ లోన్స్‌లో పనిచేయుటకు 7th to 10th చదివిన అమ్మాయిలు/ అబ్బాయిలు కావలెను. Ph: 93911 55588 [V- 603680]

■ మా దగ్గర పర్మినెంట్‌గా పని చేయుటకు బాధ్యతగల బ్యాడ్జి కలిగిన 30 నుండి 40 సం॥ వయసున్న డ్రైవర్ కావలెను. సంప్ర: 85004 91160 [V- 596884]

■ ఎలక్ట్రీషియన్స్ మరియు ప్లంబర్స్ విశాఖపట్నంలో పనిచేయుటకు డైలీ పేమెంట్‌పై కావలెను. Qlf : ITI. సంప్రదించండి : 81216 15914 [V- 596933]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (విశాఖపట్నంలో) ముసలి వారికి సేవ చేయుటకు (M/F) కావలెను. వయస్సు 20–50 సం॥. భోజనం, వసతి, మంచి జీతం. ✆ 99514 81122, 99514 91122 [V- 596902]

■ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్స్‌గా పనిచేయుటకు డిగ్రీ చదివిన అమ్మాయిలు కావలెను. SVL బ్యాంక్ లోన్స్. Ph: 93931 12203 [V- 603681]

■ డ్రైవర్ కావలెను: **HCV** బ్యాడ్జ్ కలిగిన 40 సీట్స్ మహేంద్ర కాలేజి బస్సుకు ఉ॥ 7.30 – సా॥ 5.30 వరకు. జీతం 8,000/–. పెందుర్తి ప్రాంతం వారికి ప్రాధాన్యత. ✆ 86391 82489 [V- 5605]

WANTED
ఆటోమొబైల్ ఎలక్ట్రీషియన్, సెల్ఫ్
మోటర్స్ డైనమస్, 4 -వీలర్స్ మెకానిక్
& హెల్పర్స్ కావలెను. అనుభవం
ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
0891-2700077
95531 11171

WANTED
SUPERVISOR
For Multistory Constructed
Apartment Located at Gajuwaka
with Min. 10 Yrs Exp. Can Apply
info@coastalcorp.co.in
Cont: 9963335554

BUSINESS OFFER + JOBS
నిరుద్యోగులు, ఉద్యోగులు,
గృహిణులు, చిరువ్యాపారులు
మీ పనులకు ఆటంకం లేకుండా
ప్రతినెలా ₹ 25,000లు
సంపాదించాలనుకునే
ప్రతి ఒక్కరికి గొప్ప అవకాశం.
81434 27717

WANTED
Male Hostel Warden and
Office Boy for college in
Visakhapatnam
Food and Accomodation
will be provided
72889 33555

■ ఎక్స్‌-రే క్లీనిక్‌లో పనిచేయుటకు **Female/** Male అసిస్టెంట్స్ కావలెను. కె.జి.హెచ్, ద్వారకానగర్ దగ్గర వారికి ప్రాధాన్యత. ✆ 93916 82574, 93967 78085 [V- 056]

■ కొత్తగా ప్రారంభించబడిన బ్యూటిపార్లర్ నందు పనిచేయుటకు అనుభవం గల బ్యూటీషన్ కావలెను. సంప్ర : రామాటాకీస్ జంక్షన్ ఫోన్ : 89853 08085/79975 78678 [V - 1456]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ కొరకు అనుభవం కల్గిన టెలీకాలర్స్ మరియు సేల్స్ కో–ఆర్డినేటర్ కావలెను. ఫిక్స్‌డ్ జీతం + ఇన్సెంటివ్స్. ఫోన్ : 96667 22233 [V - 689]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040–66207272 [H-693227]

■ రిజిస్ట్రేషన్ గుర్తింపు పొందిన సంస్థ నందు రికార్డ్ వర్క్ చేయుటకు అభ్యర్థులు కావలెను. జీతం : 9000/– సంప్ర : 78934 96089. [P-856313]

■ నెలకి 20 వేల జీతంతో బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్‌గా జిల్లాల వారీగా చేయగోరు వారు వివరములకు సంప్ర॥ ఫోన్:7396713998 [HA-693929]

■ **UPVC** విండోస్ & డోర్స్ తయారు చేయుటకు టెక్నీషియన్స్ తూర్పు గోదావరి జిల్లాలో పనిచేయుటకు కావలెను. సంప్ర: 7207255599, 9677483419. [H-691402]

WANTED
TDR
Direct Parties Only
9246622982

WANTED
Part Time/ Full
Time income
opportunity
85559 48419
73963 34486
98855 88474

WANTED TUTION TEACHER
Wanted qualified
English Medium Tution
Teacher for all subjects
of CBSE Class VIII, V
Near Madhavadhara area
81215 61669

ఉద్యోగ అవకాశాలు



■ వైజాగ్ సిటీలో గల మా ఆఫీస్‌లో పర్మినెంటుగా వర్క్ చేయుటకు యువకులు కావలెను. Qlf: 10th, ఇంటర్, డిగ్రీ. Age: 30 సం॥లోపు. సాలరి + బస్‌పాస్ + ఫ్రీ రూం కలదు. ✆ 70935 59029 [V- 5601]



గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి Weekend
విశాఖ సిటీ
SUNDAY
20 August 2017

ఒత్తిడి తట్టుకోలేక ఉద్యోగం మానేశా

నా పేరు శేషుబాబు (పేరు మార్చాం). ప్రయివేటు బ్యాంకులో రికవరీ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశాను. రెండు నెలల పాటు 30 బకెట్‌లో ఉన్న సమయంలో నాకు అప్పగించిన బకాయిల వసూళ్లు చేసుకునేవాడిని. లైఫ్ ఆనందంగా గడిచిపోయింది. అయితే మా టీమ్‌లీడర్ కొత్తగా వచ్చారు. అప్పటి నుంచి ఒత్తిడి ప్రారంభమైంది. మాకు అప్పజెప్పిన కస్టమర్ల లిస్టును పక్కన పెట్టి.. తన లిస్ట్‌పైనే దృష్టిపెట్టాలని వేధించేవాడు. అందులో ఒక్క ఇన్సెంటివ్ కూడా వచ్చేది కాదు. దీంతో ఇల్లు గడవడం కూడా కష్టమయ్యేది. ఒత్తిడి కారణంగా అనారోగ్యానికి గురయ్యాను. ఇక భరించలేక ఉద్యోగం మానేసి, ఓ ఆటోమొబైల్ షోరూంలో స్టోర్ ఇన్‌ఛార్జిగా పని చేసుకుంటున్నాను.

టార్గెట్ ఏజెం



ఒక్కొక్కరికీ అరకోటికిపైగానే టార్గెట్

వసూళ్లు బట్టి ఇన్సెంటివ్స్

నెలంతా కష్టపడితే రూ.పదివేలే జీతం

ఇల్లు కదలని టీం లీడర్లు



ఒత్తిళ్లతో చిత్తవుతున్న ఉద్యోగులు

రుణాల రికవరీ ఎగ్జిక్యూటివ్స్‌లో పెరుగుతున్న మానసిక ఆందోళన

ఫోన్ లిఫ్ట్ చేయకపోతే తిట్ల పురాణం

బాధ్యత అంతా రికవరీ ఏజెంట్లపైనే..

తారాస్థాయిలో వేధింపులు

నగరంలో 80 శాతం ఎగ్జిక్యూటివ్‌లది ఇదే పరిస్థితి

ఫోన్లలో వేధింపులు

భారతీయ రిజర్వ్ బ్యాంక్ నిబంధనల ప్రకారం రుణాలు తీసుకున్న వారి వద్ద నుంచి వసూళ్లకు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7 గంటల మధ్యలోనే ఫోన్‌లో కానీ, నేరుగా కానీ సంప్రదించాలి. కానీ.. టీమ్ లీడర్లకు ఈ విషయం తెలిసినా.. ఎగ్జిక్యూటివ్స్‌ను ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకూ కస్టమర్లకు ఫోన్ చెయ్యాలంటూ తీవ్ర ఒత్తిడి తీసుకొస్తుంటారు. ఒకవేళ చెయ్యని పక్షంలో ఫోన్‌లోనే తిట్ల పురాణం ప్రారంభిస్తారు. ఒక్కోసారి ట్రాఫిక్‌లో ఉన్నప్పుడు ఫోన్ లిఫ్ట్ చెయ్యకపోయినా.. తిట్లదండకం అందుకుంటారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని వల్లే బ్యాంకు లోన్స్ రికవరీ ఎగ్జిక్యూటివ్స్‌కు మానసిక ఆందోళన ఎక్కువగా పెరుగుతుంది.

వ్యాధుల బారిన

మానసిక కుంగుబాటు, ఏ క్షణాన ఎవ్వరు ఫోన్ చేస్తారో అనే భయాందోళనల కారణంగా ఎగ్జిక్యూటివ్స్ నిత్యం అసహనానికి గురవుతుంటారు. ఫలితంగా అధిక రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులు సంక్రమిస్తున్నాయి. ఒక్కోసారి ఒత్తిడి తట్టుకోలేని స్థితికి చేరుకుంటారు. దాని ఫలితమే ఇటీవల ఆశీల్ మెట్ట జంక్షన్ వద్ద ఓ ప్రైవేట్ బ్యాంకు ఉద్యోగి చేసిన హడావిడి.

కావాల్సిన వారికే ఇన్సెంటివ్స్

టీం లీడర్ల రూపంలో ఒకరకమైన ఒత్తిడి ఉంటే.. మేనేజర్లు ఉద్యోగులను పూర్తి మానసిక సంఘర్షణకు గురి చేసేలా వ్యవహరిస్తున్నారు. ఉద్యోగులకు ఇన్సెంటివ్స్ ఇచ్చేది మేనేజర్లే. చాలా మంది ఇందులో వివక్ష చూపిస్తుంటారని ఉద్యోగులు చెబుతున్నారు. తాము ఎంత కష్టపడినా వారికి నచ్చిన వారికే మా ఇన్సెంటివ్స్ ఇచ్చేస్తున్నారని కొంతమంది ఉద్యోగులు వాపోతున్నారు. ఇదేమని అడిగితే మా చేతిలో ఏమీ ఉండదని తప్పించుకుంటున్నారని వ్యాఖ్యానించారు. నచ్చిన వారి అకౌంట్‌లో ఇన్సెంటివ్స్ ఇచ్చి వారి దగ్గరి నుంచి పర్సంటేజీలు తీసుకుంటారు. ఇలా నగరంలో దాదాపు 70 శాతం మంది మేనేజర్లు ఇదే తరహాలో వ్యవహరిస్తున్నారని ఎగ్జిక్యూటివ్స్ చెబుతుండటం గమనార్హం.







బ్యాంకు పనుల కంటే వారికోసమే ఎక్కువ సమయం

నా పేరు నాగేంద్ర కుమార్ (పేరుమార్చాం). నేను పని చేస్తున్న బ్యాంకులో రికవరీ మేనేజర్, టీం లీడర్లు తమ సొంత వ్యవహారాలపైనే ఎక్కువ దృష్టిసారించాలని ఒత్తిడి తీసుకొచ్చేవారు. బకాయిలు వసూలు చేస్తే.. మాకు ఇన్సెంటివ్స్ వస్తాయి. బ్యాంకుకూ నష్టం తగ్గుతుంది. కానీ వీరు మాత్రం అలా వ్యవహరించడం లేదు. పై అధికారులకు ఫిర్యాదు చెయ్యాలని ఎగ్జిక్యూటివ్స్ భావిస్తున్నా మా ఉద్యోగం పరిస్థితి గురించి ఆలోచించి ఒత్తిడి ఉన్నా.. విధిలేని పరిస్థితుల్లో పని చేస్తున్నాం.



రేసుగుర్రం సినిమా...
సక్రమంగా నిర్వర్తిం...
అతనికి అవకాశం ...

అపరిచితుడు చిత్రం...
నలిగిపోయి ఫ్రస్ట్రేష...
శిక్షలు విధిస్తూ తన ...

లో.. బ్రహ్మానందం పోలీస్ ఆఫీసర్. అతని ఉద్యోగాన్ని పై అధికారులు
చకుండా బంధనాలు వేసేస్తారు. దీంతో ఫ్రస్ట్రేషన్ పెరిగిపోయి
చ్చినప్పుడు రౌడీలను పిట్టల్ని కాల్చినట్లు కాల్చేస్తుంటాడు. ఇదో రకం ఒత్తిడి

లో.. విక్రమ్.. రాముగా నటించాడు. ఆ పాత్రలో ప్రేమ, అవినీతి మధ్య
కులోనై రెండు అవతారాల్లో కనిపిస్తూ అవినీతి చేసే వాళ్లకు చిత్ర విచిత్ర
ఫ్రస్ట్రేషన్ తీర్చుకుంటాడు. ఇదో రకం శాడిజం.

పని ఏదైనా ఒత్తిడి ఒక్కటే. ముఖ్యంగా బ్యాంకు రుణాల వసూలు చేసే ఎగ్జిక్యూటివ్‌ల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. దీనికి ఓ ఉదాహరణ ఉంది. ఇటీవలే ఓ ప్రయివేటు బ్యాంకులో ఉద్యోగిగా పనిచేస్తున్న ఓ వ్యక్తి ఎప్పటి లాగానే విధులకు ఇంటి నుంచి బయలుదేరాడు. ఆశీల్‌మెట్ జంక్షన్ సిగ్నల్ వద్ద రెడ్ సిగ్నల్ పడింది. ఇంతలో ఎక్కడి నుంచి ఫోన్ వచ్చిందో.. కాసేపు బాగానే మాట్లాడిన ఆ ఉద్యోగి.. ఒక్కసారిగా ఫ్రస్ట్రేషన్‌కు గురయ్యాడు. ఏం చేస్తున్నాడో తెలీని పరిస్థితిలోకి వెళ్లిపోయి ఆత్మహత్య చేసుకుంటానంటూ రోడ్డుపైకి రావడంతో ఒక్కసారిగా అంతా బిత్తరపోయారు. స్థానికులంతా ఆ వ్యక్తిని సముదాయించారు. ఆ ఉద్యోగి మామూలు స్థితికి తీసుకురావడానికి దాదాపు గంట సేపు పట్టింది. - విశాఖ సిటీ


ఉన్నతాధికారి ఒత్తిడితో ఆత్మహత్య చేసుకుంటానంటూ రోడ్డుపై ఉద్యోగి ఆందోళన (ఫైల్)


ఇటీవల నడి రోడ్డుపై బైక్ పడేసిన అసహనం వ్యక్తం చేసిన బ్యాంకు ఉద్యోగి


ప్రముఖ బ్యాంకు. అందులో ఉద్యోగం. ఏముంది.. నెలలో 10 రోజులు బాగా కష్టపడి రుణాలు రికవరీ చేసుకుంటే చాలు. జీతంతో పాటు వేలకు వేలు ఇన్సెంటివ్స్ వస్తా

అదో వైకుంఠపాళి...

యనే ఉద్దేశంతో.. బ్యాంక్ లోన్ ఎగ్జిక్యూటివ్స్‌గా చాలా మంది జాయిన్ అవుతుంటారు. అందులోకి వెళ్లాకే వారికి తెలుస్తోంది. అదో వైకుంఠపాళి అని.. అందులో నిచ్చెనలు తక్కువ.. పాములే ఎక్కువ అని. ఒక నిచ్చెన ఎక్కి పైకెళ్లామన్న సంతోషాన్ని సెలబ్రేట్ చేసుకునేలోపే ఫ్రస్ట్రేషన్ అనే పాము నోట్లో పడి మానసిక వేదనకు గురయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

రుణ వసూళ్ల తీరిది..

ఏదైనా ఒక బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ లోన్ రికవరీ చెయ్యాలంటే టీం ఉంటుంది. ఈ టీమ్‌కి మేనేజర్ హెడ్‌గా ఉంటారు. ఆ తర్వాత టీం లీడర్లు, వారి కింద ఎగ్జిక్యూటివ్స్ ఉంటారు. టీం లీడర్లు పెద్ద మొత్తంలో రుణాలు తీసుకున్న వారిని డీల్ చేస్తారు. ఎగ్జిక్యూటివ్‌లు మిగిలిన వారి వద్ద నుంచి వసూలు చెయ్యాలి. 30 బకెట్స్ అంటే.. ఒక నెల వాయిదా కట్టని వారి జాబితా, 60 బకెట్స్ అంటే రెండు నెలల వాయిదాలు పెండింగ్‌లో ఉన్న వారి లిస్ట్, 90 బకెట్స్ అంటే.. మూడు నెలలు.. ఇలా 190 బకెట్స్ వరకూ విభజించి ఉంటారు. సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లకు 120,160 బకెట్స్.. జూనియర్లకు 30,60 టీమ్ లీడర్లు 160,190 బకెట్స్ వసూళ్లకు వెళ్తారు. రుణాలు బకాయిలున్న వారి చిరునామా, ఫోన్ నంబర్లు జాబితాను ప్రతి నెలా ఒకటో తేదీకి ఎగ్జిక్యూటివ్స్‌కు అందిస్తారు. వారు ముందుగా ఫోన్‌లలో సంప్రదించి, రెస్పాన్స్ రాక పోతే.. నేరుగా వెళ్లాలి. ఇలా.. బకాయిదారుల వెంటపడి వసూళ్లు చెయ్యాలి.



రూ.25 లక్షల నుంచి రూ.కోట్ల వరకూ టార్గెట్లు

ఒక్కో ఎగ్జిక్యూటివ్‌కు కనీసం 50 ఖాతాలు ఇస్తారు. రూ.25 లక్షల నుంచి కోటి రూపాయలకు పైగా టార్గెట్లు ఉంటాయి. ఒక్కో ఎగ్జిక్యూటివ్‌కు కనీస జీతం రూ.10 వేలు ఉంటుంది. ఆ తర్వాత వసూళ్ల బట్టి ఇన్సెంటివ్స్ ఉంటాయి. ఆ నెలలో వసూళ్లు కాకపోతే రూ.10 వేలతోనే సరిపుచ్చుకోవాల్సి వస్తుంది. బకాయిదారుల వద్దకు నెలంతా తిరిగితే పెట్రోలు, బస్సు ఛార్జీలు గుదిబండలా అయినా ఒక్క రూపాయి చెల్లించరు. దీంతో మిగిలిన డబ్బు తోనే ఇల్లు గడపాల్సిన పరిస్థితి. చేసిన ప్రతి కాల్ రికార్డు చెయ్యాల్సిన అవసరం ఉంటుంది. ఆ వివరాల్ని టీం లీడర్, మేనేజర్‌కు వెల్లడించాలి.

టీమ్ లీడర్లే.. శత్రువులు..?

మా టీమ్‌లీడర్ ఇల్లు కదలడు. ఆయన టార్గెట్లను మాకే అప్పగిస్తాడు. చెయ్యకపోతే బూతులు తిడుతుంటాడు. ఒక్కోసారి ఆ మాటలు వింటే నరకం కనిపిస్తుంది. కానీ కుటుంబం కోసం భరిస్తున్నాం.. ఇదీ డైమండ్ పార్క్‌లో దిగాలుగా కూర్చున్న ఓ ఎగ్జిక్యూటివ్‌ని కదిలిస్తే కన్నీటి వేదన. దాదాపు నగరంలోని 80 శాతం ఎగ్జిక్యూటివ్‌లది ఇదే పరిస్థితి. వారి టార్గెట్స్‌ను కూడా టీం లీడర్లు వీరికే అప్పజెప్పడం.. ముందు వాటిపైనా దృష్టిసారించాలని హుంకరింపుతో ఆదేశించడంతో.. ఎగ్జిక్యూటివ్స్‌పై తీవ్ర ఒత్తిడి పెరిగిపోతోంది. పోనీ వారు చెప్పిన బకాయిలను వసూలు చేసుకొని వచ్చినా ఒక్క పైసా కూడా ఇవ్వరు. ఇది మరింత కుంగ దీస్తోంది. ఉదయం ఇంటి దగ్గర నుంచి బయలుదేరినప్పటి నుంచి వందల సార్లు ఫోన్లు చేసి ఒత్తిడి పెంచుతుంటారు. దీంతో మానసిక కుంగుబాటుకు గురవుతుంటారు.





నెలకు ఐదారుగురు వస్తుంటారు



రికవరీ ఎగ్జిక్యూటివ్స్ తీవ్ర ఒత్తిడికి గురవుతుంటారు. నెలకు నా వద్దకు ఇలాంటి పరిస్థితులకు లోనైనవారు ఐదారుగురు వస్తుంటారు. పర్మినెంట్ జాబ్ కాకపోవడం, తక్కువ జీతం, ఇన్సెంటివ్స్‌పై ఆధారపడే జీవితాలు వీరివి. ఉదయం నుంచి రాత్రి వరకూ తిరిగినా.. ఒక్కోసారి ఒక్క ఇన్‌స్టాల్‌మెంట్ కూడా వసూలు చెయ్యలేరు. ఆ పరిస్థితుల్లో టీం లీడర్లు ఫోన్ రాగానే ఒత్తిడికి లోనవుతుంటారు. కొంతమంది కష్టమర్లు ఇంటికి వస్తే ఇస్తామని చెప్పి నాలుగైదు సార్లు తిప్పుతుంటారు. కానీ ఇవ్వకపోవడం. రాత్రి వరకూ వెయిట్ చేయించి ఇన్‌స్టాల్ మెంట్ కట్టకపోవడం వల్ల ఇబ్బందులు పడుతుంటారు. పిల్లల చదువులకు ఫీజుల భారం పడుతుంటుంది. ఆ సమయంలో చేతిలో డబ్బులులేక బాధలు పడుతుంటారు. కుటుంబాలకు ఎక్కువ శాతం దూరంగా ఉండటం, ఎక్కువ గంటలు ప్రయాణాలు చెయ్యడం వల్ల వీరిలో మానసిక ఆందోళన పెరుగుతుంటుంది. కొన్ని సందర్భాల్లో మద్యం, పొగతాగడం వంటి చెడు అలవాట్లకు బానిసల్లా మారిపోతున్నారు. ఉద్యోగ భరోసా ఉండకపోవడమూ ఓ కారణమనే చెప్పవచ్చు.

- ప్రొఫెసర్ ఎంవీఆర్ రాజు, మానసిక వైద్య నిపుణుడు

విశాఖ సిటీ | ఆదివారం | ఆగస్టు | 20 | 2017 సాక్షి

నా పేరు దోమ...

ఇదీ నా చిరునామా



నేడు దోమల దినోత్సవం

గాజువాక

హాయ్..

నేనెవరో మీకు పరిచయం అవసరం లేదుగా. అదే మిటీ కొత్తగా చూస్తారు.. నేను దోమను. నా చిరునామా తెలుసుగా మీ ఇల్లే.. ఇల్లు మాత్రమే కాదండోయ్.. మీ వాకిలి, వాహనం, ఆఫీసు, రెస్టురూమ్ అన్నీ నా ఆవాసాలే. అంతేనా మీరు ఆరుబయట ఉంటే మీ చుట్టూ ఉంటా. నిద్రపోతున్నప్పుడు మీ పక్కనే ఉంటా. ఇప్పుడు ఇదం తా ఎందుకు చెబుతున్నాననుకుంటున్నారా.. ఈ రోజు నా దినోత్సవం. అంటే ప్రపంచ దోమల దినోత్సవం. అందరూ బర్త్ డేలు, మ్యారేజ్ డేలు, ఇంకా ఏవేవో డేలంటూ వేడుకలు చేసుకుంటారు కదా. అందుకని మీ శాస్త్రవేత్తలు నాకు కూడా ఈ రోజు కేటాయించారన్న మాట. మలేరియా సోకడానికి మేమే కారణమని నిర్ధారించి మొట్టమొదటిసారిగా 1897లో ఆగస్టు 20న దోమల దినోత్సవంగా గుర్తించారు. ప్రపంచం నుంచి నన్ను తరిమేయాలని, మా జాతిని నాశనం చేయాలని ఈ రోజు నుంచి కంకణం కట్టుకుందామంటూ మీ రకరకాల దినోత్సవాల మాదిరిగానే నాకు కూడా ఒక రోజు కేటాయించారు. మమ్మల్ని అంతమొందించేదెలా అనేది అందరికీ అవగాహన కల్పించాలని పాపం వారి ఆశ..ఇది నాకూ ఆనందమే.. ఎందుకంటారా ఏదోలా నాకూ ఓ రోజు ఉంది కదా సెలబ్రేషన్‌కు. మరో సంగతేమంటే మీరు నన్ను నాశనం చేయలేకపోతున్నారు కదా. అందుకన్నమాట. మీ ప్రయత్నాలేమీ ఫలించట్లేదు కనుక నేను మీ రక్తంతో పండగ చేసుకుంటానన్న మాట. అసలు మా ఎదుగుదల ఎంత వేగంగా ఉందో, ప్రభావం ఎంత తీవ్రంగా ఉందో మీకు తెలుసా. ప్రపంచమంతటి సంగతి మీకెందుకు గానీ, గ్రేటర్ విశాఖలో నా ప్రభావం ఎలా ఉందో చెబుతాను వినండి.



కేసుల లెక్క చూసుకోండి..

మా దోమల జాతివల్ల జీవీఎంసీ పరిధిలో ఈ ఏడాది డెంగ్యూ కేసులు ఎన్ని వెలుగు చూశాయో మీకు తెలుసా 46. మొన్నామధ్య మీ వైద్యాధికారులే ఈ లెక్కలు చెప్పారు. ఇక గాజువాక పీహెచ్‌సీ పరిధిలో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు గోపాలరెడ్డినగర్, స్వతంత్రనగర్, అజీమాబాద్, ఇందిరా కాలనీ, నాతయ్యపాలెం, పాతగాజువాక, భానోజీతోటల్లో ఏడు డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. అంతకు ముందు యారాడ గ్రామంలో కూడా ఒకర్ని డెంగ్యూకి గురి చేశాం. జ్వరాల సీజన్ ఇంకా మొదలు కాకముందే 282 మలేరియా కేసులు నమోదయ్యాయి. గాజువాక ప్రాంతంలోని పీహెచ్‌సీలలో 11 మలేరియా కేసులను మీ వైద్యాధికారులు నమోదు చేశారు తెలుసా. కిందటేడాది ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో మూడు పీహెచ్‌సీల పరిధిలోను 183 మలేరియ కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది విశాఖలో చికున్‌గున్యా కేసులు 38 నమోదయ్యాయి. ఇప్పుడు జ్వరాల సీజన్ మొదలు కాబోతుంది. మా ప్రభావాన్ని ఆపగలరా మీరు..!



మీ ఖర్చు ముందు వారిదెంత?




మమ్మల్ని నివారించడానికి మీరు పెట్టే ఖర్చు చూస్తుంటే జాలేస్తోంది నాకు. అధికారులేమో నామమాత్రంగా చర్యలు తీసుకుని చేతులు దులుపేసుకొంటుంటే మీరు మాత్రం లక్షలకు లక్షలు పోస్తున్నారు. జీవీఎంసీ పరిధిలో జనాభా 18.81 లక్షల మంది ఉన్నారు. మమ్మల్ని ఇళ్ల నుంచి తరిమేందుకు లిక్విడ్‌లు, కాయిల్‌ కొనుగోలంటూ కోట్లలో ఖర్చు పెడుతున్నారు. ఒక్క గాజువాక జోన్‌లోనే లక్షా 8వేల కుటుంబాలుంటే వారు రూ.52 లక్షలకు పైగా ఖర్చు పెడుతున్నారని తేలింది. మీరు పెట్టే ఖర్చులో జీవీఎంసీ సగం నిధులు కూడా ఖర్చు చేయడంలేదని మీకు తెలుసా. ప్రజారోగ్యం కోసం పని చేసే సిబ్బంది, అధికారుల సంక్షేమం, పనిముట్లు తదితర అంశాల పేరుతో నెలకు రూ.25 లక్షల వరకు ఖర్చు పెట్టి చేతులు దులుపేసుకొంటున్నారు తప్ప కనీసం ఫాగింగ్ చేపట్టిన దాఖలాలు ఎప్పుడైనా కనిపించాయా మీకు చెప్పండి.

నన్ను తరమాలంటే ఓ సలహా ఇవ్వనా..



మీ నెత్తురు తాగిన విశ్వాసంతో చిన్న సలహా ఇస్తున్నాను. మీకు చేతనైతే అది పాటించి నన్ను తరిమేయడానికి ప్రయత్నం చేయండి. మీరు గెలుస్తారో, నేను గెలుస్తానో చూద్దాం.

- మీ ఇళ్లలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోండి.
- పాత టైర్లు, ఖాళీ కొబ్బరి బొండాలు లేకుండా చూడండి.
- కుండీల్లో కూడా నీరు నిల్వ లేకుండా చూడండి. వాటిలో చేరే నీటివల్ల మా మలేరియా దోమలు, లార్వాలు ఉత్పన్నమై మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి రోగాలు మిమ్మల్ని చుట్టుముట్టేస్తాయి.
- నీటి వాడకంలో వారానికి ఒకసారి డ్రైడే పాటించండి. ఇంట్లో నీటి నిల్వకు అవకాశం ఉన్నవాటిని ఆరోజు శుభ్రంగా కడిగేసి బోర్లించుకోండి.



పదవి భార్యదైనా.. పెత్తనం భర్తదే

కేంద్ర మంత్రి సుజనాచౌదరి వ్యాఖ్య • గర్ల్స్ ఇన్‌టెక్ కరికులమ్ ఆవిష్కరణ



హ్యాకథాన్‌కి హాజరైన ఇంజినీరింగ్ విద్యార్థినులు



గర్ల్స్ ఇన్ టెక్నాలజీ కరికులమ్ విడుదల చేస్తున్న కేంద్ర మంత్రి సుజనాచౌదరి, ఎంపీలు హరిబాబు, ముత్తంశెట్టి, ఎమ్మెల్యే వాసుపల్లి, జీఐటీ చైర్‌పర్సన్ శ్రీదివ్య

విశాఖ సిటీ:

ప్రస్తుత రాజకీయాలపై సరైన అవగాహన లేకపోవడం వల్ల పదవులు భార్యలకు ఉన్నప్పటికీ.. భర్తలే అక్కడ పెత్తనం చలాయిస్తున్నారని కేంద్ర మంత్రి సుజనా చౌదరి వ్యాఖ్యానించారు. గర్ల్స్ ఇన్‌టెక్ ఫౌండేషన్, యూఎస్ కాన్సులేట్ జనరల్ ఆధ్వర్యంలో నగరంలోని ఓ హోటల్‌లో 'స్మార్ట్‌సిటీలో మహిళా హ్యాకథాన్' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థల్లో పిల్లల్ని తరగతి గదిలో బంధించేటట్లుగా బట్టీ విధానం సాగుతుందనీ, ఈ తరహా విద్యా విధానంలో మార్పు రావాలన్నారు. గతేడాది ఐఐటీలో బాలికలు కేవలం 8 శాతం, ఎన్ఐటీలో 13 శాతం మాత్రమే చేరడం శోచనీయమన్నారు. ఆడపిల్లల చదువులపై పెట్టుబడి పెట్టేందుకు తల్లిదండ్రులు వ్యతిరేకత చూపించే ధోరణి మారాలని సూచించారు. మహిళలకు సరైన విద్య, సామర్థ్య నిర్వహణ, ప్రోత్సాహం అందిస్తే రాజకీయాల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. ప్రస్తుత పరిస్థితులు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహకరంగా ఉన్నాయని, దీనికి ఒక విజన్, కార్యచరణ రూపొందించుకుంటే భవిష్యత్తు బావుంటుందని సూచించారు.

మహిళలకు అవకాశం కల్పించేందుకే హ్యాకథాన్

గర్ల్స్ ఇన్‌టెక్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ శ్రీదివ్య మాట్లాడుతూ స్మార్ట్‌సిటీగా రూపాంతరం చెందుతున్న విశాఖలో మహిళలకు సరైన అవకాశాలు కల్పించేందుకే ఈ హ్యాకథాన్ ప్రారంభించామన్నారు. మహిళాసాధికారతతోనే దేశ భవిష్యత్తు సాధ్యమవుతుందని విశ్వసించి ఈ గర్ల్స్ ఇన్ టెక్ ప్రారంభించానని తెలిపారు. ఈ సందర్భంగా గర్ల్స్ ఇన్‌టెక్‌కు చెందిన కరికులమ్‌తో పాటు రెండు పుస్తకాలను మంత్రి సుజనా చౌదరి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీలు కంభంపాటి హరిబాబు, అవంతి శ్రీనివాస్, యూఎస్ కాన్సొలేట్ గాబ్రియల్, ఏఐసీటీఈ డైరెక్టర్ మన్‌ప్రీత్ సింగ్ మన్నా, దక్షిణాసియా యూఎస్ ఎంబసీ మెహనాజ్ అన్సారీ, ఏయూ వీసీ జి.నాగేశ్వరరావు, ధర్మపద సీఈవో రాజశేఖర్, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి ఇంజినీరింగ్ విద్యార్థినులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

ఆ వైద్యులు అల్లోపతి వైద్యం చేయరాదు

ఏపీ మెడికల్ కౌన్సిల్ హెచ్చరిక

పాతపోస్టాఫీసు : ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రులు, నర్సింగ్ హోంలలో ఆయుర్వేదం, యునాని, హోమియోపతి వైద్యులు ఆధునిక అల్లోపతి వైద్యం చేయరాదని ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. అటువంటి వారిని సస్పెండ్ చేసే అధికారం ఏపీ మెడికల్ కౌన్సిల్‌కు ఉందని పేర్కొన్నారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్, రాష్ట్రం విడిపోక ముందు హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ప్రైవేట్ ఆస్పత్రిలో పని చేసిన డాక్టర్ గోలి వెంకటేశ్వరరావు (ఆయుర్వేదం)ను ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నుంచి తొలగించామని, దీనిపై ఆయన హైకోర్టుకు పిటిషన్ దాఖలు చేసుకున్నారని తెలిపారు. పూర్వపరాలు పరిశీలించిన హైకోర్టు మెడికల్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయం సరైనదేనని సమర్థించారని పేర్కొన్నారు. కేవలం పూర్తి స్థాయిలో రిజిస్టర్డ్ ఆధునిక అల్లోపతి వైద్యులు మాత్రమే ఆస్పత్రులలో పూర్తి స్థాయి వైద్యులుగా కొనసాగుతూ అవసరమైన వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు.

'మల్టీ లెవల్'కు తొలి అడుగు

- పార్కింగ్ కష్టాలపై దృష్టిసారించిన వుడా
- కన్సల్టెన్సీలతో అధికారుల సమావేశం
- వుడా కార్యాలయం ఎదురుగా తొలి భవనం
- చిల్డ్రన్ థియేటర్ వద్ద పజిల్ మోడల్

నగరంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు యంత్రాంగం దృష్టి సారించింది. బహుళ అంతస్థుల పార్కింగ్ నిర్మాణానికి వుడా తొలి అడుగు వేసింది. నగరంలో మూడు చోట్ల నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. తొలి విడతలో సిరిపురం వద్ద నిర్మించేందుకు కన్సెల్టెన్సీలు ముందుకు వచ్చాయి. దీంతో పాటు వుడా చిల్డ్రన్ థియేటర్, గురజాడ కళాక్షేత్రం మధ్యలో మరో 150 కార్లు నిలిపేందుకు ఓ పార్కింగ్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు.



బహుళ అంతస్తుల పార్కింగ్ భవనం నిర్మించేది ఇక్కడే

విశాఖ సిటీ : మహానగరంలో వెంటాడుతున్న పార్కింగ్ ఇబ్బందుల నుంచి నగరవాసుల్ని ఒడ్డున పడేసేందుకు విశాఖ నగరాభివృద్ధి ముందడుగు వేసింది. మూడు ప్రాంతాల్లో అత్యాధునిక బహుళ అంతస్తుల పార్కింగ్ భవనాలు నిర్మించేందుకు సమాయత్తమైంది. తొలి విడత వుడా కార్యాలయం ఎదుట ఉన్న ఖాళీ స్థలంలో పార్కింగ్ భవనం నిర్మించనుంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే 10 సంస్థలు ముందుకు వచ్చాయి. వీటిలో అనుభవం ఉన్న మూడు సంస్థలతో వుడా వీసీ బసంత్‌కుమార్, జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, వుడా సెక్రటరీ శ్రీనివాస్, వుడా చీఫ్ అర్బన్ ప్లానర్ భవానీశంకర్ సమావేశమయ్యారు. నగరానికి చెందిన వీబీఎస్ ఇంజినీరింగ్ సంస్థ ప్రతినిధి వేణు గోపాల్‌నాయుడు కొరియాకు చెందిన హ్యాన్ కుక్ అనే కంపెనీ భాగస్వామ్యంతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనితో పాటు న్యూఢిల్లీకి చెందిన ఆర్చ్ అండ్ డిజైన్ సంస్థ, గోవాకు చెందిన ఎఫెక్టివ్ ఆర్కిటెక్చరల్ కన్సల్టెన్సీ, ప్యారీ పార్కింగ్ సంయుక్త భాగస్వామ్యంగా కలిసి వచ్చాయి. అహ్మదాబాద్‌కు చెందిన ఎస్ఏఐ సంస్థ ప్రతినిధులు తమ ప్రణాళికలు వివరించారు.



మల్టీ లెవల్ పార్కింగ్ పై కన్సల్టెంట్లతో సమావేశం నిర్వహిస్తున్న వుడా వీసీ, కలెక్టర్ , జీవీఎంసీ కమిషనర్

పీపీపీ భాగస్వామ్యంలో

మూడు ప్రాజెక్టులనూ విభిన్న మోడళ్లలో నిర్మించాలని వుడా యోచిస్తోంది. వచ్చిన సంస్థలు ప్రతిపాదించిన డిజైన్ల ప్రకారం ప్రాజెక్టు నిర్మించాలనే యోచనలో ఉంది. తొలి ప్రాజెక్టును వుడా కార్యాలయం ఎదుట ఉన్న ఖాళీ స్థలంలో నిర్మించనున్నారు. 6,540 చదరపు గజాల విస్తీర్ణం ఉన్న ఈ స్థలంలో జీప్లస్5, నుంచి జీప్లస్ 8 వరకూ ఏది అనువైతే దాన్ని నిర్మించాలని భావిస్తున్నారు. కింద అంతస్తులు పార్కింగ్‌కు కేటాయించి పైన అంతస్తుల్ని వాణిజ్య సంస్థలకు ఇవ్వాలని నిర్ణయించారు. పై అంతస్తులో సాగర తీరాన్ని ఆస్వాదిస్తూ ఎంజాయ్ చేసేలా రెస్టారెంట్, టెర్రస్ గార్డెన్ నిర్మించాలని భావిస్తున్నారు. పీపీపీ భాగస్వామ్యంలో దీన్ని నిర్మించాలని నిర్ణయించారు. ఈ నిర్మాణానికి స్మార్ట్‌సిటీ నిధులు కూడా కేటాయించాలనే యోచనలో ఉన్నారు.

చిల్డ్రన్ థియేటర్ వద్ద పజిల్ స్ట్రక్చర్

మల్టీలెవల్ పార్కింగ్‌తో పాటు వుడా కార్యాలయం పక్కన ఉన్న చిల్డ్రన్ ఎరీనా, గురజాడ కళాక్షేత్రాన్ని అనుసంధానిస్తూ మరో పార్కింగ్ నిర్మాణం చేపట్టాలని వుడా భావిస్తోంది. రెండింటి మధ్య 700 చదరపు మీటర్ల స్థలం ఉంది. ఈ స్థలంలో పజిల్ స్ట్రక్చర్ మోడ్‌లో నిర్మాణం చేపట్టాలని వుడా సిద్ధమవుతోంది. ఇందుకోసం ప్యారీ పార్కింగ్ సంస్థ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లోని నమూనాపై అధికారులు ఆసక్తి కనబరిచారు. తక్కువ స్థలంలో ఫ్రేమ్‌డ్ స్ట్రక్చర్‌గా ఎక్కువ వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు ఈ పజిల్ తరహా నిర్మాణం ఉపయోగపడుతుంది. ఇందులో 150 వాహనాలు పార్కింగ్ చేసేందుకు అనువుగా నిర్మించాలని వుడా భావిస్తోంది. గురజాడ కళాక్షేత్రం, చిల్డ్రన్ ఎరీనాలో జరిగే కార్యక్రమాలకు వచ్చే వాహనాల పార్కింగ్‌కి ఇది అనువైన ప్రాంతంగా వుడా గుర్తించింది. తొలి విడతలో ఈ రెండు నిర్మాణాలు పూర్తి చేసేందుకు త్వరితగతిన నిర్ణయాలుతీసుకుంటామని వీసీ బసంత్‌కుమార్ తెలిపారు. ఇది పూర్తయ్యాక ఆర్కే బీచ్ సమీపంలో, ద్వారకానగర్‌లోని ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుక ఉన్న సెంట్రల్ పార్క్ దగ్గర్లో ఈ మల్టీ లెవల్ పార్కింగ్ సదుపాయం కల్పించనున్నామని వివరించారు.

దివ్యాంగుల క్రికెట్ చాంపియన్ విశాఖ



విశాఖ జట్టుకు ట్రోఫీ అందిస్తున్న ఏసీపీ రామ్మోహన్‌రావు

- రన్నరప్‌గా తూర్పు గోదావరి

ఉక్కునగరం(గాజువాక): నార్త్‌జోన్ దివ్యాంగుల క్రికెట్ చాంపియన్‌షిప్‌ను విశాఖపట్నం జట్టు కైవసం చేసుకుంది. రాష్ట్ర దివ్యాంగుల క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఉక్కు స్టేడియంలో నిర్వహించిన ఈ పోటీల ఫైనల్స్ శనివారం విశాఖ, తూర్పుగోదావరి జట్ల మధ్య జరిగింది. మొదటి బ్యాటింగ్ చేసిన విశాఖ జట్టు 15 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసి, భారీ విజయ లక్ష్యాన్ని ప్రత్యర్థి ముందుంచింది. శంకర్ 54, ప్రసాద్ 50 పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టుకు చెందిన వసంత కుమార్ రెండు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్ దిగిన తూర్పు గోదావరి జట్టు 15 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 121 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. ఆ జట్టు ఆటగాడు రాజా అత్యధికంగా 51 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు సాధించాడు.

అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి సౌత్ ఏసీపీ కె. రామ్మోహన్‌రావు ముఖ్య అతిథిగా హాజరై విజేతకు ట్రోఫీ బహుకరించారు. తర్వాత తూర్పు గోదావరి ఆటగాడు రాజాకు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును అందించారు. కార్యక్రమంలో సీ ప్రధాన కార్యదర్శి కాటం ఎస్.ఎస్. చంద్రరావు, స్పోర్ట్స్ విభాగాధిపతి ఎం.ఎస్.కుమార్, సీఐలు పైడపునాయుడు, సాయి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ వర్సిటీయే లక్ష్యం

- ఏయూ విభాగాల్లో విస్తృతంగా స్వచ్ఛభారత్
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

ఏయూక్యాంపస్ (విశాఖతూర్పు): ఆంధ్రవిశ్వవిద్యాలయం విభాగాలలో శనివారం ఉదయం నుంచి స్వచ్ఛభారత్ నిర్వహించారు. విద్యార్థులు స్వచ్ఛందంగా తమ పరిసరాలను శుభ్రం చేసుకున్నారు. స్వచ్ఛభారత్ స్ఫూర్తితో అధికారులు, విద్యార్థులు స్వచ్ఛ వర్సిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

- హిందీ విభాగంలో విద్యార్థులతో కలసి వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు కలువు మొక్కలను ఏరివేశారు.
- సాయంత్రం ఏయూ గ్రంథాలయం పరిసరాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. గ్రంథాలయాధికారి కె.విశ్వేశ్వరరావు, సిబ్బంది పరిసరాల్లోని వ్యర్థాలు, పిచ్చి మొక్కలను తొలగించారు.
- ఏయూ ఐఏఎస్ఈలో ఉదయం సీడీసీ డీన్ ఆచార్య పి.హరి ప్రకాష్ మొక్కలు నాటారు. ఆచార్యులు, విద్యార్థులు కలసి విభాగ పరిసరాలను శుభ్రం చేశారు. ఆచార్య టి.షారోన్‌రాజు, శివప్రసాద్, రంగనాథం, మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.



హిందీ విభాగంలో స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న వీసీ

- ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.రామ మోహన రావు పర్యవేక్షణలో విభాగాల్లో స్వచ్ఛవర్సిటీ కార్యక్రమం నిర్వహించారు.
- డీసీఎంఎస్, ఆర్ట్స్ కళాశాల వద్ద పెద్దసంఖ్యలో పిచ్చి మొక్కలను తొలగించారు.
- సోషల్‌వర్క్ విభాగంలో మొక్కలు నాటారు. ఆచార్య టి.శోభశ్రీ, ఆచార్య పి.బాబి వర్ధన్, ఆచార్య చల్లా రామకృష్ణ పాల్గొన్నారు. హాస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తమ కార్యాలయం పరిసరాల్లో స్వచ్ఛభారత్ నిర్వహించారు.

'స్వచ్ఛ పక్వాడా'కు విశేష స్పందన



మొక్క నాటుతున్న డీఆర్ఎం, సిబ్బంది

తాటిచెట్లపాలెం(విశాఖ ఉత్తర): స్వచ్ఛ పక్వాడాలో భాగంగా నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలకు మంచి స్పందన వస్తోందని వాల్తేర్ రైల్వే డివిజన్ అధికారులు తెలిపారు. పరిశుభ్రతా పక్షోత్సవాల్లో భాగంగా శనివారం ఏ1 కేటగిరీ స్టేషన్లలో శనివారం ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. వాల్తేర్ డివిజన్ పరిధిలోని విశాఖ, విజయనగరం, రాయగడ స్టేషన్ల పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా డివిజనల్ రైల్వే మేనేజర్ ముకుల్ శరణ్ మాథుర్ ఈస్ట్ పాయింట్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొక్కలు నాటారు. డివిజినల్ ఇంజినీర్ డేవిడ్‌రాల్ఫ్, సీనియర్ డివిజినల్ పర్సనల్ ఆఫీసర్ షకీర్ హుస్సేన్, సీనియర్ డివిజినల్ ఆపరేషన్స్ మేనేజర్ కిషోర్‌కుమార్, కమర్షియల్ మేనేజర్ జి.సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

అప్పన్న ఆభరణాలతో శాశ్వత ప్రదర్శన శాల

- కట్టుదిట్టమైన భద్రత నడుమ సింహగిరిపై ఏర్పాటు
- అనువంశిక ధర్మకర్త అశోక్‌గజపతిరాజు వెల్లడి
- పాకశాల రెండో భాగం ప్రారంభం

సింహాచలం(పెందుర్తి):

శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి శ్రీకృష్ణదేవరాయలు సమర్పించిన ఆభరణాలు, భక్తులు స్వామికి కానుకగా అందించిన విలువైన వస్తువులతో శాశ్వత ప్రదర్శనశాలను సింహగిరిపై ఏర్పాటు చేయనున్నామని సింహాచలం దేవస్థానం అనువంశిక ధర్మకర్త, కేంద్రమంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు తెలిపారు. సింహగిరిపై స్వామివారి ఆలయ దక్షిణంవైపు నిర్మించిన పాకశాల రెండో భాగాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాకశాలలో కొంత భాగాన్ని స్వామివారి ఆభరణాలతో(ప్రస్తుతం ఇవి విశాఖ ట్రెజరీలో ఉన్నాయి) శాశ్వతంగా భక్తులు తిలకించేందుకు ప్రదర్శనశాలకు కేటాయించామన్నారు. దీనికి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలిచ్చారు. బుల్లెట్‌ప్రూఫ్ అద్దాలు, సెక్యూరిటీ, అల్లారం సిస్టం ఇతర అత్యాధునిక సాంకేతిక వినియోగించాలన్నారు. సెక్యూరిటీ ఆర్కిటెక్చర్, ఏవిధంగా ప్రదర్శించాలన్న నిపుణుల సలహాలను తీసుకోవాలని అధికారులకు సూచించారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న అశోక్‌గజపతిరాజు

గ్రీన్ టెంపుల్ కావడం గర్వకారణం

దేశంలో తొలి గ్రీన్ టెంపుల్ సింహాచలం దేవాలయం కావడం గర్వకారణమన్నారు. విస్తరణ పనులు నిర్వహిస్తున్న సింహగిరి మెట్లమార్గాన్ని వచ్చే గిరిప్రదర్శన లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. మెట్ల మార్గంలో శుభ్రతకు పెద్ద పీట వేయాలన్నారు. 300 గదులతో సింహగిరిపై కాటేజీకి నిర్మాణానికి ప్రతిపాదన చేస్తున్నామన్నారు. అలాగే వంద కల్యాణ మండపాలు ఏర్పాటుకు ప్రణాళిక ఉందన్నారు. దేవస్థానం ఈవో కె.రామచంద్రమోహన్, ఈఈలు కోటేశ్వరరావు, వెంకటేశ్వరరాజు, డీఈలు మల్లేశ్వరరావు, రమణ, ఏఈలు రాంబాబు, తాతాజి పాల్గొన్నారు.

అప్పన్నకు పూజలు

ధర్మకర్తకు ఆలయ ధ్వజస్తంభం వద్ద అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన కప్ప స్తంభానికి మొక్కుకుని అంతరాలయంలో అష్టోత్తరంపూజ నిర్వహించారు. గోదాదేవి సన్నిధిలో కుంకుమార్చన నిర్వహించారు. నాలుగు వేదాలతో అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వామి ప్రసాదాన్ని ఈవో కె.రామచంద్రమోహన్ అందజేశారు.



మధురవాడ - రామునాయుడు: 9010275754
పీఎంపాలెం-సత్యనారాయణ: 9505507672
పద్మనాభం-బంగారునాయుడు: 9640947827
కొమ్మాది-ఎంవీఎస్ బాపూజీ: 9666203555

గణపతి ఉత్సవాలకు అంకురార్పణ


ఉత్సవ రాట వేస్తున్న నిర్వాహకులు

మధురవాడ: జీవీఎంసీ ఐదో వార్డు వాంబేకాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాలకు శనివారం ఉత్సవరాట ఏర్పాటు చేశారు. కాలనీలోని 25,26,27,28 బ్లాకులకు చెందిన వారు సంయుక్తంగా ఉత్సవాలు నిర్వహణకు 5వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు పూజలు చేసిన ఉత్సవ రాట ఏర్పాటు చేశారు. ఇందులో నాయకులు, నిర్వాహకులు నాగోతి బాషా, మాధవరావు, రామునాయుడు, రమణ, ఎల్లాజీ, రాజు, మహేశ్వరి, మహేశ్వరరావు, పోలిరెడ్డి పాల్గొన్నారు.

వ్యక్తిగత రుణాల పేరిట మోసం


సమావేశంలో మాట్లాడుతున్న రాము

ఆనందపురం : వ్యక్తి గత రుణాలు అంది స్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులను మోసం చేసిందని కల్లుగీత కార్మికుల సంక్షే మ సంఘం అధ్యక్షుడు ఒనుము శ్రీనివాసరావు విమర్శించారు. ఆనందపురంలో శనివారం భీమిలి డివిజన్‌లో ఉన్న 24 కల్లు గీత సంక్షేమ సంఘాలతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే వ్యక్తి గత రు ణాలు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా బీసీఏని మాత్రం ఆన్‌లైన్‌లో చేర్చలేదన్నారు. దీని వల్ల బీసీ ఏలో ఉన్న గీత కార్మికులు వ్యక్తి గత రుణాలకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం లేకుండా పోయిందన్నారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అం గటి రాము మాట్లాడుతూ 2014లో వచ్చిన హుద్‌హుద్ తుపానులో నష్ట పోయిన ప్రతి గీత కార్మికుడకు రూ.10 వేలు నష్ట పరిహారం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినా ఇంకా 40 శాతం మందికి పరిహా రం అందలేదన్నారు. కార్యక్రమంలో వివిధ సొసైటీల ప్రతినిధులు రీసు రమణ, కుప్ప పరశయ్య,, గండిబోయిన రమణ, బి.రాములప్పడు పాల్గొన్నారు.

రూ.1.62 కోట్లతో మత్స్యకారులకు వసతులు


మాట్లాడుతున్న రామశంకర్ నాయక్

తగరపువలస: భీమిలి మండలం కె.నగరపాలెం పంచాయతీ చేపల తిమ్మాపురంలోని ది విశాఖపట్నం టౌన్ ఫిషర్ ఉమెన్ డ్రైఫిష్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ పరిధిలో ఐదు ఎకరాలలో రూ.1.62 కోట్లతో మౌలిక వసతులు కల్పించనున్నట్టు మత్స్యశాఖ కమిషనర్ రామ్‌శంకర్‌నాయక్ తెలిపారు. శనివారం ఆయన చేపల తిమ్మాపురంలో సొసైటీ మహిళలతో సమావేశమయ్యారు. మొదటి విడతగా రూ.కోటితో చేపల కళ్లాలకు రహదారులు, ప్లాట్‌ఫామ్‌లు, గిడ్డంగులు, టాయిలెట్లు, డ్రైనేజీలు నిర్మిస్తామన్నారు. రెండో విడతగా రూ.62 లక్షలు ఖర్చు చేస్తామన్నారు. సమావేశంలో జాయింట్ డైరెక్టర్ శంకరరావు, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణరావు, భీమిలి మత్స్యశాఖ అధికారి శ్రీనివాస్, సహకార సంఘం అధ్యక్షుడు వివేక్, మత్స్యకార నాయకుడు వాసుపల్లి నలబాబు, సొసైటీ అధ్యక్షురాలు మారుపల్లి పార్వతమ్మ, గౌరవ అధ్యక్షుడు మారుపల్లి అమర్‌నాథ్ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో త్రయోదశి పూజలు

పీఎంపాలెం: పీఎంపాలెం లోని శైవ దేవాలయాల ప్రాంగణంలో ఉన్న శనీశ్వర మండపంలో శనివారం త్రయోదశి పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కారుషెడ్ శివాలయం , వుడాకాలనీ శివాలయం వద్ద , పీఎంపాలెం మొదటి బస్టాపు ప్రాంతంలో గల భోగలింగేశ్వర అలయం వద్ద , ఆఖరు బస్టాపు సమీపంలోని అంజనాద్రిపై వెలసిన శివాలయం వద్ద ఆయా దేవాలయాల ప్రధాన అర్చకుల పర్యవేక్షణలో శనిత్రయోదశి పూజలు చేశారు. గ్రహాలకు నవదినుసులు సమర్పించారు.

ముందుకు వస్తున్న సముద్రం

- మత్స్యకారుల్లో కలవరం
- ఒడ్డుకు చేరుతున్న బోట్లు, పడవలు
- వేటకు విఘాతం
- ఉదరపోషణకు అష్టకష్టాలు

కొమ్మాది(మంగమారిపేట):

వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం వల్ల రెండు రోజుల నుంచి వర్షాలు పడటంతో తీర ప్రాంతం అయిన మంగమారిపేట, చేపలుప్పాడ వద్ద సముద్రం ముందుకు వస్తోంది. దీంతో అప్రమత్తమైన మత్స్యకారులు బోట్లు, పడవలను తీరానికి తీసుకునివచ్చే పనిలో పడ్డారు. అన్ సీజన్‌లో రెండు నెలలు మత్స్యకారులు వేటకు స్వస్తి చెప్తారు.

నిన్న నిషేధం... నేడు ప్రతికూలం

నిన్న మొన్నటి వరకు కొనసాగిన వేట విరామంతో విసుగు చెందిన మత్స్యకారులను నేడు ప్రతికూల వాతావరణం నిరాశకు గురి చేస్తోంది. సముద్రంపై వేట సాగక పూట గడవక గంగ పుత్రులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మత్స్య సంపద అభివృద్ధిలో భాగంగా కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం ఏప్రిల్ 15 నుంచి జూన్ 14వ వరకు సముద్రంపై వేట నిషేదాన్ని అమలు చేశారు. నాలుగేళ్ల కిందట 40 రోజులుగా ఉన్న వేట నిషేధం, అరవై రోజులకు పెంచారు. ఈ సమయంలో మత్స్యకారులకు ప్రభుత్వం పరిహారం అందజేస్తుంది. అయితే ఇక్కడ కొంతమంది మత్స్యకారులకు ఇప్పటి వరకు ప్రభుత్వం పరిహారం అందకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.


పడవలను ఒడ్డుకు లాగుతున్న మత్స్యకారులు

మత్స్యకారులకు నిరాశ

వేట లేక రెండు నెలలు ఇంటి వద్దనే ఉన్న మత్స్యకారులను ప్రతికూల వాతావరణం ఇబ్బందిగా పరిణవిస్తోంది. దీంతో మత్స్యకారుల కుటుంబాలు ఆకలితో పస్తులుంటున్నాయి. కోటి ఆశలతో వేటకు వెళ్లాల్సిన మత్స్యకారులకు సముద్రుడు సంతోషాన్ని ఇవ్వడం లేదు. వాతావరణం అనుకూలంగా ఉన్నప్పుడు వేటకు వెళ్లినా మత్స్య సంపద దొరకక అరకొర చేపలతో ఇంటికి తిరిగి వస్తున్నారు. బోట్లకు అవసరమైన ఇంధన ఖర్చు సైతం రావడం లేదని వీరు వాపోతున్నారు. దీంతో పాటు వాతావరణంలో మార్పులు చోటు చేసుకుని ప్రతికూలంగా మారటంతో రోజుకు ఇంటివద్దనే ఉంటూ కాలం వెళ్లదీస్తున్నారు. అటు వేరే పనులు చేయలేక ఇటు వేట సాగక తీర ప్రాంత మత్స్యకారులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నారు. అటు వాతావరణం అనుకూలించక, ఇటు ప్రభుత్వం పరిహారం చెల్లించక పోవడంతోమత్స్యకారుల జీవితం సుడిగుండంలో చిక్కుకున్న నావలా తయారైంది.

అభివృద్ధికి సహకరించండి

- ఎంపీపీ పద్మ విజ్ఞప్తి

పద్మనాభం: మండల అభివృద్ధికి అందరూ సహకరించాలని ఎంపీపీ కె.పద్మ కోరారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులదరూ సమన్వయంతో పనిచేసి మండలాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ జలసిరి ఫథకం కింద తవ్విన 81 బోరు బావుల్లో వేటికి సోలార్, వేటికి విద్యుత్ కనెక్షన్లు ఇస్తారో సంబంధిత రైతులకు తెలియజేయాలన్నారు. కౌలు రైతులకు భూ యజమాని అనుమతితో రుణాలివ్వాలని పాండ్రంగి సర్పంచ్ ఆర్.ఎస్.వజ్రుకుమార్ డిమాండ్ చేశారు. పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల వద్ద పరిశుభ్రత కొరవడిందని ఆయన అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో ఎంపీడీవో సి.హెచ్.నిర్మలాదేవి, వైస్ ఎంపీపీ సత్యవతి, రేవిడి పీహెచ్‌పీ వైద్యాధికారిణి ఎన్.వి.సమత, పశువైద్యాధికారి దినేష్, ఎంఈవో సూరిబాబు, ఈవోఆర్డీ గోవిందరాజులు, వెలుగు ఏపీఎం సాయి రమేష్, ఏఈలు వెంకటేష్, నరేష్ పాల్గొన్నారు.


సమీక్ష నిర్వహిస్తున్న ఎంపీపీ పద్మ

బీమా పరిహారం అందజేత

మధురవాడ: జీవీఎంసీ 5వ వార్డులోని వివిధ ప్రాంతాలకు చెందిన నలుగురు మృతుల కుటుంబాలకు నాయకులు చంద్రన్నబీమా పరిహారం బాండ్లు అందజే శారు. ఇటీవల ఈ వార్డులోని వివిధ ప్రాంతాల్లో సహజ మరణం పొందిన వారి కుటుంబ సభ్యులు, వారసులు గరే లక్ష్మి, పిన్నింటి సీత, కన్నంరెడ్డి సుశీల, జ్యోగ జ్యోతిలకు ఈ బాండ్లను శనివారం 5వ వార్డు కార్యాలయంలో అందజేశారు. జన్మభూమి కమిటీ సభ్యులు అచ్యుతరావు, నమ్మి శ్రీను, ఎన్.సూర్యప్రకాశరావు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్లకు సత్కారం


ఫొటోగ్రాఫర్లను సత్కరిస్తున్న నాయకులు

భీమునిపట్నం: ప్రపంచ ఫొటోగ్రాఫర్ల దినోత్సవం సందర్భంగా శనివారం ఇక్కడ స్టూడియోలు నిర్వహిస్తున్న ఫొటోగ్రాఫర్లను మాజీ మున్సిపల్ చైర్మన్ డి.శైలేంద్రరెడ్డి సత్కరించారు. ఇందులో జోనల్ కమిషనర్ బి. సన్యాసినాయుడు,ఎంపీడీవోహరిప్రసాదరావు, లయన్స్‌క్లబ్‌సభ్యుడుషణ్ముఖరావు పాల్గొన్నారు.

చిత్రం వెయ్యి మాటలకు సమాధానం

తగరపువలస: ఒక్క చిత్రం వెయ్యి మాటలకు సమాధానమని బంగ్లామెట్టప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యయుడు ఆర్ .అప్పలరాజు అన్నారు. ఫొటో గ్రఫీ ఆవశ్యకతను ఆయన విద్యార్థులకు వివరించారు. చిత్రాలు సజీవాలుగా నిలుస్తాయని చెప్పారు.

మతి స్థిమితం లేని యువకుడి ఆత్మహత్య

ఆనందపురం : మతి స్థిమితం లేని యువకుడు చెట్టుకి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వెల్లంకి శివారులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అసోం రాష్ట్రానికి చెందిన రాజు బోనిక్ కుటుంబం 20 ఏళ్ల కిందట బతుకు తెరువు కోసం మండలంలోని వెల్లంకి పంచాయతీ గారిపేట ప్రాంతం వచ్చింది. కొన్ని నెలలు కిందట రాజు బోనిక్ మేనల్లుడైన సుధీప్‌పాల్ (25) గారిపేట వచ్చి మేనమామ వద్ద ఉంటున్నాడు. సుధీప్‌పాల్‌కు మతి స్థిమితం లేకపోవడంతో ఇంటి నుంచి చెప్పకుండా వెళ్లిపోవడం, తిరిగి ఇంటికి రావడం చేస్తుండేవాడు. ఈ నేపథ్యంలో 20 రోజుల కిందట సుధీప్‌పాల్ గారిపేటలోని ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. అలా వెళ్లిన సుధీప్‌పాల్ రోజులు గడిచినా ఇంటికి చేరకపోవడంతో అన్ని ప్రాంతాల్లో వెతికి అసోంలో ఉన్న అతని తండ్రి మాద్‌పాల్‌కు సమాచారం అందించారు. ఈ క్రమంలో వెల్లంకి శివారున ఓ ప్రైవేటు లే అవుట్‌లో గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్టు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు స్థానిక సీఐ ఆర్.గోవిందరావు, ఎస్ఐ గణేష్ సంఘటనా స్థలంలో విచారణ జరిపారు. మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి పుర్రె మాత్రమే మిగలడంతో గుర్తు పట్టలేని విధంగా మారింది. దీంతో స్థానికులను ఆరా తీయగా సుధీప్‌పాల్ కుటుంబ సభ్యులు గుర్తించారు. పక్కనే ఉన్న చెట్టుకి లుంగీతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో సంఘటన స్థలంలోనే ఖననం చేసేశారు.


చెట్టుకు వేలాడుతున్న లుంగీ

ఏసీబీ వలలో గురుకుల ప్రిన్సిపాల్



- అదనపు ఉపాధ్యాయినిగా కొనసాగించడానికి లంచం డిమాండ్
- రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు

అచ్యుతాపురం(యలమంచిలి): పదిమందికీ ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తి అవినీతికి పాల్పడి ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. ఇక్కడి బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న డి.సోలోమాన్ రాజు అవుట్‌సోర్సింగ్‌లో నియమించిన అదనపు ఉపాధ్యాయిని నుంచి రూ.8వేల లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కాడు. వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక గురుకుల పాఠశాలలో అవుట్‌సోర్సింగ్‌లో నలుగురు అదనపు ఉపాధ్యాయులను నియమించడానికి రెసిడెన్సియల్ సొసైటీ నుంచి అనుమతి వచ్చింది. మొదట్లో నలుగురు మగవారిని నియమించారు. బాలికల పాఠశాలలో మగవారిని నియమించడంపై తల్లిదండ్రుల నుంచి అభ్యంతరం రావడంతో స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు... సోలోమాన్‌రాజుని మందలించారు. మగవారి స్థానంలో మహిళలను నియమించాలని ఆదేశించారు. దీంతో మగవారిని తొలగించి మహిళలను నియమించారు. కొత్తగా చేరిన వారికి రెండునెలల జీతాలు వచ్చాయి. ఉపాధ్యాయులుగా నియమించినందుకు రూ.10వేలు లంచంగా ఇవ్వాలని, లేకపోతే తొలగించి కొత్తవారిని చేర్చుకుంటానని సోలోమాన్‌రాజు అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులను డిమాండ్ చేశాడు. ఉపాధ్యాయుల్లో పిన్నింటి అరుణకుమారి ఇదే విషయాన్ని ఏసీబీ డీఎస్పీ రామకృష్ణప్రసాద్ దృష్టికి తీసుకెళ్లింది. ఆయన సూచనల ప్రకారం పౌడర్ అద్దిన మూడు రెండు వేలనోట్లు నాలుగు ఐదువందల నోట్ల (ఎనిమిదివేలు)ను శనివారం ఉదయం సోలోమాన్ రాజు చేతికి ఇచ్చింది. ఆయన లెక్కపెట్టుకొని జేబులో వేసుకున్నాడు. అంతలో ఏసీబీ అధికారులు రంగప్రవేశం చేసి పట్టుకుని, కేసునమోదుచేశారు. సోలోమాన్‌రాజును అదుపులోకి తీసుకున్నారు. పాఠశాల నిర్వహణలో వేరే ఏమైనా అవినీతి పాల్పడ్డాడా అన్న విషయమై విచారణ చేస్తున్నట్టు డీఎస్పీ రామకృష్ణప్రసాద్ తెలిపారు.

అడ్డదారిలో పదోన్నతి?

ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందడంలో సోలోమాన్ అడ్డదారి తొక్కాడన్న విమర్శలు ఉన్నాయి. సీనియర్లు పలువురు ఉన్నప్పటికీ ఎస్సీ సర్టిఫికెట్‌తో ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందాడు. సోలోమాన్ విద్యాభ్యాసం బీసీ(సి) సర్టిఫికెట్‌తో సాగింది. అచ్యుతాపురం తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బందిని ప్రలోభపెట్టి ఎస్సీ సర్టిఫికెట్ సంపాదించినట్టు సమాచారం. అదే సర్టిఫికెట్‌తో పదోన్నతి పొందాడు. దీనిపై తోటి ఉపాధ్యాయులు రెసిడెన్షియల్ రీజనల్ కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. సంబంధిత కార్యాలయం నుంచి ఇటీవల తహసీల్దార్ కార్యాలయానికి విచారణ నిమిత్తం నోటీసు వచ్చింది. తప్పుడు ధ్రువీకరణ పత్రంగా నిర్ధారించి ఇక్కడి తహసీల్దార్ రవికుమార్ నివేదిక కూడా పంపారు. ఆ కేసు విచారణ కొనసాగుతోంది. ఇంతలోనే లంచం తీసుకుంటూ దొరికిపోయాడు.



వేలిముద్రలను బేరీజువేస్తున్న అధికారులు

షిప్‌యార్డులో బయోమెట్రిక్ విధానం

- ప్రారంభించిన ఎంపీ హరిబాబు



బయోమెట్రిక్ మిషన్ పనితీరును పరిశీలిస్తున్న హరిబాబు

మల్కాపురం(విశాఖ పశ్చిమ): షిప్‌యార్డ్ పరిశ్రమను చూస్తే చూడముచ్చటగా ఉందని, ఎక్కడ చూసినాచ్చదనం, పరిశుభ్రంగా ఉందని విశాఖ ఎంపీ కె.హరిబాబు అన్నారు. చక్కగా తీర్చిదిద్దిన సంస్థ సీఎండీ అభినందించారు. ఉద్యోగుల హాజరు పట్టిక యంత్రం(బయోమెట్రిక్ యంత్రం)ను ఎంపీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రగతి పథం వైపు షిప్‌యార్డ్ అడుగులు వేస్తుందని, ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించి లక్ష్యంవైపు దూసుకువెళ్తుందన్నారు. సంస్థకు భారీ ఆర్డర్లు ఇప్పించేందుకు తమ వంతు కృషిచేస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి వైవీ చౌదరి ఈ అంశంపై కేంద్ర రక్షణ మంత్రికి వివరించడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో షిప్‌యార్డ్ మరంత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంస్థ సీఎండీ రియర్ అడ్మిరల్ ఎల్.వి.శరత్‌బాబు,పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తోట

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తోట వాసుదేవరావు నియమితులయ్యారు. నగరానికి వచ్చిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పేరం శివనాగేశ్వరరావు శనివారం ఆయనకు నియామకపత్రం అందజేశారు. శివనాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో గౌడ సంఘానికి చేసిన సేవలు, కృషికి గుర్తింపుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్టు తెలిపారు. తోట వాసుదేవరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను నెరవేర్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.



నియామక పత్రం అందుకుంటున్న తోట వాసుదేవరావు

గీతం నర్సింగ్ దరఖాస్తుల స్వీకరణకు గడువు పెంపు

సాగర్‌నగర్: గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ద్వారా నిర్వహిస్తున్న బీఎస్సీ నర్సింగ్ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తు గడువును ఈనెల 27 వరకు పొడిగించినట్టు అడ్మిషన్ల డైరెక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర తెలిపారు. ఇంటర్మీడియట్, తత్సమాన పరీక్షలో సైన్స్ సబ్జెక్టులలో కనీసం 45 శాతం మార్కులు వచ్చిన వారు అర్హులని, బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్‌లలో మల్టిపుల్ ఛాయిస్ విధానంలో పరీక్ష నిర్వహిస్తామన్నారు. ఇతర వివరాల కోసం www. gitam. edu ద్వారా దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని సూచించారు.

రొమ్ము క్యాన్సర్‌పై గీతంలో పరిశోధన ప్రాజెక్టు

సాగర్‌నగర్(విశాఖతూర్పు): భారతీయ మహిళల్లో వేగంగా వ్యాపిస్తున్న రొమ్ము క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించే దిశగా పరిశోధనలు చేపట్టడానికి భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం గీతం విశ్వవిద్యాలయానికి పరిశోధన ప్రాజెక్టు మం జూరు చేసింది. ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బయోకెమిస్ట్రీ, బయో ఇన్ఫర్మేటిక్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ మళ్లా రామారావు నేతృత్వంలో ఈ పరిశోధనలను చేపట్టనున్నారు. దేశంలో 50 ఏళ్ల లోపు మహిళల్లో టీఎస్‌బీసీ అధికంగా ఉన్నట్లు ఇప్పటికే గుర్తించారని డాక్టర్ మళ్లా రామారావు పేర్కొన్నారు. కేన్సర్‌ను తొలిదశలోనే గుర్తిం చి రోగిని అప్రమత్తం చేయడం ద్వారా లక్షలాది మంది మహిళల ప్రాణాలను రక్షించవచ్చునని ఆయన వెల్లడించారు.



పరిశోధన పత్రాలు అందజేస్తున్న గీతం యూజీసీ డైరెక్టర్ రామకృష్ణ

పరిశోధన పత్రాలు : గీతంలో శనివారం జరిగిన కార్యక్రమంలో యూజీసీ వ్యవహారల డైరెక్టర్ ప్రొఫెసర్ సీహెచ్. రామకృష్ణ ఈ పరిశోధన ప్రాజెక్టు సంబంధించిన పత్రాలను డాక్టర్ మళ్లా రామారావుకు అందజేశారు. ఇప్పటికే పలు ప్రతిష్టాత్మక పరిశోధనా ప్రాజెక్టులను నిర్వహిస్తోందని ముఖ్యంగా కేన్సర్‌పై జరుగుతున్న పరిశోధనలు భవిష్యత్తులో సమాజహితానికి దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. అరుణలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

డిటెన్షన్‌తో బాలల హక్కులకు భంగం

- స్వచ్ఛంద సంస్థల ఆందోళన



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నరవ ప్రకాశరావు, హరి

ద్వారకానగర్(విశాఖ దక్షిణ): బాలల హక్కులను హరించే డిటెన్షన్ విధానాన్ని అమలు చేయాలనే యోచనను పాలకులు విరమించుకోవాలని స్వచ్ఛంద సంస్థలు డిమాండ్ చేశాయి. విశాఖ బాలల హక్కుల వేదిక ఆధ్వర్యంలో శనివారం ద్వారకానగర్‌లోని బాబాపుభవన్‌లో డిటెన్షన్ విధానంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. రైట్ టు ఎడ్యుకేషన్ స్టేట్ కన్వీనర్ నరవ ప్రకాశరావు మాట్లాడుతూ 6 నుంచి 14 ఏళ్ల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యా హక్కు (సెక్షన్ 3,4)చట్టం ప్రకారం ఉచిత విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని డిటెన్షన్ విధానాన్ని అమలు పరచాలన్న ఆలోచనను విరమించుకోవాలన్నారు. దీని వల్ల విశాఖలో బడిబయట పిల్లలు పెరిగిపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బాలల హక్కుల వేదిక కన్వీనర్ బి.హరి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా హక్కు చట్టం (2009)లో పలు సవరణలు చేస్తూ.. డిటెన్షన్ విధానాన్ని ప్రవేశపెడుతూ తీసుకు వచ్చిన సంస్కరణల వల్ల పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. అనంతరం విద్యా హక్కు చట్టం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మానవ్ మహిళాయాక్షన్ ప్రతినిధి రామలక్ష్మి స్రవంతి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి నాగేశ్వరావు, వైజాగ్ చిల్డ్రన్ క్లబ్ ప్రతినిధి ఎం.వి. సత్యకుమారి, ఎన్.గుప్త, వృక్షమిత్ర ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి కన్నం వెంకటరమణారావు పాల్గొన్నారు.

తేనెటీగల పెంపకం లాభదాయకం

జీసీసీఎండీ రవిప్రకాష్

ద్వారకానగర్ (విశాఖ దక్షిణ): తేనెటీగల పెంపకంపై రైతులు దృష్టిసారిస్తే మంచి లాభాలు వస్తాయని జీసీసీ ఎండీ ఆకెళ్ల రవిప్రకాష్ చెప్పారు. శనివారం ద్వారకానగర్ సమీపంలోని ఓ హోటల్‌లో నాబార్డు, కోవెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో తేనెటీగల సంరక్షణ, యాజమాన్యం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గిరిజన సహకార సంస్థ ఎండీ ఆకెళ్ల రవిప్రకాష్ మాట్లాడుతూ తేనెటీగలు నశిస్తే నాలుగేళ్లలో మనిషి మనుగడే ఉండదని ఐన్ స్టీన్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. జీవ మనుగడకు, జీవ వైవిధ్యానికి తేనెటీగలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. మిగలతా పంటలతో పాటు తేనె సేకరణ, తేనెటీగల పెంపకంపై రైతులు దృష్టి సారిస్తే లాభాలతో పాటు మరిన్ని సత్ఫలితాలు పొందవచ్చునన్నారు. కేవలం కొన్ని రోజులకే పరిమితం కాకుండా ఏడాది పొడవునా సమష్టిగా తేనెటీగల పెంపకం చేసుకోవాలని రైతులకు సూచించారు. నాబార్డు డీజీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ కోవెల ఫౌండేషన్, నాబార్డు సంయుక్తంగా ఏర్పాటు చేసిన సదస్సుల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ముఖ్యంగా పంటల్లో వాడే కెమికల్స్, ఫెస్టిసైడ్స్ కారణంగానే తేనెటీగలు నాశనమవుతున్నాయన్నారు. తేనెటీగలను పెంచడానికి వివిధ స్వచ్ఛద సంస్థలతో కలిసి పని చేస్తుట్టు చెప్పారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జీసీసీఎండీ రవిప్రకాష్

సామాన్యుల ఇంటి కలను నెరవేర్చండి

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు):సామాన్యుల ఇంటి కలను నేరవేర్చే దిశగా రియల్‌ఎస్టేట్ వ్యాపారులు కృషిచేయాలని విశాఖ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు అన్నారు. వుడా చిల్డ్రన్ ఏరినాలో శనివారం రియల్ ఎస్టేట్ ప్రాపర్టీ ఎక్స్‌పో–2017ను ఆయన ప్రారంభించారు. విశాఖ స్మార్ట్‌గా అభివృద్ధి చెందుతుందంటే దానికి కారణం రియల్ ఎస్టేట్ వ్యాపారులేనన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటు ధరల్లో వెంచర్లు ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. కొనుగోలు దారులకు లాభదాయకమైన వెంచర్లు వేసి నగర విస్తరణలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ ఎక్స్‌పో ఆదివారం రాత్రి 8 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న శ్రీనుబాబు

మానని గాయం



వాకపల్లి గ్రామం



రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన వాకపల్లి ఘటన జరిగి నేటికి పదేళ్లవుతోంది. అయినా ఇప్పటికీ ఈ ఘటన మానని గాయంగా రగులుతూనే ఉంది. తమకు న్యాయం చేయాలంటూ బాధితులు ఇప్పటికీ న్యాయ పోరాటం సాగిస్తూనే ఉన్నారు. వారిలో ఇద్దరు ఇటీవల మరణించారు. బాధిత కుటుంబాలు, గ్రామ ప్రజల్లో ఈ ఘటన తీరని ఆవేదనను మిగిల్చింది.

పాడేరు:

- వాకపల్లి ఘటనకు పదేళ్లు
- ఆదివాసీ మహిళలపై గ్రేహౌండ్స్ పోలీసుల అకృత్యం
- అధికారుల హామీలన్నీ నామమాత్రమే
- హైకోర్టు స్టేను ఎత్తివేసి విచారణ కొనసాగించాలని డిమాండ్

జి.మాడుగుల మండలం నుర్మతి పంచాయతీ వాకపల్లి గ్రామంలో 2007 ఆగస్టు 20న గ్రేహౌండ్స్ పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. అప్పట్లో గ్రామానికి చెందిన 11 మంది ఆదివాసీ మహిళలు తమపై పోలీసులు అత్యాచారం జరిపారంటూ మూకుమ్మడిగా వచ్చి సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం, కోర్టును ఆశ్రయించడంతో ఈ సంఘటన పెద్ద ఎత్తున దుమారం రేపింది.

వేకువజామున గ్రామానికి వచ్చిన గ్రేహౌండ్స్ పోలీసులు తమ ఇళ్లల్లో చొరబడ్డారని, పనులకు వెళుతున్న మహిళలను కూడా వెంటపడి అత్యాచారానికి పాల్పడ్డారంటూ బాధిత మహిళలు ఫిర్యాదు చేశారు. ఈమేరకు కొంతకాలం మన్యంలో ఆందోళనలు కొనసాగాయి. గ్రేహౌండ్స్ పోలీసులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ పాడేరులో నిరాహార దీక్షలతోపాటు బాధిత ఆదివాసీ మహిళలు మౌనపోరాటం చేపట్టారు. వీరికి అండగా ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, రాజకీయపార్టీలు నిలిచాయి. పోరాటం సాగించాయి. ఈ సంఘటనపై ప్రభుత్వం నియమించిన అధికారులు దర్యాప్తు కూడా చేపట్టారు. సంఘటన స్థలంలో దర్యాప్తు, నేర నిర్ధారణ సరిగా జరగలేదని ప్రజా సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. గ్రామాన్ని ఉన్నతాధికారులు సందర్శించారు. బాధిత మహిళలను పరామర్శించారు. న్యాయం చేస్తామంటూ భరోసా ఇచ్చారు. అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తామంటూ హామీలు గుప్పించారు. అవన్నీ నామమాత్రంగానే జరిగాయి.

ఈ ఘటనపై విచారణ జరిపిన సీఐడీ ఎస్పీ తుది నివేదికపై సంతృప్తి చెందని బాధిత మహిళలు 2008లో పాడేరు ప్రథమశ్రేణి జుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో నిరసన పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన మెజిస్ట్రేట్ నిందితులపై ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని ఆదేశించారు. దీనిని కొట్టివేయాలంటూ నిందితులు దాఖలు చేసిన ఫిర్యాదు మేరకు హైకోర్టు స్టే విధించింది. ఐతే బాధిత మహిళలు ఈ హైకోర్టు స్టేను ఎత్తివేసి కేసు నమోదు చేసి విచారణ కొనసాగించాలని సుప్రీం కోర్టుకు అప్పీలు చేసుకున్నారు. సుప్రీంకోర్టులో దాఖలైన ఈ స్పెషల్‌లీవ్ పిటీషన్‌పై త్వరలోనే తీర్పు వెలువడనుంది.

అంతిమ యాత్రకు వెళ్లి అనంత లోకాలకు...



మృతుడు రమణ

మల్కాపురం (విశాఖ ఉత్తరం): అనారోగ్యంతో మృతిచెందిన పిన తండ్రి అంతమ యాత్రకు వెళ్లిన ఓ వ్యక్తి శ్మశానవాటిక వద్దే తనువు చాలించాడు. వివరాలు ఇలా ఉన్నాయి. పైలా సత్యనారాయణ (61)తన బంధువులతో కలసి 45వ వార్డు ఏకేసీ కాలనీ నివాసం ఉంటున్నాడు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం మృతిచెందాడు. మృతదేహాన్ని బంధువులు స్థానిక శ్మశానవాటికకు తీసుకువెళ్లారు. ఈ అంతిమ యాత్రలో మృతుడి అన్నకొడుకు పైలా రమణ (48) కూడా వెళ్లాడు. శ్మశానవాటికలో మృతుని దహన సంస్కరణ జరుగుతుండగా అక్కడ బోరుబావి వద్ద కాళ్లు కడుక్కొవడానికి వచ్చిన రమణ అకస్మాత్తుగా అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. వెంటనే బంధువులు గుల్లలపాలెంలోని జీవీఎంసీ ఆస్పత్రికి తరలించగా అప్పటికే రమణ మృతిచెందినట్టు వైద్యులు ధ్రువీకరించినట్టు బంధువులు తెలిపారు. మృతుడు రమణ స్లీపర్‌గా పనిచేసేవాడని, అతిగా మద్యం తాగడం వల్లే చనిపోయి ఉంటాడని పేర్కొన్నారు. రమణ మృతితో భార్య, పిల్లలు కన్నీరుమున్నీరుగా విలపించారు.

పోలీసుల అదుపులో కారు డ్రైవర్

సీతమ్మధార (విశాఖ ఉత్తరం): అక్కయ్యపాలెం పోర్టు స్టేడియం సమీపంలోని మోటారుసైకిల్‌ను ఢీ కొట్టి వ్యక్తి మృతికి కారకుడైన కారు డ్రైవర్ వెంకటేశ్వరావును పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. కారును సీజ్ చేశామని నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్టు నాలుగో పట్టణ పోలీసులు తెలిపారు. శ్రీనివాసరావు మృతదేహానికి కేజీహెచ్‌లో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి

ఆరిలోవ (విశాఖ తూర్పు): ఆర్టీసీ డ్రైవర్‌పై గుర్తు తెలియని ఐదుగురు వ్యక్తులు దాడి చేసిన ఘటనపై ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. మద్దిలపాలెం డిపోకు చెందిన 52 వి/డి అద్దె బస్సు పాతపోస్టాఫీస్ నుంచి సాగర్‌నగర్‌కు నడుస్తోంది. శనివారం సాయంత్రం 5.30 గంటల సమయంలో సాగర్‌నగర్ నుంచి నగరానికి వస్తూ బీచ్ రోడ్డు నుంచి విశాలాక్షినగర్‌కు మలుపు తిరుగుతుండగా అక్కడ ఆగి ఉన్న కారు లోనుంచి ఓ వ్యక్తి వచ్చి బస్సు ఆపమన్నాడు. స్టాప్ లేకపోవడంతో డ్రైవర్ ఎస్.వెంకటరమణ బస్సు ఆపలేదు. దీంతో కారులో వేగంగా వచ్చి ముందున్న బస్‌స్టాప్ వద్ద కాచారు. బస్సు ఆగగానే డ్రైవర్ వెంకటరమణను ఆ ఐదుగురు దాడికి పాల్పడి కొట్టారు. స్థానికులు అక్కడకు చేరేసరికి అదే కారులో హనుమంతవాక వైపు వేగంగా వెళ్లిపోయారు. గుర్తు తెలియని వ్యక్తులు నడిపే కారు నంబరు ఏపీ 31టీవీ7494 నమోదుచేసి బస్సు డ్రైవర్ ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

పద్మనాభం (భీమిలి): మద్దిలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్టు పద్మనాభం పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మద్ది గ్రామానికి చెందిన కనకల సిమ్మప్ప(55) కళ్లానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా రాజు మెకానిక్ షాపు వద్ద బోని గ్రామానికి చెందిన ఎన్నింటి నారాయణరావు మోటార్ బైక్‌తో ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమె కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. మృతురాలికి భర్త బంగారునాయుడు, ముగ్గురు ఆడపిల్లలు, కుమారుడు ఉన్నారు. సిమ్మప్పను మృతి చెందడంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు.

ఖాతాదారుల ఆదరణతోనే బ్యాంకు అభివృద్ధి



మహాజన సభలో ప్రసంగిస్తున్న బ్యాంకు చైర్మన్ పి.రఘునాథరావు

పాతపోస్టాఫీసు (విశాఖ దక్షిణం) : ఖాతాదారుల ఆదరణతోనే బ్యాంకు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ది కనకమహాలక్ష్మి కో–ఆపరేటవ్ బ్యాంకు లిమిటెడ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పి.రఘునాథరావు అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో శనివారం నిర్వహించిన మహాజన సభలో ప్రసంగించారు. ఖాతాదారులకు బ్యాంకు అందిస్తున్న సేవలు, ఖాతాదారుల సహకారం వల్లే బ్యాంకు ప్రగతి పథంలో సాగుతుందన్నారు. 2016–17 ఆడిట్ రిపోర్ట్ ప్రకారం బ్యాంకు ఏ గ్రేడు సాధించిందన్నారు. బ్యాంకు షేర్లకు డివిడెండ్‌గా 14 శాతాన్ని సభ్యుల ఆమోదంతో ప్రకటించారు. త్వరలో శ్రీకాకుళం జిల్లాతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో బ్యాంకు నూతన శాఖలు ప్రారంభించనున్నట్టు చెప్పారు. సభ్యుల పిల్లల్లో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పి.రాంబాబు, బ్యాంకు డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్‌పై అట్రాసిటీ కేసు నమోదు

ఆరిలోవ (విశాఖ తూర్పు): ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఓ డాక్టర్‌పై అట్రాసిటీ కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాలిలావున్నాయి. ఈనెల 13న ఆరిలోవ ప్రాంతంలోని హెల్త్ సిటీ పినాకిల్ ఆస్పత్రిలో వైద్యుడిగా పనిచేస్తున్న డాక్టర్ ప్రవీణ్‌కుమార్ కారులో శ్రీకాకుళం వెళుతుండగా భోగాపురం వద్ద ఆగిపోయింది. అదే సమయంలో గోపాలపట్నానికి చెందిన పి.మాధవీలత కారులో శ్రీకాకుళం వెళుతూ ఆగిఉన్న డాక్టర్ కారును వెనుక నుంచి ఢీకొన్నారు. ఈ ఘటనలో మాధవీలత కారు ముందు భాగం దెబ్బతింది. అయితే అర్జెంట్‌గా వెళ్లాలని డాక్టర్ ప్రవీణ్‌కుమార్ అక్కడ నుంచి శ్రీకాకుళం వెళ్లిపోయారు. కారు విషయం మాట్లాడడానికి మాధవీలత శుక్రవారం పినాకిల్ ఆస్పత్రికి వెళ్లి ప్రవీణ్‌కుమార్‌ని కలసింది. తన తప్పులేదని ఆయన అనడంతో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో కులం పేరుతో తనను దుర్భాషలాడారని డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌పై పోలీసులకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

మట్టి గణపతులను పూజించండి



పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తదితరులు

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను పూజించి, నిమజ్జనం చేయడం ద్వారా కాలుష్యాన్ని అరికట్టవచ్చునని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఈఈ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గ్రీన్ విశాఖలో భాగంగా శనివారం జిల్లా పరిషత్‌లో వినాయక చవితికి మట్టి ప్రతిమలు పూజించాలని కోరుతూ రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ టి.యోగానంద్, వుడా వీసీ బసంత్ కుమార్, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీపై అవగాహన అవసరం



జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్సీ మాధవ్, ప్రిన్సిపల్ కమిషనర్ హరేరామ్ తదితరులు

తాటిచెట్లపాలెం (విశాఖ ఉత్తరం): జీఎస్టీపై వ్యాపారులు మరింత అవగాహన పెంపొందించుకోవాలని పలువురు వక్తలు సూచించారు. జీఎస్టీపై వ్యాపారులకు అవగాహన కల్పించేందుకు ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణా అండ్ ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ శనివారం విశాఖపట్నంలోని హోటల్ దసపల్లాలో జీఎస్టీ ట్రాన్సిషన్ అండ్ సెక్టార్ స్పెసిఫిక్ ఇష్యూస్‌పై సెమినార్ నిర్వహించింది. ది వైజాగ్ పటం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెట్స్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం చాప్టర్ సహకారంతో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పరోక్ష పన్నుల కమిటీ సలహాదారు ఎస్.తిరుమలై, దివైజాగ్ పటం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రెసిడెంట్ ఎ.వి.మోనిష్‌రావ్, ఎమ్మెల్సీ పి.వి.ఎన్. మాధవ్ మాట్లాడారు. అనంతరం విశాఖపట్నం సెంట్రల్ జీఎస్టీ కమిషనరేట్, సెంట్రల్ ట్యాక్స్ ప్రిన్సిపల్ కమిషనర్ బి.హరేరామ్ మాట్లాడుతూ విశాఖపట్నం జీఎస్టీ కమిషనరేట్ అసిస్టెంట్ కమిషనర్ మాధురి పర్యవేక్షణలో జీఎస్టీ సేవా కేంద్రాన్ని ప్రారంభించామన్నా రు. దీనిద్వారా ఎటువంటి సందేహాలు న్నా రాత పూర్వకంగా కూడా సంప్రదిం చవచ్చన్నారు. జీఎస్టీ అమల్లోకి వచ్చిన నెలలోనే సు మారు 15.5 లక్షల కొత్త రిజిస్ట్రేషన్లు కోసం దరఖా స్తులు వచ్చాయని వా టిని స్క్రూటినీ చేసి సంబంధిత సిబ్బం దికి పంపామన్నారు. వీటిలో కేవలం 7వేల దరఖాస్తులను తిరస్కరించామన్నారు. వివరాలకు సీబీఈసీ వెబ్‌సైట్ ను చూడాలన్నారు. అనంతరం వ్యాపారులకు పలు అంశాలపై సందేహాలు నివృత్తి చేశారు.

లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.



జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. రుగ్వేద కాలంలో ఆర్థిక ప్రామాణిక సంపదగా పరిగణించిన జంతువు ఏది?
   1) గుర్రం 2) ఆవు
   3) ఏనుగు 4) మేక
2. ఆర్య సంస్కృతిలో ఉండి, దాని నుంచి వెళ్లిపోయిన వారిని ఏమంటారు?
   1) విప్రవినోదులు
   2) అదండ్యులు 3) మ్లేచ్ఛులు
   4) రత్నిన్‌లు
3. బుగ్గరామలింగేశ్వరాలయం ఎక్కడ ఉంది?
   1) తాడిపత్రి (అనంతపురం)
   2) ఒంటిమిట్ట (కడప)
   3) గూడూరు (నెల్లూరు)
   4) పానగల్లు (నల్లగొండ)
4. 'ఎద్దులతో భూమిని దున్నడాన్ని' దేనిలో వివరించారు?
   1) శతపథ బ్రాహ్మణం
   2) ఐతరేయ బ్రాహ్మణం
   3) ఛాందోగ్య ఉపనిషత్తు
   4) జైమినీయ ఉపనిషత్తు
5. విజయనగర సామ్రాజ్య స్థాపనకు కారకుడైన విద్యారణ్య స్వామి ముఖచిత్రం ఉన్న దేవాలయం ఏది?
   1) ఛాయాసోమేశ్వరాలయం(పానగల్లు)
   2) అలుమేలుమంగ ఆలయం (తిరుచానూరు)
   3) విరూపాక్షాలయం (హంపి)
   4) వీరభద్రాలయం (లేపాక్షి)
6. కింది వాటిలో 'వేదాంతాలు' అని వేటిని అంటారు?
   1) అరణ్యకాలు 2) షట్‌దర్శనాలు
   3) ఉపవేదాలు 4) ఉపనిషత్తులు
7. 'మీనాబజార్'ను ఏర్పాటు చేసిందెవరు?
   1) బాబర్ 2) హుమాయూన్
   3) అక్బర్ 4) జహంగీర్
8. 'హవ్యవాహనుడు' అని ఏ దేవుడిని పిలుస్తారు?
   1) అగ్ని 2) ఇంద్రుడు
   3) వరుణుడు 4) బ్రహ్మ
9. ఉర్దూ ఆది కవి ఎవరు?
   1) ఫిరదౌసీ 2) అమీర్ ఖుస్రూ
   3) జియావుద్దీన్ బదౌనీ
   4) ఖాఫీఖాన్
10. గజల్ అనే పదానికి ఆధారమైన 'గజాల్' అంటే టర్కీ భాషలో ఏమని అర్థం?
    1) కోకిల 2) జింక
    3) గుర్రం 4) నెమలి
11. అరబ్బుల రాక ఫలితంగా భారత్‌లోకి ప్రవేశించిన వైద్య విధానం ఏది?
    1) ఆక్యుపంక్చర్
    2) అల్లోపతి 3) హోమియోపతి
    4) యునాని
12. కింది వాటిలో సరైన జత ఏది?
    1) సంగీత రత్నాకరం – శార్ఙ్గదేవుడు
    2) మాన్‌సింగ్ – మనకుతుబల
    3) మానన కవి – రాగతరంగిణి
    4) పైవన్నీ సరైనవే
13. కింది వారిలో సంగీతకారులైన దంపతులు ఎవరు?
    1) జహంగీర్, మెహరున్నీసా
    2) హుమాయూన్, హమీదాబేగం
    3) ఇబ్రహీం కులీకుతుబ్‌షా, భగీరథీదేవి
    4) బాజ్ బహదూర్, రూపమతి
14. 'మాహిష్మతి' రాజధాని ఏ జనపదానిది?
    1) అవంతి 2) అంగ
    3) కాశీ 4) కాంభోజ
15. అమీర్ ఖుస్రూ ప్రారంభించిన నూతన సంగీత ప్రక్రియ ఏది?
    1) ఠుమ్రీ 2) యక్షగానం
    3) కవాలీ 4) జావళీ
16. భారతదేశ సంస్కృతికి రాజధాని ఏది?
    1) మథుర 2) వారణాసి
    3) తిరుపతి 4) ఉజ్జయిని
17. 'హ్యూమన్ కంప్యూటర్' అని ఎవరిని పిలుస్తారు?
    1) కార్నేలియా సోరాబ్జీ
    2) లీలా శాంసన్ 3) శకుంతలాదేవి
    4) సుధారఘునాథన్
18. రొట్టెల పండుగను ఎక్కడ నిర్వహిస్తారు?
    1) నెల్లూరు
    2) అనకాపల్లి 3) తాడేపల్లిగూడెం
    4) దురాజ్‌పల్లి
19. 'ఇండియన్ మాఖియవెల్లి' అని ఎవరిని పిలుస్తారు?
    1) సముద్రగుప్తుడు
    2) కౌటిల్యుడు 3) కాళిదాసు
    4) విశాఖదత్తుడు
20. కింది వాటిలో సరైన జత ఏది?
    1) మల్లిమస్తాన్ బాబు – పర్వతారోహకుడు
    2) దూబగుంట రోశమ్మ – సారా వ్యతిరేక ఉద్యమం
    3) కె. విశ్వనాథ్ – చలనచిత్ర రంగం
    4) పైవన్నీ సరైనవే
21. 'అయోధ్య' ఏ నదీ తీరంలో ఉంది?
    1) నర్మద 2) గోమతి
    3) సరయు 4) తపతి
22. 'కురుక్షేత్రం' ఏ రాష్ట్రంలో ఉంది?
    1) హరియాణా
    2) రాజస్థాన్ 3) బిహార్
    4) గుజరాత్
23. పత్తిని చూసి 'భారతదేశ చెట్లపై ఉన్ని పెరుగుతుంది' అని పేర్కొన్న గ్రీక్ వాసి ఎవరు?
    1) అలెగ్జాండర్
    2) నియార్కస్ 3) ఏరియన్
    4) సెల్యూకస్ నికేటర్
24. పిల్లలమర్రి(మర్రిచెట్టు) పర్యాటక కేంద్రం ఎక్కడ ఉంది?
    1) చౌటుప్పల్ 2) మహబూబ్‌నగర్
    3) కాళేశ్వరం 4) ఆలేరు
25. జైనమత ఐదో తీర్థంకరుడు సుమతినాథ చిహ్నం ఏది?
    1) బైరి పక్షి 2) క్రౌంచ పక్షి
    3) కోతి 4) మేక
26. ఖురాన్‌ను తన సింహాసనంపై ఉంచి రాజ్యపాలన చేసిన వారెవరు?
    1) మొదటి బుక్కరాయలు
    2) శ్రీకృష్ణ దేవరాయలు
    3) రెండో దేవరాయలు
    4) సాళువ నరసింహరాయలు
27. భారత జాతీయ పతాకాల తయారీకి ప్రభుత్వ అనుమతి పొంది, వాటిని ఎక్కడ తయారు చేస్తున్నారు?
    1) జైపూర్ (రాజస్థాన్)
    2) పోచంపల్లి (తెలంగాణ)
    3) పొందూరు (ఆంధ్రప్రదేశ్)
    4) హుబ్లీ (కర్ణాటక)
28. శ్రీ వైష్ణవ మత స్థాపకుడు ఎవరు?
    1) పుండరీకాక్షుడు
    2) యమునాచార్యులు
    3) రామమిత్రుడు 4) నాదముని
29. కింది వాటిలో సరైన జత ఏది?
    1) మొదటి నరసింహదేవుడు – కోణార్క్ సూర్య దేవాలయం
    2) షేక్ చినమౌలానా – నాదస్వరం
    3) సారంగదేవుడు – సంగీత రత్నాకరం
    4) పైవన్నీ సరైనవే
30. 'హైకూ' అనే ఆధునిక తెలుగు కవిత్వ ప్రక్రియ ఏ భాష నుంచి దిగుమతి అయింది?
    1) ఫ్రెంచ్ 2) రష్యన్
    3) జపనీస్ 4) జర్మన్
31. 'కనకపు నగరం' అని దేన్ని పిలుస్తారు?
    1) కూర్గ్ 2) ముల్తాన్
    3) రామేశ్వరం 4) శ్రీనగర్
32. 'పాటలీపుత్రం' నగర నిర్మాత ఎవరు?
    1) బింబిసారుడు
    2) బిందుసారుడు 3) అజాత శత్రువు
    4) ఉదయనుడు
33. 'మధుర భక్తి' అని ఎవరి భక్తి మార్గానికి పేరు?
    1) వల్లభాచార్యుడు 2) చైతన్యుడు
    3) రామానందుడు 4) నింబార్కుడు
34. 'ఒంటెల సంత' జరిగే ప్రాంతం ఏది?
    1) పుష్కర్ 2) జైపూర్
    3) జోధ్‌పూర్ 4) ఉదయ్‌పూర్
35. కన్నడంలో రామాయణం రాసిందెవరు?
    1) చామరసు
    2) శ్రీధరదేవుడు 3) భట్టలంకదేవుడు
    4) కుమార వ్యాసుడు
36. గజనీ మహమ్మద్‌తో పాటు భారతదేశానికి వచ్చిన వ్యక్తి ఎవరు?
    1) ఫెరిస్టా 2) ఇబన్ బతూతా
    3) ఆల్‌బెరూనీ 4) అమీర్ ఖుస్రూ
37. కింది వాటిలో సరైన జత ఏది?
    1) తిగావా – విష్ణు దేవాలయం
    2) శ్రావణ బెళగొళ – బాహుబలి విగ్రహం
    3) మహాబలిపురం – పంచ పాండవ రథాలు
    4) పైవన్నీ సరైనవే
38. పండిట్ జస్రాజ్ ఏ రంగానికి చెందినవారు?
    1) వైద్యం 2) సంగీతం
    3) సాంకేతికం 4) నృత్యం
39. 'న్యూమిస్ మాటిక్స్' అంటే..?
    1) సుందరంగా రాయడం
    2) శాసనాల అధ్యయనం
    3) ప్రాచీన లిపి అధ్యయనం
    4) నాణేల అధ్యయనం
40. 'పట్టు నగరం' అని దేన్ని పిలుస్తారు?
    1) సూరత్ (గుజరాత్)
    2) భాగల్పూర్ (బిహార్)
    3) తంజావూరు (తమిళనాడు)
    4) భువనేశ్వర్ (ఒడిశా)
41. 'నలంద' అంటే..?
    1) అమృతాన్నిచ్చేది
    2) జ్ఞానాన్ని ఇచ్చేది 3) ఆదుకునేది
    4) అజ్ఞానాన్ని అణిచివేసేది
42. కాశీని కట్నంగా పొందిన రాజెవరు?
    1) బింబిసారుడు
    2) మహా పద్మనందుడు
    3) చంద్రగుప్త మౌర్యుడు
    4) పురుషోత్తముడు
43. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
    1) సంతూర్
    2) వయోలిన్ 3) షెహనాయ్
    4) తబలా
44. లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?
    1) కైకాల సత్యనారాయణ
    2) అమితాబ్ బచ్చన్
    3) రేలంగి వెంకట్రామయ్య
    4) కొంగర జగ్గయ్య
45. సరైన జత ఏది?
    1) బైశాఖి – పంజాబ్
    2) ఓనం – కేరళ
    3) దాండియారాస్ – గుజరాత్
    4) పైవన్నీ సరైనవే
46. సీతాకోక చిలుకల పార్కు ఎక్కడ ఉంది?
    1) శ్రీనగర్ 2) బెంగళూరు
    3) కటక్ 4) లక్నో
47. 'సాంఖ్య దర్శనాన్ని' సూత్రబద్ధం చేసిందెవరు?
    1) కపిలుడు 2) బాదరాయణుడు
    3) జైమిని 4) గౌతముడు
48. 'ఎయిర్ ఇండియా' నినాదం ఏది?
    1) సత్యం, శివం, సుందరం
    2) మీ జీవితం ఆనంద భరితం
    3) మీ సౌధం, ఆకాశంలో
    4) మీరే మా ప్రపంచం
49. 'భారతరత్న పతకం' ఏ ఆకు రూపంతో ఉంటుంది?
    1) గులాబీ ఆకు
    2) వేప ఆకు 3) మామిడి ఆకు
    4) రావి ఆకు
50. అశ్వమేథ యాగానికి సిద్ధం చేసిన అశ్వాన్ని ఏమంటారు?
    1) గోమట్ 2) చరమ
    3) దద్రీక 4) అధివస
51. డోనా గంగూలీ ఏ నృత్యంలో ప్రసిద్ధి?
    1) భరతనాట్యం
    2) కూచిపూడి 3) కథక్
    4) ఒడిస్సీ
52. వేదకాలంలో గోదాన వ్రతం ఏ దేవతా ప్రార్థనతో ప్రారంభమయ్యేది?
    1) పూష 2) ఇంద్ర
    3) వరుణ 4) సోముడు
53. జ్ఞానీ జైల్‌సింగ్ స్మారక స్థలం పేరు?
    1) ఏక్తాస్థల్ 2) సమతాస్థల్
    3) శక్తిస్థల్ 4) విజయ్‌ఘాట్
54. భారతదేశంలో క్రైస్తవ మత ప్రచారానికి వచ్చిన తొలి వ్యక్తి ఎవరు?
    1) ఫ్రాన్సిస్ జేవియర్
    2) సెయింట్ థామస్
    3) ఇట్నీషియేస్ లయోలా
    4) మార్టిన్ లూథర్
55. 'మానవ మాత్రులచే నిర్మించినది కాదేమో..' అని ఫాహియాన్ దేన్ని చూసి అన్నాడు?
    1) సారానాథ్ స్థూపం
    2) దశావతార దేవాలయం
    3) పాటలీపుత్రం
    4) నలంద విశ్వవిద్యాలయం
56. పురాణాల ప్రకారం 'అనసూయ' ఎవరి భార్య?
    1) వశిష్టుడు 2) భరద్వాజ
    3) వామదేవుడు 4) అత్రి
57. ఎన్‌సీఈఆర్‌టీ చిహ్నంలో ఉన్న పక్షి ఏది?
    1) నెమలి 2) చిలుక
    3) పావురం 4) హంస
58. అంజాద్ అలీఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
    1) వీణ 2) సరోద్
    3) నాదస్వరం 4) తబలా
59. కింది వాటిలో సరైన జత ఏది?
    1) గోల్‌గుంబజ్ – బీజాపూర్
    2) ఈడెన్ గార్డెన్స్ స్టేడియం – కోల్‌కతా
    3) పొగాకు పరిశోధన కేంద్రం – రాజమండ్రి
    4) పైవన్నీ సరైనవే
60. ఢిల్లీలో ఉన్న 'అందమైన క్రీడా మైదానం ఏది?
    1) చిదంబర స్టేడియం
    2) చినస్వామి స్టేడియం
    3) వాంఖేడే స్టేడియం
    4) ఫిరోజ్‌షా కోట్ల స్టేడియం

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 1	5) 3
6) 4	7) 2	8) 1	9) 2	10) 2
11) 4	12) 4	13) 4	14) 1	15) 3
16) 2	17) 3	18) 1	19) 2	20) 4
21) 3	22) 1	23) 4	24) 2	25) 2
26) 3	27) 4	28) 4	29) 4	30) 3
31) 2	32) 3	33) 2	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 4	40) 2
41) 2	42) 1	43) 3	44) 4	45) 4
46) 2	47) 1	48) 3	49) 4	50) 3
51) 4	52) 1	53) 1	54) 2	55) 3
56) 4	57) 4	58) 2	59) 4	60) 4

At what time will they meet?



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1-5): What approximate value should come in place of question mark (?) in the following questions?

1. $(\sqrt{8} \times \sqrt{8})^{(1/2)} + (9)^{(1/2)} = (?)^3 + \sqrt{8} - 340$

a) 7 b) 19 c) 18
d) 9 e) 22

2. (19.97% of 781) + ? + (30% of 87) = 252

a) 40 b) 50 c) 25
d) 70 e) 80

3. $(17.85)^2 \times 6.05 + (43.02)^2 \times 7.49 = ?$

a) 15810 b) 18728
c) 16728 d) 14728
e) 12728

4. $(15 \times 0.40)^4 \div (1080 \div 30)^4 \times (27 \times 8)^4 = (3 \times 2)^{?+5}$

a) 8 b) 3 c) 12
d) 16 e) None of these

5. (789.689 ÷ 25)% of 2160 = ? + 180.892

a) 548 b) 505 c) 620
d) 590 e) 420

Directions (Q.No. 6 - 10): Study the following table and answer the questions given below it.

Production of kid's garments by six major Companies (in tonnes)

Month/ Companies	A	B	C	D	E	F
Jan	169	140	120	310	180	137
Feb	177	140	122	318	179	162
Mar	188	135	130	320	160	173
April	187	146	130	326	167	180
May	185	145	128	327	150	178

6. In which month the unit E has a contribution of approximately 15% in the total kid's garments production?

a) May b) March
c) April d) January
e) None of these

7. Which of the following units shows continuous increase in production of kid's garments over months?

a) A b) E c) D
d) F e) None of these

8. In the case of Unit B, in which of the following pairs of months the production of kid's garments was equal?

a) January, March





b) March, April
c) April, May
d) January, February
e) None of these


9. In the month of March, how many companies have a share of more than 25% of the total production of kid's garments?

a) One b) Three
c) Two d) Four
e) None

10. What was approximate percentage decrease in garments production of unit E in March as compared to January?

a) 8 % b) 10%
c) 15% d) 18%
e) None of these

Directions (Q.No.11-15): Study the following graph carefully to answer the questions that follow.



11. In which year was the difference between the students enrolled in B.Ed. and B. Tech. third highest?

a) 2005 b) 2006
c) 2008 d) 2009
e) 2010

12. What was the percentage increase in number of students enrolled in B. Tech. in the year 2008 as compared to previous year?

a) 150% b) 250%
c) 450% d) 350%
e) None of these

13. Number of students enrolled in B.Ed. in the years 2005 and 2009 together was approximately, what percentage of the total number of students enrolled in Medical over all the years together?

a) 32% b) 37%
c) 42% d) 46%
e) 29%

14. What was the average number of the students enrolled in B. Tech. over all the years together?

a) 400 b) 1600
c) 1800 d) 900
e) None of these

15. What was the respective ratio between the number of students enrolled in Medical in the year 2010 and the number of students enrolled in B.Ed. in the year 2007?

a) 7 : 8 b) 8 : 5
c) 5 : 8 d) 7 : 9
e) None of these

Directions (Q.No. 16-20): Study the following information carefully and answer the given questions.

There are certain number of students studying in a school. In a survey it is found that 45.6% of total number of students like tea. 12.8% of total number of students like cold drink. 84.4% of total number of students like milk. 7% of students do not like any drink. 3.6% students like tea and cold drink. 10.2% of total students like cold drink and milk. 38.6% of total students like tea and milk. 2.6% students like all three drinks. Number of students who do not like any drinks is 35.

16. What is the number of students who like only milk?

a) 204 b) 180 c) 193
d) 191 e) 229

17. What is the number of students who like both tea and cold drink but don't like milk?

a) 5 b) 8 c) 13
d) 12 e) 18

18. What is the number of students who like exactly two drinks out of the given three options?

a) 221 b) 223 c) 227
d) 229 e) 231

19. What is the number of students who like at least one drink?

a) 455 b) 465
c) 475 d) 485
e) 500

20. What is the number of students who like at least two drinks?

a) 232 b) 234
c) 236 d) 238
e) 240

21. Two stations P & Q are 110 km apart on a straight line. One train starts from P at 8 a.m. and travels towards Q at 40 kmph. Another train starts from Q at 10 a.m. and travels towards P at 50 kmph. At what time will they meet?

a) 8.30 a.m. b) 8.30 p.m.
c) 10.20 a.m. d) 10.20 p.m.
e) None of these

Key & Solutions

1. $8^{1/2} + 9^{1/2} = ?^3 + \sqrt{8} - 340$

$3 + 340 = ?^3$

$343 = ?^3$

$? = 7$ ***Ans: a***

2. $\frac{20}{100} \times 781 + ? + \frac{30}{100} \times 87 = 252$

$156 + ? + 26 = 252$

$? = 70$ ***Ans: d***

3. $18^2 \times 6 + 43^2 \times 7.5 = ?$

$324 \times 6 + 1849 \times 7.5 = ?$

$? = 15811 \cong 15810$ ***Ans: a***

4. $\frac{6^4}{36^4} \times (3^3 \times 2^3)^4 = 6^{?+5}$

$\frac{6^4}{6^8} \times 6^{12} = 6^{?+5} \Rightarrow 6^8 = 6^{?+5}$

$\therefore ? = 8 - 5 \Rightarrow 3$ ***Ans: b***

5. $\frac{800}{25} \times \frac{1}{100} \times 2160 = ? + 181$

$8 \times 86 = ? + 181$

$688 = 181 + ?$

$? = 507 \cong 505$ ***Ans: b***

6. In April:

$= \frac{167}{187 + 146 + 130 + 326 + 167 + 180} \times 100$

$= \frac{167}{1136} \times 100 \cong 15\%$ ***Ans: c***

7. For Only 'D' continuous increment available. ***Ans: c***

8. In January & February, kid's garments production is equal. ***Ans: d***

9. Total production in March = 188 + 135 + 130 + 320 + 160 + 173 = 1106

25% ⇒ ¼ × 1106 = 277

Only company 'D' has more than 277 ***Ans: a***

10. Required % $= \frac{180 - 160}{180} \times 100\%$

= 11.11% ***Ans: e***

11. In 2005,
Difference = 250 – 200 = 50
In 2006,
Difference = 250 – 150 = 100
In 2007,
Difference = 400 – 100 = 300
In 2008,
Difference = 350 – 200 = 150
In 2009,
Difference = 400 – 300 = 100
In 2010,
Difference = 500 – 250 = 250 ***Ans: c***

12. Req.% $= \frac{350 - 100}{100} \times 100 = 250\%$ ***Ans: b***

13. Req.% $= \frac{250 + 300}{150 + 300 + 250 + 200 + 450 + 350} \times 100$

$\cong 32\%$ ***Ans: a***

14. Required average

$= \frac{200 + 250 + 100 + 350 + 400 + 500}{6}$

$= \frac{1800}{6} = 300$ ***Ans: e***


15. Medical (2010) : B. Ed (2007) = 350 : 400

7 : 8 ***Ans: a***

16. Number of students who do not like any drink = 7% ⇒ 35

Total students ⇒ 100%

$\Rightarrow 35 \times \frac{100}{7} = 500$



No. of students who only like milk = 191 ***Ans: d***

17. Students who only like tea and cold drink = 5 ***Ans: a***

18. Students, exactly like two drinks = 180 + 38 + 5 = 223 ***Ans: b***

19. Students, who like at least one drink = 30 + 5 + 13 + 8 + 38 + 180 + 191 = 465 ***Ans: b***

20. Students who like at least two drink = 5 + 38 + 13 + 180 = 236 ***Ans: c***

21.

P ——— 110km ——— Q

8am → 40kmph   ← 10am 50kmph

Up to 10 a.m. train from Q did not start, train from 'P' already travels 2 × 40 = 80 km


∴ Remaining distance = 30 km

time $= \frac{30}{40 + 50} = \frac{30}{90} = \frac{1}{3}$ hours

= 20 min

∴ They meet at 10:20 a.m. ***Ans: c***

దారి చూపండి



ఇక్కడ వస్తున్న వ్యక్తి జపనీస్ కరెన్సీ సింబల్ 'యెన్' నుండి బయటికి రావాలి. దారి చూపండి.


నాన్నా చెప్పవా?

సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉంటాయి?



భూగోళం మీది సముద్ర జలాల్లో సోడియంక్లోరైడ్‌తో సహా వివిధ లవణాలు రమారమి 50 క్వాడ్రిలియన్ టన్నులు (50 మిలియన్ బిలియన్ టన్నులు) ఉన్నట్లుగా అంచనావేశారు. సముద్ర జలాల్లోని ఉప్పునంతటినీ తీసి నేల మీద పరిచినట్లయితే అది 500 అడుగుల ఎత్తు మందం పొరగా పొందుతుంది. దీనిని బట్టి సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. సముద్ర జలాల్లోనే గాక మంచి నీటి వనరుల్లో కూడా లవణాలు ఎంతో కొంత మొత్తంలో ఉంటాయి. ఉదాహరణకు ఒకఘనపు అడుగు సముద్ర జలంలో సుమారు ఒక కిలో ఉప్పు ఉంటే, అంతే పరిమాణంలో తీసుకునే ఒక మంచినీటి సరస్సు తాలూకూ నీటిలో కేవలం 5 గ్రాముల ఉప్పు మాత్రమే ఉంటుంది. ఆ విధంగా ఒక మంచినీటి సరస్సులోని నీటికన్నా సముద్ర జలంలో లవణాలు 220 రెట్ల కన్నా ఎక్కువగా ఉంటాయి. అన్నట్లు భూమి ఉపరితలంలో 70 శాతం భాగాన్ని సముద్ర జలాలు ఆక్రమిస్తున్నాయి. భూగోళం మీద ఉన్న మొత్తం నీటిలో 98 శాతం దాకా నీరు సముద్రాలలోనే ఉంది. సౌర మండలంలో ఇంకే ఇతర గ్రహం మీద సముద్రాల వంటి జలరాశులు' లేవని శాస్త్రజ్ఞులు అంటున్నారు. భూమిపై తొలిసారిగా ప్రాణులు ఆవిర్భవించినది కూడా సముద్రాలలోనే కావడం విశేషం.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



జూ



పెంగ్విన్లు నీటిలో ఉన్న ఉప్పును వేరుచేసి తాగుతాయి



రొయ్యలు వెనక్కి ఈదుతాయి

E	T	I	C	H	D	A	B
A	L	S	A	T	O	R	I
B	E	E	T	I	G	E	R
H	S	A	P	T	L	M	A
D	O	L	I	H	O	C	B
U	F	R	G	U	A	R	B
C	L	O	S	M	S	N	I
K	U	E	N	E	P	I	T




కనుక్కోండి

పక్కన పజిల్‌లో కింద ఉన్న బొమ్మల పేర్లు ఇంగ్లీషులో ఎక్కడ ఉన్నాయో కనుక్కోండి.

మీకు తెలుసా?

ప్రపంచంలో ఎక్కువ తీరప్రాంతం ఉన్నదేశం కెనడా



అట్లాంటిక్ సముద్రం పసిఫిక్ సముద్రంకన్నా ఉప్పగా ఉంటుంది






గుర్తించండి

పజిల్‌లో నాలుగు భాగాలు మిస్ అయ్యాయి. పక్కన ఇచ్చిన ఆ నాలుగు భాగాలు పజిల్‌లో ఎక్కడెక్కడ ఉండాలో గుర్తించండి

అంకెలు కలపండి.. రంగులు వేయండి



సురభి సెల్‌చల్





షోరూంను ప్రారంభిస్తున్న సురభి

సీతమ్మధారలో సెల్‌పాయింట్ షోరూం ప్రారంభం

సీతమ్మధార (విశాఖఉత్తర): జెంటిల్‌మన్ ఫేమ్ సురభి నగరంలో హల్‌చల్ చేసింది. సీతమ్మధార అల్లూరి సీతారామరాజు జంక్షన్ సమీపంలో ఏర్పాటు చేసిన సెల్‌పాయింట్ షోరూం ప్రారంభ కార్యక్రమంలో సందడి చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెల్‌పాయింట్‌లో అన్ని మోడళ్ల మొబైల్స్ ఉన్నాయన్నారు. షోరూం ఎం.డి. మోహన్‌పాండే మాట్లాడుతూ 2001లో నగరంలో డైమండ్ పార్కు వద్ద తమ మొట్ట మొదటి షోరూంను ప్రారంభించామన్నారు. నాటి నుంచి నేటి వరకు అంచెలంచెలుగా ఎదుగుతూ ఇప్పుడు 69వ షోరూం ప్రారంభించే స్థాయికి చేరుకున్నామన్నారు. నాణ్యత కలిగిన ఫోన్లు విక్రయిస్తూ ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నామన్నారు. 2018లో 100వ షోరూం ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు కృష్ణా, గుంటూరుల్లో తమ షోరూమున్నాయని తెలిపారు. షోరూంలో మొదటి మొబైల్ కొనుగోలుదారునికి నటి సురభి ద్వారా అందజేశా రు. కార్యక్రమంలో డైరెక్టర్ బాలాజీ పాండే, పాడేరు డీఎఫ్‌వో రాజు పాల్గొన్నారు.

విశాఖ అంటే చాలా ఇష్టం

మొదటి సినిమా బీరువా షూటింగ్ ఇక్కడే జరిగింది. అప్పుడే ఇక్కడ అందాలకు ఫిదా అయ్యాను. కైలాసగిరి, రుషికొండ సముద్రతీరం, ఆర్‌కేబీచ్, అరకు అందాలు మదిని దోచాయి. ప్రస్తుతం మంచు విష్ణుతో ‘ ఓటర్’ సినిమాలో నటిస్తున్నాను. అలాగే అల్లు శిరిష్‌తో ‘ బి –57 ’ సినిమాలో నటిస్తున్నాను.

ఆకట్టుకున్న జూ ఫొటో ప్రదర్శన







ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులకు ఫొటోలు చూపిస్తున్న జూ క్యురేటర్

ఆరిలోవ (విశాఖతూర్పు): జూలో ఫొటో ప్రదర్శన అధికారులను, సందర్శకులను ఆకట్టుకొంది. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శనివారం జూలో వైల్డ్ లైఫ్ ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేశారు. జూలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్(ఎఫ్ఎస్‌వో)గా పనిచేస్తున్న బి.వి రమణ జూలో వన్యప్రాణుల ఫొటోలను తన కెమెరాలో బంధించారు. ఫొటోలు తీయడం అతనికి అలవాటు. ఇందులో భాగంగా వన్యప్రాణులు ఆహారం తినేటప్పుడు, అవి హుషారుగా ఉన్నప్పుడు అవి ప్రదర్శించే లక్షణాలను చిత్రీకరించారు. దీంతో పాటు సీతాకోకచిలుకల జీవిత చక్రం సంబంధించిన ఫొటోలు తీశారు. వీటిన్నింటిని జూ అధికారులు క్రోడీకరించి ఫొటో ప్రదర్శనలో పెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇంకమ్ ట్యాక్స్ అడిషనల్ కమిషనర్ ఎస్.రవిశంకర్ నారాయణన్, జాయింట్ కమిషనర్ ఆర్.ఎస్ అరవింద్ అక్షన్, ఏయూ సీనియర్ ఫొటోగ్రాఫర్ రవికుమార్, ఫొటోలను తిలకించారు. ఫొటోలు తీసిన బి.వి రామణను అభినందించారు. కార్యక్రమంలో జూ క్యూరేటర్ బి.విజయ్‌కుమార్, జూ అసిస్టెంట్ క్యూరేటర్లు ఉమామహేశ్వరి, రాజారావు, జూ వైద్యుడు శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

మూడు రోజుల్లో 17 మొసలి పిల్లల జననం





ఆరలోవ (విశాఖతూర్పు):

జూలో మరో మూడు మొసలి పిల్లలు పుట్టాయి. దీంతో మూడు రోజులుగా పుడుతున్న ఈ పిల్లల సంఖ్య శనివారం నాటికి 11కు చేరింది. ఈ నెల 17న నాలుగు పిల్లలు పుట్టాయి. 18న ఐదు పిల్లలు పుట్టగా వాటిలో ఒకటి మృతి చెందింది. తాజాగా 19న మరో మూడు పిల్లలు పుట్టాయి. వీటి కోసం మొసళ్ల కొలనులోనే తుప్ప పక్కన ప్రత్యేకంగా చిన్న కుండీ ఏర్పాటు చేసి దానిచుట్టూ మెస్ అమర్చారు. అప్పుడే పుట్టిన పిల్లల్ని తల్లి నుంచి వేరుచేసి ఆ కుండీలో విడిచిపెట్టారు. ఇక్కడ మూడు మొసళ్లు గుడ్లు పెడుతున్నాయి. ఈ మూడు సుమారు 100 గుడ్లు వరకు పెట్టొచ్చని జూ అధికారులు భావిస్తున్నారు. ఈ గుడ్ల నుంచి పదుల సంఖ్యలోనే పిల్లలు బయటపడే అవకాశం ఉందని అంటున్నారు.

ఫొటో వాక భలే క్లిక



ఫొటోగ్రాఫర్ల ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ ప్రవీణ్ కుమార్

- సాగరతీరం ఫొటోగ్రఫీ దినోత్సవం
- పాల్గొన్న కలెక్టర్ ప్రవీణ్ కుమార్
- ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన కమిషనర్ హరినారాయణ్

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు) :

ఒక వార్త ఎంత రాసిన అందులో ఫొటో లేకపోతే వంద శాతం సంతృప్తినివ్వదు. వార్తకు ఫొటో ప్రాణం లాంటిదని కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైజాగ్ ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులో కాళీమాత ఆలయం నుంచి వైఎంసీఏ వరకు ఫొటో వాక్‌ను నిర్వహించారు. వాక్‌లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల సమయంలో తీసే ఫొటోలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. మాటల్లో చెప్పలేని భావం ఒక అద్భుతమైన ఫొటోతో లభిస్తుందన్నారు. అనంతం కలెక్టర్ కాసేపు కెమెరో సాగరతీరాన్ని క్లిక్‌మనిపించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పీఎన్ మూర్తి, ఉపాధ్యక్షుడు మోహన్ రావు, కార్యదర్శి గండి తిరుపతిరావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు నవాజ్ పాల్గొన్నారు.



సార్ క్లిక్ చేస్తే.. ఆ కిక్కే వేరబ్బా...

ఎగ్జిబిషన్ ప్రారంభం





ప్రదర్శన తిలకిస్తున్న కమిషనర్, విద్యార్థులు

ఎన్నో భావాలు ఒక్క ఫొటో ద్వారా చూపించవచ్చని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ అన్నారు. బీచ్‌రోడ్డులోని విశాఖ మ్యూజియంలో ఏర్పాటు చేసిన ఫొటోగ్రఫీ ఎగ్జిబిషన్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వీపీజేఏ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఫొటో ఎగ్జిబిషన్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో సుమారు 200 ఫొటోలు ప్రదర్శించారు. అదివారం సాయంత్రం వరకు ఎగ్జిబిషన్ సందర్శకుల కోసం అందుబాటులో ఉంటుందన్నారు. వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఫొటో ప్రదర్శనను తిలకించారు. వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు పాల్గొన్నారు.

సాక్షి Weekend విశాఖ సిటీ
10-11
SUNDAY 20 August 2017

ఒత్తిడి తట్టుకోలేక ఉద్యోగం మానేశా

నా పేరు శేషుబాబు (పేరు మార్చాం). ప్రయివేటు బ్యాంకులో రికవరీ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశాను. రెండు నెలల పాటు 30 బకెట్‌లో ఉన్న సమయంలో నాకు అప్పగించిన బకాయిల వసూళ్లు చేసుకునేవాడిని. లైఫ్ ఆనందంగా గడిచిపోయింది. అయితే మా టీమ్‌లీడర్ కొత్తగా వచ్చారు. అప్పటి నుంచి ఒత్తిడి ప్రారంభమైంది. మాకు అప్పజెప్పిన కస్టమర్ల లిస్టును పక్కన పెట్టి.. తన లిస్ట్‌పైనే దృష్టిపెట్టాలని వేధించేవాడు. అందులో ఒక్క ఇన్సెంటివ్ కూడా వచ్చేది కాదు. దీంతో ఇల్లు గడవడం కూడా కష్టమయ్యేది. ఒత్తిడి కారణంగా అనారోగ్యానికి గురయ్యాను. ఇక భరించలేక ఉద్యోగం మానేసి, ఓ ఆటోమొబైల్ షోరూంలో స్టోర్ ఇన్‌ఛార్జిగా పని చేసుకుంటున్నాను.



ఒక్కొక్కరికీ అరకోటికిపైగానే టార్గెట్

వసూళ్లు బట్టి ఇన్సెంటివ్స్

నెలంతా కష్టపడితే రూ.పదివేలే జీతం

ఇల్లు కదలని టీం లీడర్లు

ఒత్తిళ్లతో చిత్తవుతున్న ఉద్యోగులు

రుణాల రికవరీ ఎగ్జిక్యూటివ్స్‌లో పెరుగుతున్న మానసిక ఆందోళన

ఫోన్ లిఫ్ట్ చేయకపోతే తిట్ల పురాణం

బాధ్యత అంతా రికవరీ ఏజెంట్లపైనే..

తారాస్థాయిలో వేధింపులు

నగరంలో 80 శాతం ఎగ్జిక్యూటివ్‌లది ఇదే పరిస్థితి

రేసుగుర్రం సినిమాలో.. బ్రహ్మానందం పోలీస్ ఆఫీసర్. అతని ఉద్యోగాన్ని పై అధికారులు సక్రమంగా నిర్వర్తించకుండా బంధనాలు వేసేస్తారు. దీంతో ఫ్రస్టేషన్ పెరిగిపోయి అతనికి అవకాశం వచ్చినప్పుడు రౌడీలను పిట్టల్ని కాల్చినట్లు కాల్చేస్తుంటాడు. ఇదో రకం ఒత్తిడి

అపరిచితుడు చిత్రంలో.. విక్రమ్.. రాముగా నటించాడు. ఆ పాత్రలో ప్రేమ, అవినీతి మధ్య నలిగిపోయి ఫ్రస్టేషన్‌కులోనై రెండు అవతారాల్లో కనిపిస్తూ అవినీతి చేసే వాళ్లకు చిత్ర విచిత్ర శిక్షలు విధిస్తూ తన ఫ్రస్టేషన్ తీర్చుకుంటాడు. ఇదో రకం శాడిజం.

టార్గెట్ ఏజెంట్

పని ఏదైనా ఒత్తిడి ఒక్కటే. ముఖ్యంగా బ్యాంకు రుణాల వసూలు చేసే ఎగ్జిక్యూటివ్‌ల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. దీనికీ ఓ ఉదాహరణ ఉంది. ఇటీవలే ఓ ప్రయివేటు బ్యాంకులో ఉద్యోగిగా పనిచేస్తున్న ఓ వ్యక్తి ఎప్పటి లాగానే విధులకు ఇంటి నుంచి బయలుదేరాడు. ఆశీల్‌మెట్ జంక్షన్ సిగ్నల్ వద్ద రెడ్ సిగ్నల్ పడింది. ఇంతలో ఎక్కడి నుంచి ఫోన్ వచ్చిందో.. కాసేపు బాగానే మాట్లాడిన ఆ ఉద్యోగి.. ఒక్కసారిగా ఫ్రస్టేషన్‌కు గురయ్యాడు. ఏం చేస్తున్నాడో తెలీని పరిస్థితిలోకి వెళ్లిపోయి ఆత్మహత్య చేసుకుంటానంటూ రోడ్డుపైకి రావడంతో ఒక్కసారిగా అంతా బిత్తరపోయారు. స్థానికులంతా ఆ వ్యక్తిని సముదాయించారు. ఆ ఉద్యోగి మామూలు స్థితికి తీసుకురావడానికి దాదాపు గంట సేపు పట్టింది. - విశాఖ సిటీ

LifE Style

ఫోన్లలో వేధింపులు

భారతీయ రిజర్వ్ బ్యాంక్ నిబంధనల ప్రకారం రుణాలు తీసుకున్న వారి వద్ద నుంచి వసూళ్లకు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7 గంటల మధ్యలోనే ఫోన్‌లో కానీ, నేరుగా కానీ సంప్రదించాలి. కానీ.. టీమ్ లీడర్లకు ఈ విషయం తెలిసినా.. ఎగ్జిక్యూటివ్స్‌ను ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకూ కస్టమర్లకు ఫోన్ చెయ్యాలంటూ తీవ్ర ఒత్తిడి తీసుకొస్తుంటారు. ఒకవేళ చెయ్యని పక్షంలో ఫోన్‌లోనే తిట్ల పురాణం ప్రారంభిస్తారు. ఒక్కోసారి ట్రాఫిక్‌లో ఉన్నప్పుడు ఫోన్ లిఫ్ట్ చెయ్యకపోయినా.. తిట్లదండకం అందుకుంటారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని వల్లే బ్యాంకు లోన్స్ రికవరీ ఎగ్జిక్యూటివ్స్‌కు మానసిక ఆందోళన ఎక్కువగా పెరుగుతుంది.

వ్యాధుల బారిన

మానసిక కుంగుబాటు, ఏ క్షణాన ఎవ్వరు ఫోన్ చేస్తారో అనే భయాందోళనల కారణంగా ఎగ్జిక్యూటివ్స్ నిత్యం అసహనానికి గురవుతుంటారు. ఫలితంగా అధిక రక్త పోటు, మధుమేహం వంటి వ్యాధులు సంక్రమిస్తున్నాయి. ఒక్కోసారి ఒత్తిడి తట్టుకోలేని స్థితికి చేరుకుంటారు. దాని ఫలితమే ఇటీవల ఆశీల్ మెట్ట జంక్షన్ వద్ద ఓ ప్రైవేట్ బ్యాంకు ఉద్యోగి చేసిన హడావిడి.

కావాల్సిన వారికే ఇన్సెంటివ్స్

టీం లీడర్ల రూపంలో ఒకరకమైన ఒత్తిడి ఉంటే.. మేనేజర్లు ఉద్యోగులను పూర్తి మానసిక సంఘర్షణకు గురిచేసేలా వ్యవహరిస్తున్నారు. ఉద్యోగులకు ఇన్సెంటివ్స్ ఇచ్చేది మేనేజర్లే. చాలా మంది ఇందులో వివక్ష చూపిస్తుంటారని ఉద్యోగులు చెబుతున్నారు. తాము ఎంత కష్టపడినా వారికి నచ్చిన వారికే మా ఇన్సెంటివ్స్ ఇచ్చేస్తున్నారని కొంతమంది ఉద్యోగులు వాపోతున్నారు. ఇదేమని అడిగితే మా చేతిలో ఏమీ ఉండదని తప్పించుకుంటున్నారని వ్యాఖ్యానించారు. నచ్చిన వారి అకౌంట్‌లో ఇన్సెంటివ్స్ ఇచ్చి వారి దగ్గరి నుంచి పర్సంటేజీలు తీసుకుంటారు. ఇలా నగరంలో దాదాపు 70 శాతం మంది మేనేజర్లు ఇదే తరహాలో వ్యవహరిస్తున్నారని ఎగ్జిక్యూటివ్స్ చెబుతుండటం గమనార్హం.





బ్యాంకు పనుల కంటే వారికోసమే ఎక్కువ సమయం

నా పేరు నాగేంద్ర కుమార్ (పేరుమార్చాం). నేను పని చేస్తున్న బ్యాంకులో రికవరీ మేనేజర్, టీం లీడర్లు తమ సొంత వ్యవహారాలపైనే ఎక్కువ దృష్టిసారించాలని ఒత్తిడి తీసుకొచ్చేవారు. బకాయిలు వసూలు చేస్తే.. మాకు ఇన్సెంటివ్స్ వస్తాయి. బ్యాంకుకూ నష్టం తగ్గుతుంది. కానీ వీరు మాత్రం అలా వ్యవహరించడం లేదు. పై అధికారులకు ఫిర్యాదు చెయ్యాలని ఎగ్జిక్యూటివ్స్ భావిస్తున్నా మా ఉద్యోగం పరిస్థితి గురించి ఆలోచించి ఒత్తిడి ఉన్నా.. విధిలేని పరిస్థితుల్లో పని చేస్తున్నాం.







ఉన్నతాధికారి ఒత్తిడితో ఆత్మహత్య చేసుకుంటానంటూ రోడ్డుపై ఉద్యోగి ఆందోళన (ఫైల్)



ఇటీవల నడి రోడ్డుపై బైక్ పడేసిన అసహనం వ్యక్తం చేసిన బ్యాంకు ఉద్యోగి

ప్రముఖ బ్యాంకు. అందులో ఉద్యోగం. ఏముంది.. నెలలో 10 రోజులు బాగా కష్టపడి రుణాలు రికవరీ చేసుకుంటే చాలు. జీతంతో పాటు వేలకు వేలు ఇన్సెంటివ్స్ వస్తా

అదో వైకుంఠపాళి...

యనే ఉద్దేశంతో.. బ్యాంక్ లోన్ ఎగ్జిక్యూటివ్స్‌గా చాలా మంది జాయిన్ అవుతుంటారు. అందులోకి వెళ్లాకే వారికి తెలుస్తోంది. అదో వైకుంఠపాళి అని.. అందులో నిచ్చెనలు తక్కువ.. పాములే ఎక్కువ అని. ఒక నిచ్చెన ఎక్కి పైకెళ్లామన్న సంతోషాన్ని సెలబ్రేట్ చేసుకునేలోపే ఫ్రస్టేషన్ అనే పాము నోట్లో పడి మానసిక వేదనకు గురయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

రూ.25 లక్షల నుంచి రూ.కోట్ల వరకూ టార్గెట్లు

ఒక్కో ఎగ్జిక్యూటివ్‌కు కనీసం 50 ఖాతాలు ఇస్తారు. రూ.25 లక్షల నుంచి కోటి రూపాయలకు పైగా టార్గెట్లు ఉంటాయి. ఒక్కో ఎగ్జిక్యూటివ్‌కు కనీస జీతం రూ.10 వేలు ఉంటుంది. ఆ తర్వాత వసూళ్లు బట్టి ఇన్సెంటివ్స్ ఉంటాయి. ఆ నెలలో వసూళ్లు కాకపోతే రూ.10 వేలతోనే సరిపుచ్చుకోవాల్సి వస్తుంది. బకాయిదారుల వద్దకు నెలంతా తిరిగితే పెట్రోలు, బస్సు ఛార్జీలు గుదిబండలా అయినా ఒక్క రూపాయి చెల్లించరు. దీంతో మిగిలిన డబ్బుతోనే ఇల్లు గడపాల్సిన పరిస్థితి. చేసిన ప్రతి కాల్ రికార్డు చెయ్యాల్సిన అవసరం ఉంటుంది. ఆ వివరాల్ని టీం లీడర్, మేనేజర్‌కు వెల్లడించాలి.

టీం లీడర్ల వేధింపుల కారణంగా మానసికంగా.. ఆరోగ్యపరంగా కుంగిపోతున్న ఏజెంట్లు

నచ్చినవారికే ఇన్సెంటివ్స్ ఇదేంటని ప్రశ్నిస్తే ఉద్యోగానికే ఎసరు

ప్రోత్సాహకాల్లోనూ మేనేజర్లకు ముడుపులు

రుణ వసూళ్ల తీరిది..

ఏదైనా ఒక బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ లోన్ రికవరీ చెయ్యాలంటే టీం ఉంటుంది. ఈ టీమ్‌కి మేనేజర్ హెడ్‌గా ఉంటారు. ఆ తర్వాత టీం లీడర్లు, వారి కింద ఎగ్జిక్యూటివ్స్ ఉంటారు. టీం లీడర్లు పెద్ద మొత్తంలో రుణాలు తీసుకున్న వారిని డీల్ చేస్తారు. ఎగ్జిక్యూటివ్‌లు మిగిలిన వారి వద్ద నుంచి వసూలు చెయ్యాలి. 30 బకెట్స్ అంటే.. ఒక నెల వాయిదా కట్టని వారి జాబితా, 60 బకెట్స్ అంటే రెండు నెలల వాయిదాలు పెండింగ్‌లో ఉన్న వారి లిస్ట్, 90 బకెట్స్ అంటే.. మూడు నెలలు.. ఇలా 190 బకెట్స్ వరకూ విభజించి ఉంటారు. సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లకు 120,160 బకెట్స్.. జూనియర్లకు 30,60 టీమ్ లీడర్లు 160,190 బకెట్స్ వసూళ్లకు వెళ్తారు. రుణాలు బకాయిలున్న వారి చిరునామా, ఫోన్ నంబర్లు జాబితాను ప్రతి నెలా ఒకటో తేదీకి ఎగ్జిక్యూటివ్స్‌కు అందిస్తారు. వారు ముందుగా ఫోన్లలో సంప్రదించి, రెస్పాన్స్ రాకపోతే.. నేరుగా వెళ్లాలి. ఇలా.. బకాయిదారుల వెంటపడి వసూళ్లు చెయ్యాలి.

టీమ్ లీడర్లే.. శత్రువులు..?

మా టీమ్‌లీడర్ ఇల్లు కదలడు. ఆయన టార్గెట్లను మాకే అప్పగిస్తాడు. చెయ్యకపోతే బూతులు తిడుతుంటాడు. ఒక్కోసారి ఆ మాటలు వింటే నరకం కనిపిస్తుంది. కానీ కుటుంబం కోసం భరిస్తున్నాం.. ఇదీ డైమండ్ పార్క్‌లో దిగాలుగా కూర్చున్న ఓ ఎగ్జిక్యూటివ్‌ని కదిలిస్తే కన్నీటి వేదన. దాదాపు నగరంలోని 80 శాతం ఎగ్జిక్యూటివ్‌లది ఇదే పరిస్థితి. వారి టార్గెట్స్‌ను కూడా టీం లీడర్లు వీరికే అప్పజెప్పడం.. ముందు వాటిపైనా దృష్టిసారించాలని హుంకరింపుతో ఆదేశించడంతో.. ఎగ్జిక్యూటివ్స్‌పై తీవ్ర ఒత్తిడి పెరిగిపోతోంది. పోనీ వారు చెప్పిన బకాయిలను వసూలు చేసుకొని వచ్చినా ఒక్క పైసా కూడా ఇవ్వరు. ఇది మరింత కుంగ దీస్తోంది. ఉదయం ఇంటి దగ్గర నుంచి బయలుదేరినప్పటి నుంచి వందల సార్లు ఫోన్లు చేసి ఒత్తిడి పెంచుతుంటారు. దీంతో మానసిక కుంగుబాటుకు గురవుతుంటారు.



నెలకు ఐదారుగురు వస్తుంటారు

రికవరీ ఎగ్జిక్యూటివ్స్ తీవ్ర ఒత్తిడికి గురవుతుంటారు. నెలకు నా వద్దకు ఇలాంటి పరిస్థితులకు లోనైనవారు ఐదారుగురు వస్తుంటారు. పర్మినెంట్ జాబ్ కాకపోవడం, తక్కువ జీతం, ఇన్సెంటివ్స్‌పై ఆధారపడే జీవితాలు వీరివి. ఉదయం నుంచి రాత్రి వరకూ తిరిగినా.. ఒక్కోసారి ఒక్క ఇన్‌స్టాల్‌మెంట్ కూడా వసూలు చెయ్యలేరు. ఆ పరిస్థితుల్లో టీం లీడర్లు ఫోన్ రాగానే ఒత్తిడికి లోనవుతుంటారు. కొంతమంది కస్టమర్లు ఇంటికి వస్తే ఇస్తామని చెప్పి నాలుగైదు సార్లు తిప్పుతుంటారు. కానీ ఇవ్వకపోవడం. రాత్రి వరకూ వెయిట్ చేయించి ఇన్‌స్టాల్ మెంట్ కట్టకపోవడం వల్ల ఇబ్బందులు పడుతుంటారు. పిల్లల చదువులకు ఫీజుల భారం పడుతుంటుంది. ఆ సమయంలో చేతిలో డబ్బులులేక బాధలు పడుతుంటారు. కుటుంబాలకు ఎక్కువ శాతం దూరంగా ఉండటం, ఎక్కువ గంటలు ప్రయాణాలు చెయ్యడం వల్ల వీరిలో మానసిక ఆందోళన పెరుగుతుంటుంది. కొన్ని సందర్భాల్లో మద్యం, పొగతాగడం వంటి చెడు అలవాట్లకు బానిసల్లా మారిపోతున్నారు. ఉద్యోగ భరోసా ఉండకపోవడమూ ఓ కారణమనే చెప్పవచ్చు.



- ప్రొఫెసర్ ఎంవీఆర్ రాజు, మానసిక వైద్య నిపుణుడు